LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,198 | పేజీలు -12 | గురువారం - 13 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## రికార్డుల దిశగా చార్‌ధామ్ యాత్ర.. 47 లక్షలు దాటిన యాత్రికుల సంఖ్య

### చార్‌ధామ్ యాత్రకు రికార్డు స్థాయిలో తరలివస్తున్న భక్తులు



ప్రతికూల వాతావరణంలోనూ భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత

విపత్తు నిర్వహణ విభాగం అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశం

అన్ని క్షేత్రాల్లోకి బద్రీనాథ్‌కు అత్యధికంగా పోటెత్తిన భక్తులు

ఢిల్లీ: ఉత్తరాఖండ్‌లో చార్‌ధామ్ యాత్రకు భక్తులు పోటెత్తుతున్నారు. వర్షాకాలం కారణంగా సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, యాత్రికుల సంఖ్య రికార్డు స్థాయిలో నమోదవుతోంది. మిగతా 2లో

## ఆసుపత్రుల రూమ్ చార్జీలకు పరిమితి.. పార్లమెంటరీ కమిటీ కీలక సిఫార్సు

### ప్రైవేట్ ఆసుపత్రుల రూమ్ చార్జీలపై పార్లమెంటరీ కమిటీ సిఫార్సు



3-స్టార్ హోటల్ అద్దెను ప్రామాణికంగా తీసుకోవాలని సూచన

ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల చికిత్స ఖర్చులో భారీ వ్యత్యాసం

వైద్య పరీక్షల ధరలను కూడా నియంత్రించాలని నివేదికలో సిఫార్సు

ఢిల్లీ: దేశంలోని మెట్రో నగరాల్లో ప్రైవేటు ఆసుపత్రులు వసూలు చేస్తున్న గది అద్దెలకు పరిమితి విధించాలని మిగతా 2లో

## తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ: ఫ్యామిలీ సర్టిఫికెట్‌పై ఈసీ స్పష్టత

2లో




- తెలంగాణ ఓటర్ల జాబితా సవరణలో కీలక పరిణామం
- ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ చెల్లదన్న ఎన్నికల సంఘం
- ఇది రేషన్ కార్డుతో సమానమని, రుజువుగా అంగీకరించలేమని స్పష్టత
- నోటీసులు అందుకున్న ఓటర్లు ఇతర పత్రాలు సమర్పించాలని సూచన

హైదరాబాద్: తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా, 'ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్'ను గుర్తింపు పత్రంగా అంగీకరించబోమని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) స్పష్టం చేసింది.

# వ్యాపార దృక్పథంతో మిల్లులు నడిపే వారితో సానుకూలంగా ఉంటాం

### ఉద్దేశపూర్వకంగా ఎగవేతలకు ప్రయత్నించే వారితో కఠినంగా వ్యవహరిస్తాం

- ★ మిల్లర్లు బకాయిపడిన ధాన్యం విలువకు సంబంధించిన మొత్తాన్ని వసూలు చేయాల్సిందే
- ★ గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయల బకాయిలకు అవకాశం ఇచ్చింది
- ★ ఆ తప్పిదాన్ని ప్రస్తుత ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తోంది
- ★ మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తాం



హైదరాబాద్: మిల్లర్లు బకాయిపడిన ధాన్యం విలువకు సంబంధించిన మొత్తాన్ని వసూలు చేయాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వ్యాపార దృక్పథంతో మిల్లులు నడిపే వారితో సానుకూలంగా ఉంటామని, ఉద్దేశపూర్వకంగా ఎగవేతలకు ప్రయత్నించే వారితో కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి పౌరసరఫరాల శాఖపై ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారితో కలిసి ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయల మిగతా 2లో



## తెలంగాణలో నేడు 'ఉచిత ఆటోమేటిక్ కుట్టు మిషన్ల' పథకం ప్రారంభం: నియోజకవర్గానికి వెయ్యి మందికి లబ్ధి

- బీసీ మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్న ప్రభుత్వం
- విధి విధానాలను నేడు ప్రకటించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆన్‌లైన్, మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తుల స్వీకరణ మిగతా 2లో

# మేం 'టీ-హబ్' కడితే.. రేవంత్ 'అనుముల హబ్' కడుతున్నారు

### మేం టీ-హబ్ కడితే.. రేవంత్ 'అనుముల హబ్స్' తెస్తున్నారని ఎద్దేవా

- సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడిపై కేటీఆర్ విమర్శల దాడి
- సీఎం సోదరుడి సంస్థకు రూ. 200 కోట్ల విలువైన భూమి కట్టబెట్టారని ఆరోపణ
- లక్ష మూలధనం ఉన్న కంపెనీకి భూ కేటాయింపులపై సమగ్ర విచారణకు డిమాండ్
- ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామని, కోర్టును ఆశ్రయిస్తామని వెల్లడి



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు అనుముల కొండల్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తన విమర్శల దాడిని మరింత ఉద్ధృతం చేశారు. సీఎం సోదరుడికి సంబంధముందని ఆరోపిస్తున్న మిగతా 2లో



2లో

## జెన్-జీకి ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచన

- జీవితంలో షార్ట్‌కట్‌లు ప్రమాదకరమన్న ప్రధాని నరేంద్ర మోదీ
- సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, రీల్స్‌తో జాగ్రత్తగా ఉండాలని సూచన
- గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు చదవాలంటూ యువతకు హితవు
- మాజీ రాష్ట్రపతి కోవింద్ ఆత్మకథ ఆవిష్కరణ సభలో వ్యాఖ్యలు

# ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా గొంతు నొక్కుతున్నారు..

### ఆగస్టు 17 నుంచి ఏపీ శాసనసభ సమావేశాలు

- నాణేనికి మరో వైపు చూపిస్తా: జగన్
- పార్టీ ప్రజాప్రతినిధులకు జగన్ దిశానిర్దేశం
- శాసనమండలిలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఎమ్మెల్సీలకు సూచన
- ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుల సమస్యలపై గళమెత్తాలని ఆదేశం
- ప్రజా సమస్యలను మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళతానన్న జగన్



అమరావతి: ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా తమ గొంతు నొక్కేందుకే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మిగతా 2లో

## చంద్రబాబు ఒక విజనరీ లీడర్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



- నిజమైన అభివృద్ధికి చంద్రబాబు చిరునామా అన్న ద్రౌపది ముర్ము
- ఏపీ అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంస
- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్నారన్న రాష్ట్రపతి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మిగతా 2లో

# గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందేలా పారిశ్రామిక ప్రాజెక్టులు

### డిసెంబరు నుంచి ఎస్క్రో ఖాతాల్లో ప్రోత్సాహకాలు

- ★ రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న డిఫెన్స్ ప్రాజెక్టులు జాతికి గర్వకారణం
- ★ గ్రీన్ అమ్మోనియా, లిథియం బ్యాటరీలు, రోబోటిక్స్ లాంటి రంగాలపై దృష్టి
- ★ రూ.2,08,406 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీలో ఆమోదం
- ★ వివిధ ప్రాజెక్టుల ద్వారా 21,627 మందికి ఉద్యోగాల కల్పన
- ★ సీఎం చంద్రబాబు అధ్యక్షతన 20వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం



అమరావతి: ఈ ఏడాది డిసెంబరు నుంచి పారిశ్రామిక ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతాలో వేసేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించేందుకు ఎస్క్రో ఖాతాలను అనుసంధానించాలని సీఎం సూచించారు. పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ఇన్సెంటివ్‌లు తప్పనిసరి అయినా మిగతా 2లో

## శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం: బొత్స సత్యనారాయణ



2లో

- అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రజాప్రతినిధులకు జగన్ పిలుపు
- డీఎస్సీ అవకతవకలపై ప్రభుత్వం స్పందించడం లేదన్న బొత్స
- 40 శాతం ఓట్లు వచ్చిన పార్టీకి ప్రతిపక్ష హోదా ఎందుకు ఇవ్వరని ప్రశ్న

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకమర్రి రంరెడ్డి


## ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా గొంతు నొక్కుతున్నారు..

# నాణేనికి మరో వైపు చూపిస్తా: జగన్

అమరావతి: ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా తమ గొంతు నొక్కేందుకే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆరోపించారు. శాసనసభను దాదాపు రెండేళ్లుగా బహిష్కరిస్తున్నప్పటికీ, శాసనమండలి వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఆయన పార్టీ ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 17 నుంచి ప్రారంభం కానున్న శాసనసభ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో బుధవారం నాడు ఆయన పార్టీ శాసనసభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాన పార్టీ అయిన వైసీపీకి ప్రతిపక్ష నేత హోదా ఇచ్చేందుకు ప్రభుత్వం ఇష్టపడటం లేదని, అందుకే ప్రజా సమస్యలను మీడియా ద్వారానే ప్రజల దృష్టికి తీసుకెళ్లి నాణేనికి మరోవైపు చూపిస్తానని స్పష్టం చేశారు. శాసనమండలిలో వైసీపీకి ఉన్న బలాన్ని ఉపయోగించుకుని ప్రజావాణిని బలంగా వినిపించాలని జగన్ సూచించారు. "గత 74 రోజులుగా డీఎస్సీ కుంభకోణంపై 10 రకాల నిరసనలు చేపట్టాం. పేపర్ లీకేజీ, ఔట్‌సోర్సింగ్ కుంభకోణాలు, స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు, ప్రభుత్వ ఉత్తర్వుల మార్పు వంటి అంశాలను ఆధారాలతో సహా బయటపెట్టాం. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రమేయంపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశాం" అని జగన్ వివరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాలకు సంబంధించి 13 త్రైమాసికాల బకాయిలు పేరుకుపోయాయని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ అన్నారు. సుమారు రూ. 9,100 కోట్లు, రూ. 3,300 కోట్ల బకాయిలు ఉండగా, ప్రభుత్వం కేవలం రూ. 2,900 కోట్లు విడుదల చేసిందని విమర్శించారు. ఈ అంశాన్ని మండలిలో లేవనెత్తి చర్చకు పట్టుబట్టాలని ఎమ్మెల్సీలకు సూచించారు. రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని, పంటలకు నీరందడం లేదని, ఉచిత పంటల బీమా నిలిపివేయడంతో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. పీపీపీ ప్రాజెక్టుల పేరుతో ప్రైవేటు సంస్థలకు రాయితీలు కల్పిస్తూ ప్రజలపై భారం మోపుతున్నారని, ప్రభుత్వ సేవల ప్రైవేటీకరణను గట్టిగా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. దిశ చట్టం రద్దు, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించిన బీసీ నేతలు చింతడ రవి, ముస్తఫాలపై అక్రమ కేసులు బనాయించడం వంటి అంశాలను సభలో ప్రస్తావించాలని ఆయన ఆదేశించారు. జూనియర్ డాక్టర్ల సమ్మె, ఉద్యోగులు, మహిళలు, యువతలో ఉన్న అసంతృప్తిని కూడా మండలిలో ఎత్తిచూపాలని, పూర్తి ఆధారాలతో సభకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని జగన్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

## శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం

అమరావతి: రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై గళమెత్తి, కూటమి ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని వైసీపీ అధినేత జగన్ పార్టీ ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన శాసనసభా పక్ష సమావేశంలో సభ్యులకు ఆయన దిశానిర్దేశం చేశారు. అనంతరం సమావేశంలో చర్చించిన కీలక అంశాలను శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మీడియాకు వెల్లడించారు. డీఎస్సీ నియామకాల స్పోర్ట్స్ కోటాలో మెరిట్ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఆధారాలున్నా ప్రభుత్వం స్పందించడం లేదని బొత్స ఆరోపించారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలని, ఈ అంశంపై శాసనమండలిలో పోరాడతామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి అంతా సీఎం చంద్రబాబు కుటుంబానికి, టీడీపీ నేతలకే పరిమితమైందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలు, ప్రజా సమస్యలన్నింటినీ అసెంబ్లీ వేదికగా లేవనెత్తుతామన్నారు. 40 శాతం ఓటు షేర్ సాధించిన వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడం ప్రజా తీర్పును అవమానించడమేనని మండిపడ్డారు. చట్టసభల్లో నిబంధనల ప్రకారమే నడుచుకుంటామని, ప్రభుత్వాన్ని ప్రతి అంశంలో ఆధారాలతో సహా ఎండగడతామని హెచ్చరించారు.

## ఒక్క ప్రకటన.. రూ.68,000 కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఉఫ్!

ఢిల్లీ: టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ నిర్ణయం టాటా గ్రూప్ షేర్లపై తీవ్ర ప్రభావం చూపింది. ఆయన మళ్లీ ఛైర్మన్‌గా కొనసాగేందుకు ఆసక్తి చూపడం లేదన్న వార్తతో బుధవారం టాటా గ్రూప్ షేర్లలో భారీ అమ్మకాలు వెల్లువెత్తాయి. దీంతో గ్రూప్‌లోని 17 లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ ఏకంగా రూ.68,119 కోట్లు ఆవిరైంది. చంద్రశేఖరన్ నిర్ణయం వెలువడిన వెంటనే ఇన్వెస్టర్లలో ఆందోళన మొదలైంది. టాటా గ్రూప్‌లోని కీలక కంపెనీల షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా గత సెషన్‌లో దాదాపు రూ.27 లక్షల కోట్లుగా ఉన్న మొత్తం మార్కెట్ విలువ.. బుధవారం రూ.26.32 లక్షల కోట్లకు పడిపోయింది. ఈ పతనంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ముందుంది. కంపెనీ మార్కెట్ విలువ ఒక్కరోజులో రూ.42,440 కోట్లు తగ్గింది. షేరు 4.79 శాతం పడిపోయి రూ.2,323.30 వద్ద ముగిసింది. టైటాన్ మార్కెట్ విలువ రూ.9,304 కోట్లు తగ్గింది. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ రూ.4,898 కోట్లు, టాటా స్టీల్ రూ.4,745 కోట్లు కోల్పోయాయి. టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, టాటా పవర్, ఇండియన్ హోటల్స్ కూడా నష్టపోయాయి. అయితే అన్ని టాటా షేర్లూ పడిపోలేదు. టాటా మోటార్స్ మార్కెట్ విలువ రూ.1,786 కోట్లు పెరిగింది. టాటా క్యాపిటల్ రూ.700 కోట్లు, టాటా కెమికల్స్ రూ.167 కోట్లు, వోల్టాస్ రూ.66 కోట్లు తమ మార్కెట్ క్యాపిటల్‌కు జోడించాయి. చంద్రశేఖరన్ తన పదవీకాలం ముగిసిన తర్వాత మళ్లీ ఛైర్మన్‌గా కొనసాగబోనని ప్రకటించారు. పునర్నియామకంపై ఏర్పడిన అనిశ్చితి నేపథ్యంలో వారసత్వ ప్రణాళికపై బోర్డు ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

## తెలంగాణలో నేడు 'ఉచిత ఆటోమేటిక్ కుట్టు మిషన్ల' పథకం ప్రారంభం: నియోజకవర్గానికి వెయ్యి మందికి లబ్ధి

హైదరాబాద్: రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల (బీసీ) మహిళలకు స్వయం ఉపాధి కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్హులైన బీసీ మహిళలకు ఉచితంగా ఆటోమేటిక్ కుట్టు మిషన్లు పంపిణీ చేసే సరికొత్త సంక్షేమ పథకాన్ని నేడు అధికారికంగా ప్రారంభించనున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. శ్రమను తగ్గించి, వేగంగా పని చేసుకునేందుకు వీలుగా ఈ అధునాతన ఆటోమేటిక్ మిషన్లను అందించబోతున్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో వెయ్యి మంది మహిళలకు మిషన్లు అందించబోతున్నారు. లబ్ధిదారుల వయోపరిమితి, కుటుంబ వార్షిక ఆదాయ పరిమితి, అవసరమయ్యే కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల వివరాలను మంత్రి రేపు అధికారికంగా వెల్లడిస్తారు. ఆన్‌లైన్, మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరించే తేదీలను, ప్రక్రియ మార్గదర్శకాలను ప్రకటించనున్నారు.

## తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ

# ఫ్యామిలీ సర్టిఫికెట్‌పై ఈసీ స్పష్టత

హైదరాబాద్: తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా, 'ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్'ను గుర్తింపు పత్రంగా అంగీకరించబోమని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) స్పష్టం చేసింది. ఈ సర్టిఫికెట్ల జారీపై గత కొంతకాలంగా నెలకొన్న గందరగోళానికి ఈసీఐ తాజా ప్రకటనతో తెరపడింది. రేషన్ కార్డు (ఆహార భద్రత కార్డు) డేటా ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం జారీ చేస్తున్న ఈ సర్టిఫికెట్, రేషన్ కార్డుతో సమానమని ఎన్నికల సంఘం తన వివరణలో పేర్కొంది. ఓటర్ల పరిశీలన ప్రక్రియలో రేషన్ కార్డును ధ్రువీకరణ పత్రంగా పరిగణించనందున, ఈ సర్టిఫికెట్‌ను కూడా అంగీకరించలేమని తేల్చిచెప్పింది. మీసేవ కేంద్రాల ద్వారా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్లను జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జులై 25న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కుటుంబ యజమాని, సభ్యుల పేర్లు, వయసు, చిరునామా, ఆధార్ వివరాలతో కూడిన ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్‌ను ఓటర్ల జాబితా సవరణలో ఉపయోగించుకోవచ్చని తొలుత ప్రచారం జరిగింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల మంది ఈ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు.

## డియర్ యంగ్ ఫ్రెండ్స్.. యువతకు

# సీఎం చంద్రబాబు సందేశం



అమరావతి: అంతర్జాతీయ యువజన దినోత్సవం (ఆగస్టు 12) సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు "డియర్ యంగ్ ఫ్రెండ్స్" అంటూ రాష్ట్ర యువతకు శుభాకాంక్షలు తెలిపారు. యువతే మన శక్తి, బలం అని, రేపటి భవిష్యత్తుకు వారే ఆశాకిరణాలని ఆయన అభివర్ణించారు. యువత ఆశయాలకు అనుగుణంగా, వారికి బంగారు భవిష్యత్తును అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ.. "ప్రియమైన యువ మిత్రులారా, మీరే మా శక్తి. మీరే మా బలం. రేపటి ఆశ, వాగ్దానం మీరే" అని పేర్కొన్నారు. ప్రతి యువతీ యువకుడు తమకు నచ్చిన మార్గాన్ని ఎంచుకుని, ఆశించిన జీవితాన్ని గడిపేందుకు అవసరమైన స్వేచ్ఛ, ఆత్మవిశ్వాసం, అవకాశాలు కల్పించే భవిష్యత్తును నిర్మించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. యువత కలలు కనడమే కాకుండా, వాటిని సాకారం చేసుకునేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. "మేము ఈ రోజు చేస్తున్న ప్రతి పని అంతిమంగా మీకు మెరుగైన రేపటిని అందించడం కోసమే. విస్తృత అవకాశాలు, కలలు కనే స్వేచ్ఛ, వాటిని నిజం చేసుకునేందుకు అవసరమైన మద్దతుతో కూడిన భవిష్యత్తును అందించడమే మా ధ్యేయం" అని చంద్రబాబు వివరించారు. ఈ భవిష్యత్ నిర్మాణంలో యువత కూడా భాగస్వాములు కావాలని, అందరం కలిసికట్టుగా నవ సమాజాన్ని నిర్మిద్దామని ఆయన పిలుపునిచ్చారు. యువతకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తనతో కలిసి రావాలని ఆహ్వానించారు.

# రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న డిఫెన్స్ ప్రాజెక్టులు జాతికి గర్వకారణం

పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించేందుకు ఎస్క్రో ఖాతాలను అనుసంధానించాలని సీఎం సూచించారు. పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ఇన్సెంటివ్‌లు తప్పనిసరి అయినా ఎంత వరకూ ఆ ప్రోత్సాహకాలను ఇవ్వగలమన్న అంశంపై దృష్టి సారించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందేలా పారిశ్రామిక ప్రాజెక్టులను ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసేలా ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 20వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం అయ్యింది. పరిశ్రమలు, ఇంధనం, ఐటీ ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో మొత్తం 25 ప్రాజెక్టులకు సంబంధించి రూ.2,08,406 కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలకు ఎస్ఐపీబీ ఆమోదాన్ని తెలియచేసింది. తద్వారా 21,627 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలను కల్పించనున్నారు. ఇప్పటి వరకూ జరిగిన 20 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా 363 ప్రతిపాదనల ద్వారా రూ.13.78 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం దక్కింది. ఈ పెట్టుబడుల ద్వారా 10.86 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. గ్రీన్ అమ్మోనియాతో పాటు లిథియం బ్యాటరీలు, రోబోటిక్స్ రంగాల్లో పెట్టుబడులపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ రంగంలో పరిశ్రమల్ని ప్రోత్సహించేలా ఏం చేయాలన్న దానిపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు అవుతున్న పారిశ్రామిక ప్రాజెక్టుల గురించి ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. కొందరు పనిగట్టుకుని కాలుష్యకారకాలంటూ

దుష్ప్రచారం చేస్తున్నారని అసత్యాలను నమ్మించి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. ఉత్తరాంధ్రలో ఏర్పాటు అవుతున్న డేటా సెంటర్లన్నిటికీ 3.5 టీఎంసీల నీరు సరిపోతుందని అన్నారు. డేటా సెంటర్లపై ఉన్న అపోహలను తొలగించేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలన్నారు. కొందరు రాజకీయ నిరుద్యోగులు సామాజిక మాధ్యమాల ద్వారా ఫేక్ ప్రచారాన్ని చేస్తున్నారని అన్నారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా గ్రావిటీపై విశాఖలోని పరిశ్రమలకు పుష్కలంగా నీటిని తీసుకెళ్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వస్తున్న పరిశ్రమల ద్వారా రాష్ట్రంలోని ఎకోసిస్టమ్‌కు ఎంత విలువ జోడిస్తున్నామన్న అంశాన్ని విశ్లేషించాలని సీఎం సూచించారు. ఏపీకి వచ్చే పర్యాటకులను ఆకట్టుకునేలా ఆతిథ్య రంగంలో వస్తున్న హోటల్ భవనాలు ప్రత్యేక నిర్మాణాలుగా ఉండేట్టు చూడాలని అన్నారు.

సెప్టెంబరు నాటికి అందుబాటులోకి 175 ఎంఎస్ఎంఈ పార్కులు

రాష్ట్రంలో ఏర్పాటవుతున్న రక్షణ రంగ ప్రాజెక్టులన్నీ జాతికి గర్వకారణమేనని సీఎం స్పష్టం చేశారు. పుట్టపర్తి సమీపంలో



డిఫెన్సు, హిందుపూర్ సమీపంలో ఏరో స్పేస్ ప్రాజెక్టులు రావాలని సీఎం నిర్దేశించారు. మూలపేట పోర్టు డిసెంబరులో ప్రారంభించేలా నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్, ఆధునిక వేర్ హౌసింగ్, కోల్డ్ చైన్ ప్రాజెక్టులను అనుసంధానించాలని అన్నారు. రాయలసీమలో పండే ఉద్యాన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లకు వెళ్లేలా రోడ్ రైల్, పోర్టు కనెక్టివిటీ ఉండాలన్నారు. గత ఏడాది నుంచి కుదుర్చుకున్న పెట్టుబడి ఒప్పందాలు, ఎస్ఐపీబీలో అనుమతి పొందిన ప్రాజెక్టులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ ఏడాది సెప్టెంబరు నాటికి మిగిలిన 37 ఎంఎస్ఎంఈ పార్కులను కూడా పూర్తి చేసి 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక వాడలు అందుబాటులోకి రావాలన్నారు. వన్ ఫ్యామిలీ-వన్‌ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున చేపట్టాలని సీఎం నిర్దేశించారు.

20వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల వివరాలు

1.ఓకెయిర్ గ్రీన్ ఫ్యూయెల్స్ కర్నూలు జిల్లాలో రూ.616 కోట్ల పెట్టుబడి, 130 మందికి ఉద్యోగాలు

2.జాక్సన్ గ్రీన్ రెన్యూవబుల్ కర్నూలు జిల్లాలో రూ.1533 కోట్ల పెట్టుబడి, 250 మందికి ఉద్యోగాలు

3.ఎఫ్ పీఈఎల్ రవ్వేద పవర్ , విజయనగరం జిల్లాలో రూ.480 కోట్ల పెట్టుబడి, 275 మందికి ఉద్యోగాలు

4.వారీ క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్, కాకినాడ జిల్లాలో రూ.15000 కోట్ల పెట్టుబడి, 1500 మందికి ఉద్యోగాలు

5.ఆరాద్యా బయోగ్యాస్ , కర్నూలు జిల్లాలో రూ.143.47 కోట్ల పెట్టుబడి, 595 మందికి ఉద్యోగాలు

6.ఉషోదయా బయోగ్యాస్, నెల్లూరు జిల్లా, రూ.143.47 కోట్ల పెట్టుబడి, 595 మందికి ఉద్యోగాలు

7.డేటా సెంటర్ హోల్డింగ్స్ ఇండియా, విశాఖపట్నం, రూ.58,743 కోట్లు, 1250 మందికి ఉద్యోగాలు

8.మునోథ్ లీథియం బ్యాటరీ లిమిటెడ్, తిరుపతి జిల్లాలో రూ.500 కోట్ల పెట్టుబడి, 240 మందికి ఉద్యోగాలు

9.ఏఐఎల్ డిక్సన్ ఇండియా లిమిటెడ్, కడప జిల్లా కొప్పర్తి క్లస్టర్ లో, రూ.450 కోట్ల పెట్టుబడి, 7000 మందికి ఉద్యోగాలు

10.రెన్యూ ఏపీ గ్రీన్ డేటా సెంటర్, అనకాపల్లి జిల్లా, రూ.85,200 కోట్ల పెట్టుబడి, 1880 మందికి ఉద్యోగాలు

11.ఏఎం ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ లిమిటెడ్, విశాఖ జిల్లా, రూ.31,387 కోట్ల పెట్టుబడి, 1000 మందికి ఉద్యోగాలు

12.సీఆర్ఆర్ హాస్పిటాలిటీ ఎల్ఎల్ పీ, తిరుపతి జిల్లాలో రూ.192.02 కోట్ల పెట్టుబడి, 200 మందికి ఉద్యోగాలు

13.ఆర్కే 2 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, తిరుపతి జిల్లా లో రూ.150 కోట్ల పెట్టుబడి, 150 మందికి ఉద్యోగాలు

14.సన్ రైజ్ హోటల్స్ ఇండియా లిమిటెడ్, కాకినాడ జిల్లాలో రూ.54 కోట్ల పెట్టుబడి, 75 మందికి ఉద్యోగాలు

15.జెవీస్పీ హోటల్స్, రిసార్ట్స్ ఎల్ఎల్ పీ, కృష్ణా జిల్లాలో రూ.63.79 కోట్ల పెట్టుబడి, 100 మందికి ఉద్యోగాలు

16.పావులూరి హోటల్స్, తిరుపతి జిల్లా, రూ.58.74 కోట్ల పెట్టుబడి, 150 మందికి ఉద్యోగాలు

17.అగస్త్యా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, కర్నూలు జిల్లాలో రూ.7799.96 కోట్ల పెట్టుబడి, 1000 మందికి ఉద్యోగాలు

18.అక్షత్ గ్రీన్ టెక్ లిమిటెడ్, విశాఖపట్నం జిల్లా రూ.1600 కోట్ల పెట్టుబడి, 750 మందికి ఉద్యోగాలు

19.కోరమాండల్ ఇంటర్నేషనల్, శ్రీకాకుళం జిల్లా, మూలపేట, రూ.2125 కోట్ల పెట్టుబడి, 400 మందికి ఉద్యోగాలు

20.హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్, చిత్తూరు జిల్లా కుప్పంలో రూ.880 కోట్ల పెట్టుబడి, 447 మందికి ఉద్యోగాలు

21.ఎస్ట్రేలా లాజిస్టిక్స్ , విశాఖపట్నం జిల్లాలో రూ.90 కోట్లు,100 మందికి ఉద్యోగాలు

22.గణేష్ సాయి మౌనిష స్టీల్ వైర్స్, విజయనగరం జిల్లాలో రూ.66 కోట్ల పెట్టుబడి, 120 మందికి ఉద్యోగాలు

23.వీపీఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ , నెల్లూరు జిల్లా, మనుబోలు, రూ.500 కోట్ల పెట్టుబడి, 2000 మందికి ఉద్యోగాలు (ప్రైవేట్ పార్క్)

24.జయాదిత్యా ఆగ్రో లిమిటెడ్, కర్నూలు జిల్లాలో రూ.300 కోట్లు పెట్టుబడి, 350 మందికి ఉద్యోగాలు

25.ప్రిసోల్ ఆగ్రో ఇండస్ట్రీస్, నెల్లూరు జిల్లాలో, రూ.330.71 కోట్ల పెట్టుబడి, 1110 మందికి ఉద్యోగాలు

## జెన్-జీకి ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచన

ఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేటి తరం యువతకు (జెన్-జీ) పలు కీలక సూచనలు చేశారు. జీవితంలో అడ్డదారుల వెంట పడొద్దని, అవి అంతిమంగా తీవ్ర నష్టాలకే దారితీస్తాయని ఆయన హెచ్చరించారు. అదే సమయంలో, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, రీల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం నాడు ఢిల్లీలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రైల్వే స్టేషన్లలో తరచూ కనిపించే ఒక హెచ్చరికను ప్రధాని ఈ సందర్భంగా గుర్తుచేశారు. "షార్ట్‌కట్ విల్ కట్ యు షార్ట్" (అడ్డదారి మీ జీవితాన్ని కుదిస్తుంది) అనే బోర్డు కేవలం రైల్వే ట్రాక్‌లకే కాకుండా, నిజ జీవితానికి కూడా వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు అందుబాటులో ఉన్నప్పటికీ, త్వరగా వెళ్లాలనే తొందరలో కొందరు ప్రమాదకరంగా పట్టాలు దాటుతుంటారని, అటువంటి అనాలోచిత నిర్ణయాలు ప్రాణాంతకమని ఆయన హెచ్చరించారు. యువత తప్పుడు మార్గాలను వీడి, అర్థవంతమైన జీవన గమనాన్ని ఎంచుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. "మీరు ఆరాధించే మహనీయుల జీవిత చరిత్రలను తప్పనిసరిగా చదవండి. వాటి ద్వారా స్ఫూర్తి పొంది సరైన మార్గాన్ని కనుగొనవచ్చు" అని ఆయన యువతకు సలహా ఇచ్చారు. ముఖ్యంగా ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసే ఇన్‌ఫ్లుయెన్సర్ల కంటెంట్ పట్ల నిరంతరం జాగ్రత్తగా ఉండాలని ఆయన హితవు పలికారు.

## ఆసుపత్రుల రూమ్ చార్జీలకు పరిమితి..

# పార్లమెంటరీ కమిటీ కీలక సిఫార్సు

ఢిల్లీ: దేశంలోని మెట్రో నగరాల్లో ప్రైవేటు ఆసుపత్రులు వసూలు చేస్తున్న గది అద్దెలకు పరిమితి విధించాలని పార్లమెంటరీ స్థాయీ సంఘం సిఫార్సు చేసింది. ఆయా ఆసుపత్రుల సమీపంలోని 3-స్టార్ హోటళ్ల సగటు అద్దె కంటే ఈ ఛార్జీలు అధికంగా ఉండకూడదని స్పష్టం చేసింది. పెరుగుతున్న వైద్య ఖర్చులను అదుపులోకి తీసుకువచ్చి, రోగులపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా కమిటీ ఈ కీలక సూచనలు చేసింది. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖకు సంబంధించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం తన 176వ నివేదికలో ఈ సిఫార్సులను పొందుపరిచింది. 'ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల అందుబాటు-స్తోమత' పేరిట రూపొందించిన ఈ నివేదికను ఆగస్టు 7న పార్లమెంటు ఉభయ సభల్లో ప్రవేశపెట్టారు. ఆసుపత్రుల్లోని మౌలిక సదుపాయాలు, సేవలను బట్టి గది అద్దెల్లో భారీ వ్యత్యాసాలు ఉన్నాయని, తక్షణమే వీటిని హేతుబద్ధీకరించాలని కమిటీ సూచించింది. ఈ నిబంధన కేవలం ప్రాథమిక గది అద్దెకే వర్తిస్తుందని, రెసిడెంట్ డాక్టర్, నర్సింగ్, భోజనం ఖర్చులను ఆసుపత్రులు అదనంగా వసూలు చేసుకోవచ్చని స్పష్టం చేసింది. జాతీయ నమూనా సర్వే (2025) గణాంకాలను కమిటీ ఈ సందర్భంగా ఉటంకించింది. ప్రభుత్వ ఆసుపత్రిలో సగటు చికిత్స వ్యయం రూ. 6,631గా ఉండగా, ప్రైవేటు ఆసుపత్రుల్లో అది రూ. 50,508గా ఉందని పేర్కొంది. ఉదాహరణకు, ముంబైలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో సింగిల్ రూమ్ అద్దె రోజుకు రూ. 6,000 నుంచి రూ. 12,000 వరకు ఉండగా, సమీపంలోని 3-స్టార్ హోటళ్లలో అది రూ. 2,500 నుంచి రూ. 4,500 మధ్యే ఉందని నివేదికలో వివరించింది. గది అద్దెలతో పాటు ప్రైవేటు ఆసుపత్రులలోని కీలక చికిత్సలు, వ్యాధి నిర్ధారణ పరీక్షల ధరలను కూడా నియంత్రించేలా ఒక చట్టబద్ధమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. చికిత్స ప్రారంభించడానికి ముందే అంచనా వ్యయాన్ని రోగులకు వివరించాలని సూచించింది. అయితే, హోటళ్లతో ఆసుపత్రులను పోల్చడం సరికాదని, ఆసుపత్రుల్లోని వైద్య సేవలు, సిబ్బంది, మౌలిక సదుపాయాలు హోటళ్లతో పోలిస్తే భిన్నంగా ఉంటాయని కొన్ని ఆసుపత్రుల యాజమాన్యాలు అభిప్రాయపడ్డాయి. ప్రస్తుతం ఇవి సలహా పూర్వక సిఫార్సులు మాత్రమే కాగా, వీటి అమలు కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

## మేం 'టీ-హబ్' కడితే..

## రేవంత్ 'అనుముల హబ్' కడుతున్నారు

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు అనుముల కొండల్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తన విమర్శల దాడిని మరింత ఉద్ధృతం చేశారు. సీఎం సోదరుడికి సంబంధముందని ఆరోపిస్తున్న టెస్సారక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు భూ కేటాయింపుల విషయంలో రూ. 200 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి 'అనుముల హబ్స్' ఏర్పాటులో బిజీగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. బుధవారం ఈ అంశంపై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కేటీఆర్ స్పందించారు. "తాము నిజమైన స్టార్టప్‌ల అభివృద్ధి కోసం టీ-హబ్ నిర్మిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం కుటుంబ సభ్యులతో నడిచే, సున్నా ఆవిష్కరణలు, సున్నా ఉద్యోగులతో కూడిన స్కామ్.. అదేనండీ స్కీమ్ అయిన 'అనుముల హబ్స్' సృష్టిస్తున్నారు. అనుముల సోదరుల్లో ఒకరైతే చాలు, ఎలాంటి ప్రశ్నలు లేకుండా చౌక ధరకే ప్రభుత్వ భూమిని కేటాయిస్తారు. సున్నా పెట్టుబడితో రాత్రికి రాత్రే రూ. 200 కోట్లు సంపాదించినందుకు అనుముల కొండల్ రెడ్డిని 'శతాబ్దపు ఆవిష్కర్త'గా ప్రకటించాలి" అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు. కేవలం రూ. లక్ష చెల్లింపు మూలధనం, సున్నా ఉద్యోగులు ఉన్న కంపెనీకి అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని ఎలా కేటాయిస్తారని ఆయన ప్రశ్నించారు. సుమారు రూ. 200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని కేవలం రూ. 7 కోట్లకే, అంటే గజం రూ. 3,700 చొప్పున కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ భూముల నుంచి కోట్లాది రూపాయలు సంపాదించే ఈ మ్యాజిక్ ట్రిక్‌ను కేవలం అనుముల కుటుంబానికే పరిమితం చేయకుండా తెలంగాణ యువతకు కూడా నేర్పించాలని మంత్రి శ్రీధర్ బాబు, సీఎం రేవంత్ రెడ్డిలను ఉద్దేశించి అన్నారు. టెస్సారక్ట్ సంస్థతో సీఎం సోదరుడికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు చేసిన ప్రకటనను కేటీఆర్ తప్పుబట్టారు. కొండల్ రెడ్డి లింక్డ్‌ఇన్ ప్రొఫైల్‌లో, యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరమ్‌లో ఆయన్ను టెస్సారక్ట్ ఛైర్మన్‌గా గుర్తించిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఈ భూ కేటాయింపులకు సంబంధించిన జీవో, భూమి విలువ, అర్హత ప్రమాణాలు, పెట్టుబడి ప్రతిపాదనలు వంటి అన్ని పత్రాలను ప్రభుత్వం వెంటనే బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ భూ కేటాయింపుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని, దీనిపై ముందుగా గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, అవసరమైతే లోకాయుక్తను, న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. వాస్తవాలు వెలుగులోకి వచ్చి, బాధ్యులను శిక్షించే వరకు ఈ అంశాన్ని వదిలిపెట్టబోమని ఆయన స్పష్టం చేశారు.

## మిల్లర్లు బకాయిపడిన ధాన్యం విలువకు సంబంధించిన మొత్తాన్ని వసూలు చేయాల్సిందే

మొదటి పేజి తరువాయి

ఉద్దేశపూర్వకంగా ఎగవేతలకు ప్రయత్నించే వారితో కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి పౌరసరఫరాల శాఖపై ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారితో కలిసి ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయల బకాయిలకు అవకాశం ఇచ్చి, తిరిగి ఆ తప్పిదాన్ని ప్రస్తుత ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికే బకాయిల వసూలులో కొంత పురోగతి ఉందని, అయితే ప్రతి ధాన్యం గింజకు సంబంధించి బకాయిని వసూలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. బకాయిల వసూలుకు సంబంధించి విధివిధానాలను రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. విధివిధానాల రూపకల్పన పూర్తయిన తర్వాత ఆ నివేదికను మంత్రివర్గ ఉప సంఘానికి సమర్పించాలని సూచించారు. మంత్రివర్గ ఉప సంఘం పరిశీలన అనంతరం ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. మొండి బకాయిదారులుగా మారిన మిల్లర్లకు కేటాయించే ధాన్యాన్ని మహిళా సంఘాలకు కేటాయించి మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి సీజన్‌లో ధాన్యం నిల్వకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే తగు కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి గారు అధికారులకు సూచించారు. ధాన్యం భారీగా వచ్చే నల్గొండ, సూర్యాపేట, నిజామాబాద్, పెద్దపల్లి, కామారెడ్డి జిల్లాల్లో సైలో బ్యాగ్ ల ఏర్పాటుకు పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సైలో బ్యాగ్ నిర్మాణాలకు నియోజకవర్గానికి 50 నుంచి 100 ఎకరాల భూమిని కేటాయిస్తామని ముఖ్యమంత్రి తెలియజేశారు. వీటి నిర్మాణానికి సంబంధించి రెవెన్యూ, పౌరసరఫరాలు, మహిళా సంక్షేమ శాఖల మంత్రులతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. వీబీ జీ రామ్ జీ లో ప్లాట్‌పాంల నిర్మాణానికి అవకాశం ఉన్నందున, విశాలమైన ప్లాట్‌పాంలు నిర్మించి జర్మన్ టెంట్లతో ధాన్యం నిల్వకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. మండల, గ్రామ స్థాయిలో ఉన్న ప్రైవేటు గోదాములు, ధాన్యం నిల్వకు ఉపయోగపడే కల్యాణ మండపాలు, పాత థియేటర్లు, ఇతర షెడ్లను ముందుగానే గుర్తించి ధాన్యం నిల్వకు లీజుకు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి గారు, పౌరసరఫరాల సంస్థ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర గారు, సౌత్ ఇండియా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తూడి దేవేందర్ రెడ్డి గారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రికార్డుల దిశగా చార్‌ధామ్ యాత్ర..

# 47 లక్షలు దాటిన యాత్రికుల సంఖ్య

ఢిల్లీ: ఉత్తరాఖండ్‌లో చార్‌ధామ్ యాత్రకు భక్తులు పోటెత్తుతున్నారు. వర్షాకాలం కారణంగా సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, యాత్రికుల సంఖ్య రికార్డు స్థాయిలో నమోదవుతోంది. ఈ యాత్రా సీజన్ ప్రారంభమైన 114 రోజుల్లోనే మొత్తం 47,02,703 మంది భక్తులు పవిత్ర పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 4,68,556 అధికం కావడం విశేషం. ఈ ఏడాది యాత్ర సరికొత్త రికార్డును నెలకొల్పే దిశగా సాగుతోంది. భక్తుల భద్రతే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పష్టం చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ యాత్ర సజావుగా సాగేలా అన్ని సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తక్షణమే సహాయక చర్యలు చేపట్టేందుకు విపత్తు నిర్వహణ బృందాలు 24 గంటలూ సిద్ధంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర విపత్తు నియంత్రణ గది నుంచి ఆయన స్వయంగా పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. వాతావరణం అనుకూలించనప్పుడు ప్రభుత్వం యాత్రికుల కదలికలను నియంత్రిస్తూ, యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తోంది. సోమవారం వాతావరణం అనుకూలించకపోయినా 15,376 మంది భక్తులు చార్‌ధామ్‌ను సందర్శించారు. ఈ యాత్రలో భాగంగా బద్రీనాథ్ క్షేత్రానికి అత్యధికంగా 16,12,112 మంది భక్తులు తరలివచ్చారు. ఆ తర్వాత కేదార్‌నాథ్‌ను 14,50,116 మంది, గంగోత్రిని 7,37,629 మంది, యమునోత్రిని 6,62,347 మంది దర్శించుకున్నారు. వీరే కాకుండా, హేమకుండ్ సాహిబ్‌ను 2,40,499 మంది భక్తులు సందర్శించారు. గతేడాదితో పోలిస్తే ఒక్క బద్రీనాథ్‌లోనే 3.5 లక్షల మందికి పైగా అదనపు యాత్రికులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. గంగోత్రి, యమునోత్రి ఆలయాల ద్వారాలను ఏప్రిల్ 19న తెరవడంతో ఈ ఏడాది చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైంది. ఏప్రిల్ 23న బద్రీనాథ్ ఆలయాన్ని తెరిచారు. హిందూ మతంలో అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాలైన యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లను కలిపి ఛోటా చార్‌ధామ్‌గా పిలుస్తారు. 8వ శతాబ్దంలో ఆది శంకరాచార్యులు దేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక ఐక్యతను బలోపేతం చేసేందుకు ఈ యాత్రా సంప్రదాయాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చారు.

## చంద్రబాబు ఒక విజనరీ లీడర్: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనా దక్షతపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు కురిపించారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని కొనియాడిన ఆమె... రాష్ట్రంలో నిజమైన అభివృద్ధికి ఆయనే అసలైన చిరునామా అని స్పష్టం చేశారు. సాంకేతికత, పాలన, మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చేపట్టిన సంస్కరణలు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి, ముఖ్యంగా అమరావతి నిర్మాణానికి, ఐటీ, పారిశ్రామిక రంగాల పురోగతికి చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దూరదృష్టి కలిగిన నాయకత్వంతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రపతి నుంచి వచ్చిన ఈ ప్రశంసలపై టీడీపీ శ్రేణులు, కూటమి నాయకులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తన కుటుంబంతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి 'అమరావతి' కాఫీ టేబుల్ బుక్‌ను బహూకరించారు. ఆ పుస్తకంలోని రాజధాని అమరావతి విశేషాలు, ఫొటోలను రాష్ట్రపతి ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టిని కొనియాడుతూ, ఆయన నిజమైన అభివృద్ధికి చిరునామా అని, ఒక విజనరీ లీడర్ అని రాష్ట్రపతి ప్రశంసల వర్షం కురిపించారు. అంతేకాకుండా, ఎంపీ అప్పలనాయుడి నిబద్ధతను రాష్ట్రపతి ప్రత్యేకంగా అభినందించారు. పార్లమెంట్ సమావేశాలకు ప్రతిరోజూ సైకిల్‌పై రావడం, 100 శాతం హాజరు నమోదు చేసుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. సంస్కారం, నిరాడంబరత కలిగిన అప్పలనాయుడిని చూస్తుంటే "నన్ను నేను చూసుకున్నట్లే ఉంది" అని అన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

# జనరల్ న్యూస్



## నకిరేకల్ నియోజకవర్గం లోని పలు ఆలయాలలో జరగనున్న ఉత్సవాల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.నకిరేకల్ నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో జరగనున్న ఉత్సవాల ఆహ్వాన పత్రికలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు.నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు.అనంతరం చిట్యాల పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో నిర్వహించనున్న వరలక్ష్మీ వ్రత మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే వేముల వీరేశం కి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం ఆలయ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ధార్మిక కార్యక్రమాల ద్వారా సమాజంలో మంచి సందేశం వెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నన్నారు.

## నీటి ప్రతి చుక్కను పొదుపు చేసుకోవాలి

రాబోయే నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు: సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 12 : రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే ప్రజలను అప్రమత్తం చేసి నీటిని పొదుపుగా వినియోగించేలా అవగాహన కల్పిస్తున్నామని దుబ్బ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ అన్నారు.బుధవారం దుబ్బ తండ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ అధికారి నరేందర్, గ్రామ కార్యదర్శితో కలిసి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ మాట్లాడుతూ.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని ప్రతి ఒక్కరూ అవసరానికి మాత్రమే వినియోగించాలని, నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వృథా చేయవద్దని గ్రామస్థులకు సూచించారు.వర్షాలు సకాలంలో కురవకపోయినా, నీటి వనరుల్లో నీటి నిల్వలు తగ్గినా భవిష్యత్‌లో తాగునీటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. సమస్య వచ్చిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందుగానే ప్రజల్లో అవగాహన కల్పించి నీటి పొదుపు చర్యలు చేపట్టడం ఎంతో ముఖ్యమన్నారు.గ్రామంలోని ప్రతి కుటుంబం నీటిని బాధ్యతగా వినియోగించాలని, అవసరం లేకుండా కుళాయిలు తెరిచి ఉంచడం, నీటిని వృథాగా పారబోయడం చేయవద్దని కోరారు. గ్రామంలో ఎక్కడైనా నీటి వృథా జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని సూచించారు."నీరు మనందరి జీవనాధారం. ఈరోజు మనం నీటిని పొదుపు చేస్తేనే రేపటి తరాలకు నీటిని అందించగలం. నీటి సమస్య వచ్చిన తర్వాత ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే జాగ్రత్తగా నీటిని వినియోగించాలి. దుబ్బ తండలో నీటి ఎద్దడి రాకుండా ప్రజల సహకారంతో అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపడతాం" అని సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ తెలిపారు.గ్రామంలోని నీటి వనరులను సంరక్షిస్తూ, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేలా ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.

## హర్ ఘర్ తిరంగా -- దేశభక్తికి ప్రతీక!



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి తన నివాసంపై జాతీయ పతాకమైన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. జెండా మన గర్వం... దేశం మన బాధ్యత!తిరంగా ప్రతి ఇంటా ఎగరాలి -- దేశభక్తి ప్రతి హృదయంలో నిండాలి.

## నీట్, జేఈఈలకు లాంగ్‌టర్మ్ ఉచిత శిక్షణ ఈ నెల 16వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ



కామారెడ్డి జిల్లా, ఆగస్టు 12 లోకల్ గైడ్ ఇంటర్ పూర్తి చేసిన వెనుకబడిన తరగతుల (బీసీ) విద్యార్థులు జాతీయ స్థాయి వైద్య, ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ప్రముఖ వైద్య, ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో సీట్లు సాధించేలా మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఉచిత లాంగ్‌టర్మ్ శిక్షణ అందించనున్నట్లు బీసీ గురుకులాల ఉమ్మడి కామారెడ్డి జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త సి. రాధికా తెలిపారు.నీట్-యూజీ, జేఈఈ-2027 ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉచిత లాంగ్‌టర్మ్ రెసిడెన్షియల్ శిక్షణ అందించనున్నారు. ఇంటర్‌లో ఉత్తీర్ణులైన, నీట్, జేఈఈ-2026లో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులు శిక్షణకు అర్హులు.ఎంపిక విధానంవిద్యార్థులకు మెరిట్, సీట్ల లభ్యత ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు. దరఖాస్తుల సంఖ్యను బట్టి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2 లక్షలకు మించకూడదు.రెండు కేంద్రాల్లో శిక్షణఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ 16వ తేదీ వరకు కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా బాలికలకు నీట్‌లో 100, జేఈఈలో 40 సీట్లు, బాలురకు నీట్‌లో 50, జేఈఈలో 50 సీట్లు అందుబాటులో ఉన్నాయి.బాలికలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాల, నాగోల్‌లో, బాలురకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాల,అబ్దుల్లాపూర్‌మెట్‌లో లాంగ్‌టర్మ్ శిక్షణ అందించనున్నారు.ఉచిత వసతి, స్టడీ మెటీరియల్విద్యార్థులు ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. నిపుణులైన అధ్యాపకులతో బోధన, ఉచిత వసతి, స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు ప్రత్యేక ప్రణాళికతో తరగతులు నిర్వహిస్తారు. విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచేందుకు మాక్ టెస్టులు, గ్రాండ్ టెస్టులు నిర్వహించనున్నారు.రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బీసీ గురుకులాల సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ ఉచిత లాంగ్‌టర్మ్ శిక్షణను బీసీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సి రాధికా. సూచించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని నీట్, జేఈఈలో ఉత్తమ ఫలితాలు సాధించి వైద్య, ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందాలని ఆకాంక్షించారు.

## అభివృద్ధి నిరంతర ప్రక్రియ...

పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు...



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు12(లోకల్ గైడ్ న్యూస్):వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు 56వ డివిజన్లో బుధవారం పర్యటించారు.56వ డివిజన్లోని వివేక నగర్,జవహర్ కాలనీ,పరిమళ కాలనీ, శ్రీ సాయి నగర్ కాలనీలలో సుమారు 3.85కోట్ల నిధులతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు,సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని, ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా అమలు చేస్తూ డివిజన్ల రూపురేఖలను మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రతి గ్రామాన్ని,డివిజన్లను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.అనంతరం గోపాలపురం జంక్షన్లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు కాలనీ వాసులకు గతంలో ఎమ్మెల్యే ని కలిసి సహాయం కోరడంతో వారికి బుధవారం ఎమ్మెల్యే 2.5లక్షల రూపాయలను వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ అధ్యక్షులు కొంకా హరిబాబు,ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కందుకూరి పూర్ణచందర్,కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి దూలం సదానందం,సీనియర్ నాయకులు చింత రమేష్,మద్రి ప్రభాకర్,దూలం పరమేష్,చింతరెడ్డి రవీందర్ రెడ్డి,నలుబాల దామోదర్, చిప్ప ప్రభాకర్,బోనగాని రాంప్రసాద్,రమేష్,డివిజన్ మహిళా అధ్యక్షురాలు శనిగరపు అనిత,మహిళ నాయకురాలు పల్లకొండ సరోజన,గుగులోతు స్వరూప,అన్న విజయ, యూత్ నాయకులు లావుడియా రవి నాయక్, పాలకొండ విజయ్ సూర్య, ఇమ్మడి రాజీవ్,సుందర్, రామకృష్ణ,సందీప్ ప్రేమ్ సాగర్,మహమ్మద్ రియాజ్, కిషోర్,గొల్లపల్లి చిరంజీవి, రవి,వంశీ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా పోరాడటమే కామ్రేడ్ సీతారాం ఏచూరికి నిజమైన నివాళి

సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

ఘనంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి 74వ జయంతి



వైరా ఆగస్టు 12: లోకల్ గైడ్:ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడటమే కామ్రేడ్ సీతారాం ఏచూరికి నిజమైన నివాళని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నార్ను సీపీఐ(ఎం) మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ సీతారాం ఏచూరి 74వ జయంతి కార్యక్రమం సీపీఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోడేపూడి భవనంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి భారత కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు, లౌకికవాదానికి విశేషమైన సేవలు అందించారని అన్నారు. దేశంలో మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను ఐక్యం చేసేందుకు ఆయన నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, యువత హక్కుల కోసం సీతారాం ఏచూరి సాగించిన పోరాటానికి గుల నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం మరింత ఐక్యంగా పోరాడటమే కామ్రేడ్ సీతారాం ఏచూరికి నిజమైన నివాళని భూక్యా వీరభద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా రూరల్ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, నాయకులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, భూక్యా శామ్య, భూక్యా విజయ, దేవబత్తిని వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి -- --- నిర్మాణ పనుల జాప్యంపై కలెక్టర్ అసంతృప్తి ..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 12:వనపర్తి జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు .బుదవారం వనపర్తి పట్టణంలో నిర్మాణంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్, ఇప్పటివరకు పూర్తయిన పనులు, నిర్మాణ పనుల పురోగతి, చేపట్టాల్సిన పనుల వివరాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు ఆశించిన స్థాయిలో వేగంగా సాగకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ప్రారంభించి ఇప్పటికే చాలా కాలం గడిచినందున ఇకపై ఎలాంటి జాప్యానికి తావులేకుండా పనులను వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన నేపథ్యంలో పాఠశాల, జూనియర్ కళాశాల భవనాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడంపై ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ ఉందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనులను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ అంచనాలను పెంచకుండా, ఇప్పటికే ఉన్న అంచనాల ప్రకారమే పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోగా బేస్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చేపట్టాల్సిన ప్రతి పనికి సంబంధించిన స్పష్టమైన కార్యాచరణ షెడ్యూల్‌ను సిద్ధం చేసి సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్ణీత గడువులోగా నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి భవన నిర్మాణ పనులను లక్ష్యాల మేరకు పూర్తి చేసి, విద్యార్థులకు సౌకర్యవంతమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చెప్పారు. కలెక్టర్ తో పాటు జెడ్పి సీఈవో యాదయ్య, ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మానవత్వమే మార్గం.. సేవే లక్ష్యం -- డా. రవి బదావత్

మృతుడి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం.. కష్టకాలంలో అండగా నిలిచిన మిషన్ వాక్ రిహాబిలిటేషన్ వ్యవస్థాపకుడు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 12 : మానవత్వాన్ని మార్గంగా చేసుకుని, సేవను లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు మిషన్ వాక్ రిహాబిలిటేషన్ వ్యవస్థాపకుడు డా. రవి బదావత్. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ తన సేవా దృక్పథాన్ని మరోసారి చాటుకున్నారు.సింగరేణి మండలం మాదారం పరిధిలోని కొత్తతండాకు చెందిన అజ్మీరా పకీరా ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న డా. రవి బదావత్ వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా డా. రవి బదావత్ మాట్లాడుతూ.. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. ఆప్తుడిని కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు మనోధైర్యం కల్పించడం కూడా అవసరమని పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.మిషన్ వాక్ రిహాబిలిటేషన్ సంస్థ వైద్య సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తూ, అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలుస్తుందని డా. రవి బదావత్ తెలిపారు. సమాజంలో వెనుకబడిన, ఆపదలో ఉన్న కుటుంబాలకు తనవంతు సహకారం అందించడమే సేవా లక్ష్యమన్నారు.కష్ట సమయంలో తమ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన డా. రవి బదావత్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అందించిన సహాయం మరువలేనిదని పేర్కొన్నారు.మానవత్వమే మార్గం.. సేవే లక్ష్యం అనే సందేశంతో డా. రవి బదావత్ అందిస్తున్న సేవలు స్థానికంగా పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం 91వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు

భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవ్ ఆశయాలతో యువత ముందుకు సాగాలి

విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్

విద్యార్థులు అందరూ విద్యా పరిరక్షణకై ఉద్యమించాలి

షాద్నగర్ నియోజకవర్గం లో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాశ్ నాయక్



( లోకల్ గైడ్ షాద్నగర్ )బుధవారం ఏఐఎస్ఎఫ్ 91 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాశ్ నాయక్ ఆధ్వర్యంలో షాద్నగర్ పట్టణంలోని వీఐఐటి జేఈఈ అకాడమీ జూనియర్ కాలేజ్ లో ఘనంగా జండా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ ఒక్క జెండా పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ పాల్గొని జెండాను ఎగరవేసి అనంతరం మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం అనేది 1936 ఆగస్టు 12న ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లోని లక్నో నగరం బెనారస్ విశ్వవిద్యాలయంలో స్వతంత్ర ఉద్యమంలో విద్యార్థులు ఉద్యమించినప్పటికీ దేశవ్యాప్తంగా జాతీయస్థాయిలో విద్యార్థి సంఘం అవసరమని భావించి ఉత్తరప్రదేశ్ డిగ్రీ విద్యార్థులు ప్రేమ నారాయణ భార్గవ్ బాబురుద్దీన్ లు కలిసి విద్యార్థి సంఘాన్ని స్థాపించారు నాటి నుండి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ 90 సంవత్సరాలు పూర్తి చేసుకుని 91వ సంవత్సరంలో అడుగుపెడుతున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ నాడు స్వతంత్ర ఉద్యమంలో నేడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం చేసిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ప్రస్తావించారు విద్యార్థులందరూ ఏఐఎస్ఎఫ్ జెండా నీడన విద్యార్థుల హక్కులకై పోరాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, హర్షిత్, సంతోష్ విద్యార్థి విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో నవీన్ మృతి బాధాకరం.. మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

మాజీ ఎంపీపీ దేవుల నాయక్‌ను పరామర్శించిన రాములు నాయక్.. డీఎఫ్ఓతో మాట్లాడి ఘటన వివరాలపై ఆరా



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ): లోకల్ గైడ్, ఆగష్టు 12 : విధి నిర్వహణలో ఫారెస్ట్ అధికారి నవీన్ విద్యుత్‌ఘాతానికి గురై మృతి చెందడం తీవ్రంగా బాధించిందని మాజీ వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ అన్నారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలానికి చెందిన మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్ కుమారుడు నవీన్ అటవీ శాఖలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన విషయం తెలుసుకున్న రాములు నాయక్ భద్రాచలం వెళ్లి మృతదేహాన్ని సందర్శించారు.అనంతరం మృతుడి తండ్రి, మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్ను పరామర్శించారు. కుమారుడిని కోల్పోయిన దుఃఖంలో కన్నీరుమున్నీరైన దేవుల నాయక్, కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అనంతరం సంబంధిత డీఎఫ్ఓతో రాములు నాయక్ మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఉన్న అధికారి ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని, ఘటనకు దారితీసిన పరిస్థితులపై సమగ్రంగా వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.నవీన్ మృతి పట్ల రాములు నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిన్న వయసులోనే విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం, అటవీ శాఖ నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.రాములు నాయక్ వెంట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సర్పంచ్ ధరావత్ మంగిలాల్, మాజీ సర్పంచ్ వాంకుడోత్ కృష్ణ, సీనియర్ నాయకులు వాంకుడోత్ గోపాల్, అజ్మీరా వీరన్న, ఏన్కూరు నాయకులు బానోత్ సురేష్ తదితరులు ఉన్నారు.

## బిజెపి బలోపేతానికి ఓబిసి వర్గాల సంక్షేమం కోసం సమన్వయంతో నాయకులు పనిచేయాలి.

బీజేపీ నల్గొండ జిల్లా ఓబీసీ నూతన కార్యవర్గ సమావేశం.

బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా కార్యాలయంలో ఓబీసీ మోర్చా నూతన కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. బీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీ పిట్టల శీను ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు , బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి గారు హాజరై నూతనంగా ఎంపికైన ఓబీసీ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గంలోని ప్రతి ఒక్కరికి బాధ్యతలు, పదవులను అధికారికంగా ప్రకటించడం జరిగింది. పార్టీ బలోపేతానికి, ఓబీసీ వర్గాల సంక్షేమం కోసం సమన్వయంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఓబీసీ మోర్చా నూతన కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ తెలంగాణ బక్కి వెంకటయ్య కి వినతి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.ఎస్సీ ఎస్టీ కమిషన్ తెలంగాణ చైర్మన్ బక్కి వెంకటయ్య కి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగాఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాక్ నోటిఫికేషన్ వేయడం జరిగింది, తెలంగాణ రాష్ట్ర ఏర్పడి 13 సంవత్సరాలు కావస్తున్న ఇంత వరకు ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ నోటిఫికేషన్ ఉద్యోగాలు భర్తీ చేయలేదు. తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ ,పీజీ, ఉన్నత విద్య కంప్లీట్ అయి ఎంతోమంది నిరుద్యోగులు , ఉద్యోగాలు రాక మానసిక ఒత్తిడి లకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ జనాభా 85 లక్షలపై చిలుకు ఉన్నరూ కావున ప్రభుత్వం నుండి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ నోటిఫికేషన్ విడుదల చేసి లక్షలాదిమంది ఎస్సీ ఎస్ టి నిరుద్యోగ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కాసర్ల లింగ స్వామి సంఘం గౌరవ సలహాదారులు కందుల విజయ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ జిల్లా కోఆర్డినేటర్ వంగూరి ప్రశాంతి యాదవ్ దుర్గయ్య రవి తదితరులు పాల్గొన్నారు .....

## ఈవీఎం గోదాంలో భద్రతా ఏర్పాట్ల పరిశీలన




సిద్దిపేట,ఆగస్టు 12(లోకల్ గైడ్):జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి బుధవారం కలెక్టరేట్ పక్కన ఉన్న ఈవీఎం గోదాంను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నెలవారీ తనిఖీలో భాగంగా గోదాం చుట్టూ తిరిగి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. లాగ్‌బుక్‌ను తనిఖీ చేసి, విజిటర్స్ రిజిస్టర్‌లో సంతకం చేశారు.ఎన్నికల సంఘం అఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం గోదాం చుట్టూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈవీఎం గోదాం వద్ద పోలీసు అధికారులు 24/7 పటిష్ట బందోబస్తు నిర్వహించాలని సూచించారు. గోదాం పరిసర ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## దేవునిబండ తండా విద్యార్థులకు షూస్ పంపిణీ

**విద్యార్థులకు షూస్ పంపిణీ చేసిన సర్పంచ్ మూడవత్ శ్రీను మరియు ఉప సర్పంచ్ బాదావత్ శ్యామ్ లాల్**

**ఫరూఖ్ నగర్ మండలం దేవుని బండ తాండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ**



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) రంగారెడ్డి జిల్లా షాద్ నగర్: ఫరూఖ్ నగర్ మండలం దేవుని బండ తాండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మూడవత్ శ్రీను మరియు ఉప సర్పంచ్ బాదావత్ శ్యామ్ లాల్ షూస్ పంపిణీ చేశారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షూస్ అందజేసినట్టు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీను మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ విద్యార్థుల భవిష్యత్తుకై పెద్ద పీఠం వేస్తారని తెలిపారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు సర్పంచ్ శ్రీను కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ భాస్కర్ సార్ గారు. సెక్రటరీ గీత గారు . పాఠశాల ఉపాధ్యాయులు.ఉప సర్పంచ్ శ్యామ్ లాల్, వాడు సభ్యులూ. జానూ, విద్యార్థులు. గ్రామ పెద్దలూ బాదావత్ శంకర్, మూడవత్ జ్యోతి మరియు యూవకులు పాల్గొన్నారు.

## ఎస్టీ కార్పొరేషన్ నిధులు పక్కదారి
## గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం: హరీశ్ రావు




సిద్దిపేట, ఆగస్టు 12(లోకల్ గైడ్): గిరిజన యువత ఉద్యోగాలు వెతుక్కునే స్థాయి నుంచి పది మందికి ఉద్యోగాలు కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆకాంక్షించారు. సిద్దిపేటలో ట్రైబల్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ు×జజ×) ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు, సిద్దిపేట జిల్లా చాప్టర్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ గిరిజన యువత వ్యాపార రంగంలో రాణించేందుకు ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ అవసరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకునేలా ు×జజ× మార్గదర్శకత్వం అందించడం అభినందనీయమన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజన అభివృద్ధికి పెద్దఎత్తున సబ్సిడీలు అందించామని, గిరిజన మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, గురుకులాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య అందించామని తెలిపారు. గిరిజనులకు రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచామని, 3,300 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకు రాజకీయ సాధికారత కల్పించామని పేర్కొన్నారు. ఆరు లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు అందించామని చెప్పారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని హరీశ్ రావు విమర్శించారు. ఎస్టీ కార్పొరేషన్‌కు రూ.2,730 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం చెప్పినా, అందులో కేవలం రూ.70 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని ఆరోపించారు. గిరిజన యువతకు ఉపాధి కల్పించేందుకు నిధులు పూర్తిస్థాయిలో వినియోగించాలని డిమాండ్ చేశారు.లగచర్ల ఘటనలో భూములు ఇవ్వబోమని ప్రశ్నించిన గిరిజనులపై కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. గిరిజనుల భూములను లాక్కుంటున్నారని, ఎస్టీ ఎస్‌డీఎఫ్ నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయడం లేదని విమర్శించారు.గిరిజన యువతకు న్యాయం జరిగేలా ు×జజ× కేవలం సహాయక సంస్థగా కాకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రెజర్ గ్రూప్‌గా కూడా పనిచేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలను రాబట్టేందుకు కృషి చేయాలని, గిరిజనుల సమస్యలపై అసెంబ్లీలో బీఆర్ఎస్ తరఫున పోరాడుతామని హరీశ్ రావు తెలిపారు. సిద్దిపేట జిల్లాలోని గిరిజన యువత ు×జజ× సేవలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలి.

**విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి.**

**వనపర్తి బండార్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్ .**



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 12 : వనపర్తి పట్టణంలోని బండార్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠశాల యూనిఫార్మ్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన అదనపు కలెక్టర్, విద్యార్థుల విద్యాభ్యాసం, పాఠశాల హాజరు, క్రమశిక్షణ తదితర అంశాలపై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ, పాఠశాలకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా హాజరై ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజన వంటశాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భోజనం తయారు చేసే సమయంలో పరిశుభ్రత, హైజీన్‌తో పాటు నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. వంటశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో కీలకమైన రోడ్డు భద్రత మరియు మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని నితిన్ గడ్కరీని కోరిన చామల కిరణ్ కుమార్ రెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , కేంద్ర రోడ్డు రవాణా , రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసి, భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ పరిసర ప్రాంతాలలో అనేక ముఖ్యమైన రోడ్డు మౌలిక వసతులు భద్రతా పనులను వేగవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ సమావేశంలో ఎంపీ పలు కీలక ప్రాజెక్టులపై ప్రాధాన్యతతో కూడిన జోక్యాన్ని కోరుతూ సమగ్ర వినతిపత్రాలను సమర్పించి చర్చించారు.హైదరాబాద్ వరంగల్ మధ్య ఉన్న నేషనల్ హైవే-163 ను ఆరు లైన్ల జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయడం ప్రధాన డిమాండ్‌గా ఉంది. ఈ కీలక కారిడార్‌లో వేగంగా పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, పారిశ్రామిక కార్యకలాపాలు, ట్రాఫిక్ కదలికలను శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు. విస్తరణ , అనుబంధ మెరుగుదల కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రిత్వ శాఖను కోరారు.అలాగే, నేషనల్ హైవే-163 పై అనేక రోడ్డు భద్రతా అవసరాలను కూడా ఎంపీ లేవనెత్తారు, వాటిలో: అనంతారం క్రాస్ రోడ్డు వద్ద అండర్‌పాస్ / సర్వీసు రోడ్ల నిర్మాణం. ప్రభుత్వ ఐటీఐ కాలేజ్ - రామకృష్ణపురం విలేజ్ క్రాస్ రోడ్డు వద్ద అండర్‌పాస్ నిర్మాణం, అలాగే భువనగిరిలోని కేంద్రీయ విద్యాలయ సమీపంలో సర్వీసు రోడ్ల నిర్మాణం. స్వర్ణగిరి ఆలయం వద్ద వెహిక్యులర్ అండర్‌పాస్ నిర్మాణం. 12వ వార్డు, పగిడిపల్లి గ్రామంలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనుల పూర్తి. బీబీనగర్ ఎయిమ్స్ వద్ద మంజూరైన ఆరు లైన్ల ఫ్లైఓవర్ పనుల ప్రారంభం. సింగన్నగూడెం క్రాస్ రోడ్డు వద్ద సర్వీసు రోడ్లతో పాటు అండర్‌పాస్‌ల ఏర్పాటు.నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గంలో నేషనల్ హైవే-565 పై నకిరేకల్ - తాటికల్ రోడ్డు విస్తరణ, చందంపల్లి వద్ద ప్రతిపాదిత లూప్ ఫోర్, పద్మనగర్ , ఇనుపముల వద్ద ఫ్లైఓవర్లు, కోర్లపహాడ్, కేతేపల్లి, చీకటిగూడెం, వట్టిమర్తి, పిట్టంపల్లి వద్ద అండర్‌పాస్‌లతో పాటు డ్రైనేజీ , సర్వీసు రోడ్డు పనులతో సహా అనేక రోడ్డు భద్రత , కనెక్టివిటీ అవసరాలను కూడా ఎంపీ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.నేషనల్ హైవే-365 (హైదరాబాద్ - విజయవాడ) పై లక్ష్మారెడ్డి పల్లెం -పెద్ద అంబర్‌పేట్ వద్ద ఉన్న హనుమాన్ ఆలయం సమీపంలో ఫుట్-ఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై ప్రత్యేకంగా ప్రస్తావించారు.ముఖ్యంగా పండుగల సమయంలో ఆలయం వద్ద భక్తులు , జనల రద్దీ ఎక్కువగా ఉంటుందని, దీనివల్ల ట్రాఫిక్ జామ్ భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని ఎంపీ తెలిపారు.భువనగిరి ప్రజలకు, పరిసర ప్రాంతాల వారికి మెరుగైన కనెక్టివిటీ కల్పించడంతో పాటు రోడ్డు భద్రతను పెంపొందించడం, ప్రమాదాలను నివారించడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించి రాకపోకలు సజావుగా సాగేందుకు పైన పేర్కొన్న ప్రాజెక్టులు ఎంతో కీలకమని చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ముఖ్యమైన పనులను త్వరితగతిన చేపట్టేందుకు అవసరమైన ప్రక్రియలను వేగవంతం చేయడంలో కేంద్ర మంత్రి మరియు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సహకారం ఎంతో అవసరమని ఆయన వ్యక్తం చేశారు.

## కల్వకుర్తి అభివృద్ధికి భారీ ప్రతిపాదనలు.. సీఎం రేవంత్‌రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే కసిరెడ్డి

**రూ.80 కోట్లతో ఆమనగల్లు, కల్వకుర్తి మున్సిపాలిటీల్లో సీసీ రోడ్లు--యూజీడీ పనులు । అదనంగా 2,000 ఇందిరమ్మ ఇళ్లకు విజ్ఞప్తి । గ్రామాల యూజీడీకి రూ.50 కోట్లు కోరిన ఎమ్మెల్యే**



లోకల్ గైడ్ -- ఆమనగల్లు, ఆగస్టు 12:కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి మరింత ఊతమిచ్చేలా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కీలక ప్రతిపాదనలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి నివాసంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే, నియోజకవర్గంలోని మౌలిక వసతులు, పేదల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై ప్రత్యేకంగా ప్రతిపాదనలు సమర్పించారు.ఆమనగల్లు, కల్వకుర్తి కి రూ.80 కోట్ల నిధులుఆమనగల్లు, కల్వకుర్తి మున్సిపాలిటీల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యు జి డి) పనులకు మొత్తం రూ.80 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఇందులో ఆమనగల్లు మున్సిపాలిటీకి రూ.30 కోట్లు, కల్వకుర్తి మున్సిపాలిటీకి రూ.50 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించారు.అదనంగా 2,000 ఇందిరమ్మ ఇళ్లకు విజ్ఞప్తికల్వకుర్తి నియోజకవర్గంలో పేదలు, లంబాడీ కుటుంబాలు అధికంగా ఉన్న నేపథ్యంలో గృహ అవసరం కూడా ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు అదనంగా 2,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.గ్రామాలకు రూ.50 కోట్లతో యు జి డినియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, గ్రామపంచాయతీ ల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, మురుగునీటి నిర్వహణను మెరుగుపరిచి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదన చేసినట్లు తెలిపారు.అభివృద్ధే లక్ష్యంగా ప్రతిపాదనలుకల్వకుర్తి నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామాల్లో మౌలిక వసతులను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రతిపాదనలు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు.ఎమ్మెల్యే సమర్పించిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి, అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కార్యాలయం వెల్లడించింది.కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం, మెరుగైన మౌలిక వసతులే లక్ష్యంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేస్తున్న ప్రయత్నాలు ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

## పర్యావరణ పరిరక్షణకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు కృషి

**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి: లయన్స్ క్లబ్ జిల్లా హరిత చైర్మన్ అర్థం మనోహర్**




లోకల్ గైడ్ -- ఆమనగల్లు, ఆగస్టు 12:పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో తలకొండపల్లి లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా హరిత చైర్మన్ లయన్ అర్థం మనోహర్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సెక్రటరీ లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని వివిధ రకాల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా అర్థం మనోహర్ మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు, మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల ని పిలుపునిచ్చారు.మొక్కలు నాటడం ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర బాధ్యతగా కొనసాగాలని ఆయన సూచించారు. నాటిన ప్రతి మొక్కను పెద్ద చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించినప్పుడే మొక్కలు నాటే కార్యక్రమానికి పూర్తి సార్థకత చేకూరుతుందని తెలిపారు. గ్రామాలు, పాఠశాలలు, రహదారుల వెంట విస్తృతంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు, యువత పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొని ప్రజల్లో మొక్కల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని లయన్స్ ప్రతినిధులు కోరారు. ప్రతి కుటుంబం కొన్ని మొక్కలను నాటి వాటిని బాధ్యతగా సంరక్షిస్తే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్ మోహన్ రెడ్డి, పీ ఆర్ ఓ లయన్ పాషా, ఉపాధ్యాయులు సరిత, దీప్తి, అఖిల తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు."మొక్క నాటడం మన బాధ్యత... మొక్కను సంరక్షించడం మన కర్తవ్యం" అనే సందేశంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## 153 మంది కంటి శుక్లాల బాధితులకు పునః సమీక్ష --- సుంకిరెడ్డి సేవా దృక్పథానికి నిదర్శనం

**పేదల కళ్లల్లో వెలుగులు నింపడమే లక్ష్యం.. శస్త్రచికిత్స అనంతరం కూడా వైద్య సేవలు కొనసాగింపు**



లోకల్ గైడ్ -- ఆమనగల్లు, ఆగస్టు 12: రంగారెడ్డి జిల్లాతలకొండపల్లి లో పేద ప్రజలకు మెరుగైన కంటి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీ ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం. గత నెలలో 10 రోజుల పాటు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి శుక్లాల సమస్యతో బాధపడుతున్న 153 మంది పేషెంట్లకు ఉచితంగా శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు.శస్త్రచికిత్స చేయించుకున్న పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు తలకొండపల్లి పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో పునః సమీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. చెన్నై నుంచి వచ్చిన శంకర నేత్రాలయ ప్రముఖ వైద్య బృందం పేషెంట్ల కళ్లను పరీక్షించి, శస్త్రచికిత్స అనంతర ఆరోగ్య పరిస్థితిని పరిశీలించింది. కంటి సంరక్షణ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, వైద్యపరంగా పాటించాల్సిన జాగ్రత్తలపై వైద్యులు సూచనలు, సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. పేద ప్రజలకు కంటి వైద్యం అందించడమే లక్ష్యంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. శస్త్రచికిత్స చేయించడంతో సేవ ముగియకుండా, అనంతరం కూడా పేషెంట్ల ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తూ పునః సమీక్ష నిర్వహించడం సుంకిరెడ్డి సేవా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు.గత నెలలో నిర్వహించిన శిబిరంలో 153 మందికి కంటి శుక్లాల శస్త్రచికిత్సలు పూర్తయ్యాయని, వారి ఆరోగ్య పరిస్థితిని మరోసారి వైద్య బృందంతో పరిశీలించేందుకు ఈ పునః సమీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు కొనసాగుతుందని వెల్లడించారు. పేదల కళ్లల్లో వెలుగులు నింపే లక్ష్యంతో భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.పునః సమీక్షకు హాజరైన పేషెంట్లు మాట్లాడుతూ.. ఖరీదైన కంటి శుక్లాల శస్త్రచికిత్సల ను ఉచితంగా చేయించడంతో పాటు, శస్త్రచికిత్స అనంతరం వైద్యుల ద్వారా పునః సమీక్ష నిర్వహించడం, ఉచితంగా కంటి అద్దాలు అందించడం పట్ల సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తమ కళ్లకు మళ్లీ వెలుగులు అందించిన ఆయన సేవలను ఎప్పటికీ మర్చిపోలేమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, సర్పంచ్ కళ్యాణ్ నాయక్, ఉప సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్, ఫౌండేషన్ సభ్యులు విజయ్, శ్రీపతి, శేఖర్, శివ, శ్రీను, చెన్నై వైద్య బృందం, పేషెంట్లు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**రెండు, మూడు రోజుల వర్షాలను చూసి అధిక నీటి అవసరమయ్యే పంటలు సాగు చేయొద్దు**

**భూగర్భ జలాలను పొదుపుగా వినియోగిస్తూ త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ప్రోత్సహించాలి**

**ఎల్‌నినో పరిస్థితులపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి..**

**మీడియాకు కలెక్టర్ సూచన**

**ఎల్‌నినో పరిస్థితులపై కలెక్టరేట్ లో మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**




ఖమ్మం, ఆగస్టు -12, లోకల్ గైడ్:ఎల్‌నినో ప్రభావం కారణంగా రానున్న వర్షపాతం తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. ఎల్‌నినో పరిస్థితులు, జిల్లాలో వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, వ్యవసాయంపై ప్రభావం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ నిపుణుల అంచనాలు, జిల్లాలో నెలకొన్న పరిస్థితులను కలెక్టర్ వివరించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం రాబోయే రెండు నుంచి మూడు నెలల్లో ఎల్‌నినో ప్రభావం బలంగా ఉండే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. రెండు మూడు రోజుల పాటు వర్షాలు కురిసిన వెంటనే సాధారణ వర్షపాతం ఉంటుందని భావించి రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటల సాగుకు వెళ్లవద్దని సూచించారు. ఆకాశంలో మేఘాలు ఏర్పడినప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం తక్కువగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు.రైతులు వర్షాలను మాత్రమే కాకుండా భవిష్యత్తులో నీటి లభ్యతను కూడా దృష్టిలో ఉంచుకుని పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా నీటి ఆధారిత పంటలను సాగు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందుగానే ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం, భూగర్భ జలాల లభ్యతపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.భూగర్భ జలాలు 6.5 నుంచి 8 అడుగుల మేర తగ్గాయిగత ఏడాదితో పోలిస్తే జిల్లాలో ప్రస్తుతం భూగర్భ జల మట్టాలు సుమారు 6.5 నుంచి 8 అడుగుల మేర తగ్గాయని కలెక్టర్ తెలిపారు. బోర్లు ఉన్నాయనే కారణంతో వ్యవసాయం చేసుకోవచ్చని రైతులు భావించవద్దని సూచించారు. రానున్న నెలన్నర రోజుల్లో భూగర్భ జలాల లభ్యత మరింత తగ్గే అవకాశం ఉందని, ఈ పరిస్థితిని రైతులు ముందుగానే పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో నీరు అత్యంత విలువైన వనరులని, అందుబాటులో ఉన్న నీటిని ఆచితూచి వినియోగించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. వచ్చే జూలై వరకు అందుబాటులో ఉన్న భూగర్భ జలాలను త్రాగునీటి అవసరాలకు వినియోగించాల్సి ఉంటుందని అన్నారు. వ్యవసాయ అవసరాలతో పాటు భవిష్యత్తులో ప్రజల తాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగంపై జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగుకు ప్రాధాన్యత ప్రస్తుతం జిల్లాలో రైతులకు పొద్దు తిరుగుడు, పప్పుధాన్యాలు, కంది, పెసర తదితర తక్కువ నీటి అవసరమయ్యే పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పప్పు ధాన్యాల విత్తనాలను రైతులకు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నామని అన్నారు.నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతులు భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని కోరారు.సత్తుపల్లి ప్రాంతంలో రైతులు విస్తారంగా వరి సాగు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అక్కడి రైతులకు ఇప్పటికే పలుమార్లు వరి సాగు చేయవద్దని సూచించామని పేర్కొన్నారు. ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితిపై వాస్తవ సమాచారాన్ని రైతులకు చేరవేయడంలో మీడియా కూడా కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు.వర్షపాతం, భూగర్భ జలాల వివరాలను మీడియాకు అందించాలిజిల్లాలో నమోదవుతున్న వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితికి సంబంధించిన సమాచారాన్ని క్రమం తప్పకుండా మీడియాకు అందించాలని కలెక్టర్ సీపీఓను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతపై ప్రజలకు, రైతులకు ఎప్పటి కప్పుడు వాస్తవ సమాచారాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు.ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో ముందస్తు అవగాహన కల్పించడం ద్వారా అధిక నీటి అవసరమయ్యే పంటల సాగును నియంత్రించవచ్చని, తద్వారా భవిష్యత్తులో నీటి సమస్యలను కొంతమేర నివారించవచ్చని కలెక్టర్ తెలిపారు.వర్షపు నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలుజిల్లాలో సోక్‌పిట్లు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణం చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాలో సుమారు 80 వేల మంది రైతులను ఫామ్ పాండ్ల నిర్మాణానికి గుర్తించామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు సుమారు 3 వేల మంది రైతులు ఫామ్ పాండ్ల నిర్మాణానికి అంగీకారం తెలిపారని, అంగీకారం తెలిపిన రైతుల పొలాల్లో ఫామ్ పాండ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని చెప్పారు. మిగిలిన రైతులను కూడా ఫామ్ పాండ్ల నిర్మాణానికి అంగీకరించేలా అధికారులు అవగాహన కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ప్రభుత్వ భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ కోసం రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్లను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.వర్షాకాలం పూర్తయిన తర్వాతే కరువు పరిస్థితులపై నిర్ణయంప్రస్తుతం జిల్లాలో తక్కువ వర్షపాతం లేదా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని నిర్ధారించలేమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత విధానాల ప్రకారం వర్షాకాలం పూర్తయిన అనంతరం మాత్రమే వర్షపాతం, పంటల పరిస్థితి, ఇతర సంబంధిత అంశాలను పరిశీలించి తక్కువ వర్షపాతం లేదా కరువు పరిస్థితులపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.అందుబాటులో ఉన్న నీటి వనరులను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ అన్నారు. రైతులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే నీటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు.అనంతరం పాత్రికేయులు ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం, భూగర్భ జలాలు, పంటల సాగు, రైతులకు అందుబాటులో ఉన్న విత్తనాలు, నీటి సంరక్షణ, తదితర అంశాలపై అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు.ఈ మీడియా సమావేశంలో ఇరిగేషన్ సిఈ వాసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల. బిఆర్ ఎస్ నాయకులు

**మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాజీ జడ్పీటీసీ తనయుడు ఎదిరే రామకృష్ణ**



లోకల్ గైడ్ న్యూస్ 12 కొందుర్గ్.కొందుర్గ్ మండలంలోని చెరుకుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇప్పలపల్లి నరసింహులు మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైన విషయం పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న మండల బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిపి శ్రీ రాజేష్ పటేల్ మాజీ జెడ్పిటిసి ఎదిరే రామకృష్ణ చెరుకుపల్లి నరసింహులు నివాసానికి వెళ్ళి వారి మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం నరసింహులు గారిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనో ధైర్యం చెప్పారు. ఈ కష్టసమయంలో నరసింహులు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పవిత్రమైన మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ తమ గాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చెరుకుపల్లి మాజీ సర్పంచ్ ప్రేమ్ కుమార్, గ్రామ అధ్యక్షులు నడిమింటి నరసింహులు, తుమ్మలపల్లి రామస్వామి, కుమ్మరి పవన్ , ప్రవీణ్ ఇప్పలపల్లి యాదగిరి , వడ్డె చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

**పెంజర్ల ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి**

**కొత్తూరు నూతన సీఐ నాగార్జున రెడ్డి సన్మానించిన పెంజర్ల ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు**




కొత్తూరు ఆగస్టు 12 (లోకల్ గైడ్) శాంతి భద్రతల పరిరక్షణతో పాటు బాధితులు ఇచ్చే ఫిర్యాదుల పై పారదర్శకంగా విచారణ చేపట్టి న్యాయం జరిగేలా చూడాలని పెంజర్ల ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి అన్నారు.కొత్తూరు పోలీస్ స్టేషన్లో నూతన సీఐ నాగార్జున రెడ్డిని,పెంజర్ల ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి,వార్డ్ సభ్యులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సత్య శిలారెడ్డి,వార్డు సభ్యులు దేశాల జైపాల్, మైబుజ్జి,రాముట్ల రాములు, వేదంతా చారి,కావాలి శేఖర్,అర్బన్,మంద శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కుంగిపోయిన కొందుర్గ్ గంగన్న గుడెం చెరుకుపల్లి నూతన వంతెన నిర్మాణం..

**నాణ్యత ప్రమాణాలు లోపించిన బ్రిడ్జి నిర్మాణం ప్రారంభం అయిన మూనాళ్ళకే పగ్గుళ్లు..**

**కోట్ల రూపాయల ప్రజా ధనం వృధా క్వాలిటీ కంట్రోల్లర్ ఉన్నతాధికారుల ప్రవేక్షణ లోపమా..నాసిరకం.కట్టడాల...**

**నిర్మాణ కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు చేపట్టాలి.**

**చెరుకుపల్లి మాజి సర్పంచ్ ప్రేమ్ కుమార్ మాజీ జెడ్పీటీసీ తనయులు రామకృష్ణ గారు**



లోకల్ గైడ్ న్యూస్ 12 కొందుర్గ్..కొందుర్గ్ మండలంలోని కొందుర్గ్ గ్రామపంచాయితీ కి సమీప సరిహద్దులో గంగన్న గూడెం వాగు పై నిర్మించిన వంతెన నిర్మాణం కుంగి పోయి పగుళ్ళు రావటం ప్రయాణికుల తీవ్ర ఆందోళనకు గురిచేస్తుకోది కాంగ్రెస్ ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రజా ధనం వృధా చేసిందని మండల బి ఆర్ ఎస్ నాయకులు తీవ్ర. ఆరోపణలు చేస్తున్నారు .ఈసంఘటనంపై కొందుర్గ్ మండల మాజీ జడ్పీటీసీ తనయుడు ఎదిరే రామకృష్ణ చెరుకుపల్లి మాజీ సర్పంచ్ ప్రేంకుమార్ బ్రిడ్జి వద్దకు చేరుకొని అక్కడి బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారుఈసందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.వంతెనను తొందర పాటుగా నిర్మించడం, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ప్రారంభించిన కొద్ది కాలానికే వంతెనకు ఇరువైపులా కుంగిపోయిందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వంతెనకునాణ్యమైన మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.ఇకపై ప్రభుత్వం నిర్మించే వంతెనలైనా నాణ్యతతో, పటిష్టంగా నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారువంతెన సామర్థ్యాన్ని అధికారులు పరిశీలించి, దాని సామర్థ్యానికి అనుగుణంగానే వాహనాలు వెళ్లేలా నిబంధనలు విధించాలని కోరారు. భారీ వాహనాల రాకపోకలపై నియంత్రణలు ఏర్పాటు చేసి, వంతెనకు మరింత నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే వంతెన నిర్మాణం విషయంలో పోరాటాలు చేస్తామని రామకృష్ణ గారు తెలిపారు. ఇకపై ప్రభుత్వం నిర్మించే వంతెనలైనా నాణ్యతా ప్రమాణాలతో, పటిష్టంగా నిర్మించాలని ఆయన కోరారు కార్యక్రమంలో కొందుర్గ్ మాజి జడ్పీటిసీ తనయ్నుఁడు రామకృష్ణ గారు ,చెరుకుపల్లి మాజి సర్పంచి ప్రేమ్ కుమార్ గారు ,తంగెళ్లపల్లి వార్డు మెంబరు ప్రవీణ్ గారు పాల్గొన్నారు

## అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

**డిప్యూటీ కమిషనర్ జి.లక్ష్మారెడ్డి**



గండిపేట,ఆగస్టు 12 (లోకల్ గైడ్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు కొత్త దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి లక్ష్మారెడ్డి బుధవారం ఓ ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ నెల 31 వరకు అర్హత కలిగిన వారు చేయూత పెన్షన్ పథకం కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. చేయూత పెన్షన్ పథకం సంబంధించిన అర్హతలు, దరఖాస్తు చేసుకునే విధానం, అవసరమైన పత్రాలు ఇతర పూర్తి వివరాల కోసం నార్సింగి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. తొలిదశ లో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీతా కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భారతీయులు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాలను ఎగురవేయాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి.**



రాజేంద్ర నగర్, (లోకల్ గైడ్ ): భారతీయులందరు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయ సమైక్యతను చాటాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాబోయే 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన హర్ గర్ తిరంగ కార్యక్రమం పిలుపుమేరకు ప్రతి ఇంటిపైన జాతీయ పతాక ఆవిష్కరణ చేయాలని తోకల శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఇందులో భాగంగా బుధవారం మైలార్ దేవ్ మల్లీ డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ, టీఎన్జీవోస్ కాలనీలో పలువురు బిజెపి నాయకులతో కలిసి జాతీయ పతాకాలను పంపిణీ చేసి ప్రతి ఒక్కరు తమ ఇంటి పైన జాతీయ జెండాలు ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు అడికే జనార్ధన్, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, ఎల్ వి రెడ్డి, నరసింహారెడ్డి, మన్మోహన్ రెడ్డి, రాజ్ కుమార్, బొల్లా రామకృష్ణ, నర్సిరెడ్డి , పాండురంగ రెడ్డి, అడికే శివశంకర్. గోవర్ధన్ రెడ్డి, భాస్కర్, చందు నాయక్, అభి, శివ, తలారి చిన్న, మధుసూదన్ రెడ్డి, సురేష్, రవి, భూపతిరెడ్డి, శశిధర్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బూట్లు పంపిణీ



నారాయణపేట ఆగస్టు 12: నారాయణపేట మండలం ఎక్లాస్పూర్ , పేరపళ్ళ పాఠ శాలల్లో బుధవారం విద్యా ర్థులకు బూట్లు పంపిణీ చేశారు. కార్యక్ర మానికి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బి ఇంద్ర మ్మ, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, పేరపళ్ళ సర్పంచ్ ఉప సర్పంచ్,పాఠశాల ప్రధానో పా ధ్యాయులు ఉపాధ్యా య బృందం పాల్గొన్నారు.

## నర్సాపూర్ గ్రామ టి ఆర్ ఎస్ కమిటీ ఎన్నిక



నారాయణపేట ఆగస్టు 12:దామరిగిద్ద మండలం నర్సాపూర్ గ్రామ తెలంగా ణ రక్షణ సేన గ్రామ కమిటీ నీ టి ఆర్ ఎస్ నాయకులు చంద్రప్ప,నారాయణ,నాగేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు.గ్రామ అధ్య క్షుడుగా కే. కిరప్ప, ఉపాధ్య క్షుడు టి. మహిపాల్, ప్రధా న కార్యదర్శి ఈ. కురుమ య్య,ఉపకార్యదర్శి కే. నర్సింలు,యూత్ అధ్య క్షుడు పి అనంతప్ప,సోషల్ మీడియా ఇంఛార్జి సి. లాలప్ప ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పేటలో ఎయిడ్స్‌పై అవగా హన ర్యాలీ



నారాయణపేట ఆగస్టు 12:నారాయణపేట పట్టణంలో బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. విద్యాసాగర్ సూచనలతో హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ, నియంత్రణతో పాటు హెచ్ ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్షను నివారించేం దుకు నారాయణపేట జిల్లా లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారుఇందులో భాగంగా గ్రామాల్లో ఇంటింటి సంద ర్శనలు, పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలతో పాటు ప్రజల్లో హెచ్ఐవీ/ఎయి డ్స్‌పై అవగాహన కల్పిం చేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. జయచంద్ర మోహన్ జెండా ఊపి ర్యాలీని ప్రారం భించారు, ఈ ర్యాలీ ఆర్డీఓ కార్యాలయం నుండి పాత బస్టాండ్ సావర్కర్ చౌరస్తా వరకు కొనసాగింది, డా కే జయచంద్ర మోహన్ మాట్లాడుతూ ప్రజలకు హెచ్ఐవీ వ్యాప్తి, నివారణ చర్యలు, సురక్షిత జీవన విధానంపై అవగాహన కల్పించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా, వారిని సామాజికంగా ఆదరించి, ఆరోగ్య సేవలు అందేలా సహకరించాలని ప్రజలకు సూచించారు.ఈ సంద ర్భంగా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సత్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, హెచ్ఐవీపై సరైన అవగాహన కలిగి ఉండటం, అపోహలను తొలగించడం, సకాలంలో పరీక్షలు చేయించుకోవడం, నివారణ చర్యలు పాటించ డం ద్వారా హెచ్ఐవీ వ్యాప్తిని నియంత్రిం చవచ్చని తెలిపారు. హెచ్ఐవీ పాజిటివ్ వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా వారికి మద్దతుగా నిలవా లని ప్రజలను కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో డా. ఆర్. సత్య ప్రకాష్ రెడ్డి, డా. లక్ష్మీకాంత్, డా. కె. తిరుపతి, శ్రీ బి. శ్రీధర్ రెడ్డి, కోఆర్డినేటర్, శ్రీ సి. అశోక్, కోఆర్డినేటర్, కౌన్సిలర్ సుధాకర్, బృందం సభ్య డు కార్తిక్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరాటేతో విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం, ఆత్మ విశ్వాసం పెరుగుతుంది ఎస్పీ డాక్టర్ జి. వినీత్



నారాయణపేట ఆగస్టు 12: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, మార్షల్ ఆర్ట్స్‌లో కూడా రాణించా లని, కరాటే సాధనతో శారీ రక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఞూ అన్నారు.ఆగస్టు 9న హైద రాబాద్ చంపాపేట్‌లో జపాన్ షోటోకాన్ కరాటే ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి జాతీయ స్థాయి కరాటే పోటీల్లో నారాయ ణపేట జిల్లాకు చెందిన విద్యార్థులు పాల్గొని అత్యు త్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా విద్యార్థులు 4 బంగా రు పతకాలు, 3 వెండి పత కాలు, 1 కాంస్య పతకం సాధించి నారాయణపేట జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధిం చిన విద్యార్థులను, కరాటే మాస్టర్లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అభినందిం చి, ప్రశంస పత్రాలు, మెడ ల్స్ అందించి సన్మానించా రు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుంచే క్రీడ లు, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందడం ద్వారా శారీరకంగా, మానసి కంగా దృఢంగా తయార వుతారని తెలిపారు. క్రీడా ప్రతిభను ప్రోత్సహిం చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు.జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తు లో మరిన్ని జాతీయ, అంత ర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎ స్పీ మహేష్, టోర్నమెంట్ ఇంచార్జ్ మహమ్మద్ సలీం, జిల్లా ప్రెసిడెంట్ అశోక్, అని ల్ కుమార్, మండలాల ఇన్చార్జిలు తాయప్ప, తేయ్యాబ తది తరులు పాల్గొన్నారు.

## ముగిసిన భగవద్గీత పారాయణం




నారాయణపేట ఆగస్టు 12: నారాయణపేట శాంతినగ ర్ బ్రాహ్మణ వాడి శివాల యంలో గత మూడు నెల లుగా భగవద్గీత ప్రవచన పారాయణం నిర్వహించా రు.బుధవారం ఈ కార్యక్ర మం ముగింపు ఈ సభ నిర్వహించారు.ఈ సభకు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి , భాజపా జిల్లా అధ్య క్షులు కొండ సత్య యాదవ్, కౌన్సిలర్లు శ్వేతా కృష్ణా రెడ్డి ,కాకర్ల నారాయణమ్మ భీమయ్య ,సత్య రఘు పాల్ , శ్వేతా వెంకటేష్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్త భగవద్గీత ప్రవచనకర్త శ్రీ రవీంద్రనాథ్ ని శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఆధ్యాత్మిక ప్రవచకులు టీటీడీ ధర్మ ప్రచారకులు శ్రీ శ్రీశైలం పలువురు వక్తలు భగవద్గీత వల్ల మనశ్శాంతి జీవితంలో ఎదురయ్యే అనేక సవాళ్లకు సమస్యలకు భగవద్గీత పరిష్కారం చూపుతోందని కొనియాడారు ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ కార్యదర్శులు తంగా శివా రెడ్డి,తంగా విశ్వనాథరెడ్డి నరసింహ చిల్లాల్ శివ చిల్లాల్ ,బాలాజీ గౌడ్, బాల్రాజ్ గౌడ్ ,బాలాజీ చిల్లాల్ గోనూర్ రఘు,ఏ అనురాధ,రమాదేవి, సునీత,తంగా వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో ఎర్ర సత్యం స్ఫూర్తిదాయకుడు కాకర్ల భీమయ్య



నారాయణపేట ఆగస్టు 12:ఎర్ర సత్యం ప్రజల కోసం నిరంతరం పనిచేసిన ప్రజా నాయకుడని అఖిల భారత అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు కాకర్ల భీమయ్య కొనియాడారు.బుధవారం మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ తో కలిసి ఎర్ర సత్యం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాకర్ల మాట్లా డుతూప్రతి పేదవాడి గుండెలో సత్యమన్న బ్రతికే ఉన్నాడని తెలిపారు.పండగ సాయన్న తర్వాత పేదవాళ్లకి న్యాయం చేసిన మహోన్నత వ్యక్తి సత్యమ న్న అని ఆయన కొనియా డారు.నమ్ముకున్న సిద్ధాం తం కోసం పని చేసిన గొప్ప వ్యక్తి సత్యమన్న అని పేర్కొన్నారు. ప్రజల సమ స్యలను తన సమస్యలుగా భావించి వారికి అండగా నిలిచిన ఎర్ర సత్యం జీవి తం నేటి తరానికి స్ఫూర్తిదా యకమని అన్నారు. ఆయ న ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్క రూ కృషి చేయాలని కోరారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు పెండింగ్ నష్టపరిహారం వెంటనే విడుదల చేయాలి

**కులాంతర వివాహ దంపతులకు ?2.50 లక్షల ప్రోత్సాహక నగదు మంజూరు చేయాలి**

**ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యుడు జిల్లా శంకర్‌కు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం వినతి**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ . ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు రావాల్సిన పెండింగ్ నష్టపరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని, కులాంతర వివాహం చేసుకున్న అర్హులైన దంపతులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.2.50 లక్షల ప్రోత్సాహక పారితోషకాన్ని తక్షణమే మంజూరు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఈ మేరకు సంఘం నాయకులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారిని, కమిషన్ సభ్యుడు జిల్లా శంకర్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు.నల్లగొండ జిల్లాలో 102 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి 130 మంది బాధితులకు నష్టపరిహారం పెండింగ్‌లో ఉందని, నిధులు విడుదల కాకపోవడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నాయకులు తెలిపారు. ముఖ్యంగా హత్యలకు గురైన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు కుటుంబ సభ్యులను కోల్పోయి ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర సంక్షోభంలో ఉన్నప్పటికీ, వారికి చట్టప్రకారం అందాల్సిన పరిహారం సకాలంలో అందకపోవడం బాధాకరమన్నారు.అలాగే కుల వివక్షను అధిగమించి కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రకటించిన ?2.50 లక్షల ప్రోత్సాహక పారితోషకం అనేక మంది అర్హులకు ఇప్పటికీ అందలేదని తెలిపారు. సుమారు 250 మంది కులాంతర వివాహ దంపతులకు ప్రోత్సాహక నగదు పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి దంపతికి ఎలాంటి జాప్యం లేకుండా ప్రోత్సాహక నగదును విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీందర్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వంటిపాక కృష్ణ, తక్కెళ్లపల్లి శ్యామ్, బొంగరాల వెంకన్న, మాతంగి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌పీఐ (అథ్వాలే) తెలంగాణ అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

రాష్ట్రవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కార్యాచరణ..

సామాజిక న్యాయం, బలహీన వర్గాల సాధికారతే లక్ష్యం



కుత్బుల్లాపూర్ ఆగస్టు 12 (లోకల్ గైడ్ ప్రతినిధి)రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథ్వాలే) జాతీయ అధ్యక్షుడు రాందాస్ అథవాలే ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని అంబేద్కర్ భవన్‌లో ఆర్‌పీఐ (ఏ) జాతీయ బాడీ సమావేశం నిర్వహించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు రానున్న ఎన్నికల్లో ఆర్‌పీఐ (ఏ) అభ్యర్థులు తప్పనిసరిగాపోటీచేయాలనిసమావేశంలోనిర్ణయించినట్లు పార్టీ నాయకులు తెలిపారు.ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుంచి కోర్ కమిటీ మెంబర్స్ రోజారాణి, కొంపల్లి ప్రభుదాస్, బైగల నాగేశ్వరరావుతో పాటు దక్షిణ భారతదేశానికి సంబంధించిన నాయకులు ఐరన్ శ్రవణ్ కుమార్, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ శివరాజ్, జనరల్ సెక్రటరీ రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ప్రతి గ్రామంలో ఆర్‌పీఐ జెండా ఎగరాలిజాతీయ బాడీ సమావేశం అనంతరం మరుసటి రోజు రాందాస్ అథవాలేను ఆయన నివాసంలో పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాజీ అధ్యక్షుడు పతుల రవికుమార్‌ను దక్షిణ భారతదేశ స్థాయిలో పార్టీ బాధ్యతల్లోకి తీసుకునే అంశంపై జాతీయ అధ్యక్షుడు స్పష్టత ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ప్రస్తుతం కోర్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా జిల్లా కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు విస్తృతంగా సభ్యత్వ నమోదు చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి గ్రామంలో ఆర్‌పీఐ (ఏ) పార్టీ కమిటీని ఏర్పాటు చేసి పార్టీ జెండాను ఎగురవేయాలని కోర్ కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు.తెలంగాణ మహిళా విభాగం ఇన్‌చార్జి రోజారాణి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథ్వాలే) . మహిళలను పెద్ద సంఖ్యలో పార్టీలోకితీసుకురావడంతో పాటు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మహిళా విభాగాన్ని పటిష్టం చేసేందుకు కృషి చేస్తానని రోజారాణి తెలిపారు.పార్టీ సిద్ధాంతాలు, అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు తెలంగాణలో ఆర్‌పీఐ (ఏ)ను బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు నాయకులు, కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో

### ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ తెలంగాణ బక్కి వెంకటయ్య కి వినతి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. ఎస్సీ ఎస్టీ కమిషన్ తెలంగాణ చైర్మన్ బక్కి వెంకటయ్య కి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగాఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాక్ నోటిఫికేషన్ వేయడం జరిగింది, తెలంగాణ రాష్ట్ర ఏర్పడి 13 సంవత్సరాలు కావస్తున్న ఇంత వరకు ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ నోటిఫికేషన్ ఉద్యోగాలు భర్తీ చేయలేదు. తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ ,పీజీ, ఉన్నత విద్య కంప్లీట్ అయి ఎంతోమంది నిరుద్యోగులు , ఉద్యోగాలు రాక మానసిక ఒత్తిడి లకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ జనాభా 85 లక్షలపై చిలుకు ఉన్నరూ కావున ప్రభుత్వం నుండి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ నోటిఫికేషన్ విడుదల చేసి లక్షలాదిమంది ఎస్సీ ఎస్ టి నిరుద్యోగ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కాసర్ల లింగ స్వామి సంఘం గౌరవ సలహాదారులు కందుల విజయ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ జిల్లా కోఆర్డినేటర్ వంగూరి ప్రశాంతి యాదవ్ దుర్గయ్య రవి తదితరులు పాల్గొన్నారు .....

## ములుగు జిల్లా జే.ఏ.సి ఆధ్వర్యంలో ఫ్రీడమ్ ఫెస్టివల్, పాస్టర్స్ కాన్ఫరెన్స్..- జేఏసీ చైర్మన్ రోని ఓనేసీమస్.



ములుగు,లోకల్ గైడ్ ప్రతినిధి :- ములుగు జిల్లా గోవిందరావు పేట పీ.ఎస్.ఆర్ గార్డెన్ లో ఆగష్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాస్టర్స్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ములుగు జిల్లా జే.ఏ.సీ చైర్మన్ డాక్టర్ రోని ఓనే సిమస్ ఓ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆగష్టు 15 న జరిగే స్వాతంత్ర వేడుకను పురస్కరించుకొని అదే రోజు జిల్లాలోని బిషప్స్, రేవరెండ్స్ పాస్టర్స్, ఇవాంజెలిస్ట్ ల కందరి కొరకు ఫ్రిడమ్ ఫాస్టర్స్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు, గ్రామాలలో, మండలాల్లో పట్టణాలలో పరిచర్య చేస్తున్న సేవకులు అందరికీ ఆత్మీయంగా బలపడటానికి మరియు అవసరమయ్యే రీతిలో ప్రభుత్వం నుండి పాస్టర్లకు గౌరవ వేతనం కొరకైన దరఖాస్తులు ఆధార్ జిరాక్స్ కాపీ జతపరిచి తీసుకురావాలని ఈ సందర్భంగా సేవకులను కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాబినేట్ మినిస్టర్ డాక్టర్ సీతక్క హాజరువుతున్నారని వారితో ముఖముఖిగా మన క్రైస్తవులు ఎదురుకొనుచున్న సమస్యలు వారితో తెలుపుటకు అవకాశం ఉంటుందని అయన అన్నారు,అలాగే అపొస్టల్ జోయేల్ ఓనిసిముస్ స్పెసల్ గెస్ట్ గా రాబోతున్నారని.ముఖ్య ప్రశాంగికులుగా ప్రపంచ ప్రాఖ్యాతి గాంచిన సేవకులు ఈ మీటింగ్ కీ సేవకులకు ఆత్మీయంగా బలపరచడానికి వస్తున్నారని అయన పిలుపునించారు.ఈ అవకాశాన్ని ప్రతి సేవకుడు సద్వినియోగం చేసుకోవాలని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో జే.ఏ.సి చైర్మన్ డాక్టర్ రోని ఓనేసిమస్, ప్రెసిడెంట్, బిషప్ సామ్యూల్ సన్, సెక్రెటరీ రెవ.జకార్య పిటర్,కోశాధికారి రెవ సురేష్,డాక్టర్. విల్సన్,రెవ సుదర్శన్,రెవ ప్రేమ్ కుమార్,రెవ.కిరణ్, రెవ ఆనందం,రెవ సమ్మయ్య,మీడియా ప్రతినిధి రెవ. గట్టుపల్లి తిమోతి,తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి విద్యార్థులే మార్గదర్శకులు

### ప్లాస్టిక్ అవగాహన వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతులు




లోకల్ గైడ్ ఆమనగల్లు: లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్లాస్టిక్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా రంగారెడ్డి జిల్లాతలకొండ పల్లి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం తదితర అంశాలపై విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలను వ్యాసాల రూపంలో వ్యక్తం చేశారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సెక్రటరీ లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి బహుమతులు అందజేసి అభినందించారు. ప్రథమ బహుమతిని పి. వినయ్ కుమార్, ద్వితీయ బహుమతిని నరేష్, తృతీయ బహుమతిని నిఖిత, కావేరి సాధించారు.ఈ సందర్భంగా లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు చురుకైన పాత్ర పోషించాలని, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయాలను వినియోగిస్తూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.విజేతలను లయన్స్ క్లబ్ ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీచరణ్, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, ప్రణీష, ప్రమీల, పద్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట ఖ్యాతిని ఖండంతరాలకు చాటిన ఉదయ్ నాగరాజు కు ఘన సన్మానం

### బ్రిటన్ పార్లమెంట్ హౌస్ ఆఫ్ లార్డ్ప్ కు ఎన్నికైన

### సిద్దిపేట బిడ్డ ను సన్మానించిన మాజీ మంత్రి హరీష్ రావ్




సిద్దిపేట, ఆగస్టు 12(లోకల్ గైడ్):సిద్దిపేట విపంచి కళానిలయంలో బ్రిటన్ పార్లమెంట్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఎన్నికైన సిద్దిపేట బిడ్డ ఉదయ్ నాగరాజుకు ఘనంగా పౌర సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరై ఉదయ్ నాగరాజును శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఉదయ్ నాగరాజు తన ప్రతిభ, పట్టుదలతో సిద్దిపేట ఖ్యాతిని ఖండాంతరాలకు చాటారని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి బ్రిటన్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి వ్యక్తిగా ఉదయ్ నాగరాజు నిలవడం గర్వకారణమన్నారు. 47 ఏళ్ల వయసులోనే బ్రిటన్ చట్టసభకు చేరుకోవడం ఆయన ప్రతిభకు నిదర్శనమన్నారు.చిన్న పల్లెటూరిలో పుట్టి బ్రిటన్ పార్లమెంట్‌కు ఎన్నికయ్యే స్థాయికి ఎదగడం వెనుక ఉదయ్ నాగరాజు కృషి, పట్టుదల ఎంతో ఉందన్నారు. కలలు కనడమే కాకుండా వాటిని సాకారం చేసుకోవడానికి కష్టపడాలని, ఉదయ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఉదయ్ నాగరాజుతో తనకు రెండున్నర దశాబ్దాలుగా అనుబంధం ఉందని హరీశ్ రావు గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో లండన్‌లో ఉంటూనే ఉదయ్ నాగరాజు మాతృభూమి కోసం ఉద్యమానికి మద్దతు తెలిపారని తెలిపారు.ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా ఒదిగి ఉండే ఆయన తత్వం అందరికీ ఆదర్శమన్నారు. విదేశాల్లో ఉంటున్నప్పటికీ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కుటుంబంతో కొనసాగించడం అభినందనీయమన్నారు.ఉదయ్ నాగరాజును సన్మానించడం సిద్దిపేట ప్రజలకే కాకుండా తెలంగాణ, యావత్ భారతదేశానికి గర్వకారణమని హరీశ్ రావు అన్నారు. భవిష్యత్తులో బ్రిటన్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

## అమ్మవారి ఒడిబియ్యం ప్రసాదం పంపిణీ.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఒడిబియ్యం మహా ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం రాజేంద్ర నగర్ లోని ఈదమ్మ దేవాలయంలో జరిగింది. ముందుగా బిజెపి నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఒడి బియ్యం ప్రసాదం భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి గోషామహల్, గోల్కొండ అసెంబ్లీ ఇన్చార్జ్ వై శ్రీధర్., అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు గుడిసె యాదయ్య, పంబల్ల రాజు, బాబు, తదితరులు పాల్గొన్నారు.'

## తాళ్లగూడలో ఐమాక్స్ లైట్లతో కొత్త వెలుగు

### మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

### సొంత నిధులతో తాళ్లగూడలో ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు

### హర్షం వ్యక్తం చేస్తున్న వివిధ గ్రామాల ప్రజలు





కొత్తూరు ఆగస్టు 12 (లోకల్ గ్రైడ్)తాళ్లగూడలో ఐమాక్స్ లైట్లతో కొత్త వెలుగులు వచ్చాయని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు. నందిగామ మండలంలోని తాళ్లగూడ గ్రామంలో ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాత్రి విధులు ముగించుకొని ఇళ్లకు వెళ్లే రైతులు,కార్మికులు, వ్యాపారులు అత్యవసర పనుల కోసం బయటకు వచ్చే ప్రజలకు కూడా ఈ లైటింగ్ ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన అన్నారు. ఐమాక్స్ లైట్స్ కేవలం విద్యుత్ దీపాలు మాత్రమే కాకుండా.. రాత్రి వేళల్లో ప్రజలకు భద్రతకు ప్రతికగా నిలుస్తాయని గ్రామస్తులు అన్నారు.ఈ కార్యక్రమంలో తాళ్ల గూడ సర్పంచ్ గోవింద్ గౌడ్, మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి, మల్లాపూర్ తాండ సర్పంచ్ మీనాక్షి దశరథ్ నాయక్, మాజీ సర్పంచులు కాట్నా రాజు,రవి నాయక్, ఉపసర్పంచ్ లక్ష్మయ్య, రాములు గౌడ్,వార్డు సభ్యులు ప్రవీణ్ గౌడ్,శ్రీశైలం, పవన్,అనూష విక్రాంత్, పరిచారి,నాగేష్ రాణి,బి సత్తయ్య,ఏ యాదయ్య, రాజేందర్,మల్లేష్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,యాదయ్య,నరసింహ, రవి,కుమార్,ప్రవీణ్,శ్రీకాంత్, వెంకటేష్ గౌడ్,జయేందర్ రెడ్డి,దామోదర్ రెడ్డి పాపిరెడ్డి, రాజేష్,చిత్ర రాజు,లింగం గౌడ్, రాజు గౌడ్,బోకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ మందుతో పత్తి పంట నష్టం..

### రైతుకు రూ.4 లక్షల నష్టం

### కలుపు మందు వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలి -- ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల రవీందర్



లోకల్ గైడ్ -- ఆమనగల్లు, ఆగస్టు 12:ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సంకటోని పల్లి గ్రామానికి చెందిన రైతు వసంత రవి పత్తి పంట నష్టపోయిన విషయం తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాళ్ల రవీందర్ రైతు పొలాన్ని సందర్శించి పరామర్శించారు.వసంత రవి తన సొంత భూమిలో రెండు ఎకరాలు, కౌలుకు తీసుకున్న మూడు ఎకరాలు కలిపి మొత్తం ఐదు ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ఆయన పొలం పక్కనే మరో రైతు ఒక ఎకరంలో జొన్న పంట సాగు చేస్తున్నాడు. జొన్న పంటలో కలుపు నివారణ కోసం సదరు రైతు డ్రోన్ ద్వారా కలుపు మందును పిచికారీ చేసినట్లు తెలిపారు.అయితే మందు పిచికారీ చేసే సమయంలో అజాగ్రత్తగా వ్యవహరించడంతో గాలికి మందు పత్తి పొలంలోకి చేరి, దాదాపు నాలుగు ఎకరాల పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నట్లు రైతు వాపోయారు. దీంతో సుమారు రూ.4 లక్షల మేర నష్టం వాటిల్లిందని తెలిపారు.ఈ సందర్భంగా తాళ్ల రవీందర్ మాట్లాడుతూ.. పంటలకు నష్టం కలిగించే నిషేధిత కలుపు మందుల విక్రయాలు, వినియోగంపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత మందులను విక్రయించే ఎరువుల దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైతే వారి అనుమతులను రద్దు చేయాలని కోరారు.రైతుల పంటలకు నష్టం కలిగించే విధంగా నిషేధిత మందులను విక్రయించే వారిపైనా, నిర్లక్ష్యంగా వాటిని వినియోగించే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. ఎవరైనా నిషేధిత కలుపు మందులను విక్రయించినా, వినియోగించినా తీవ్ర చర్యలు తప్పవని తాళ్ల రవీందర్ స్పష్టం చేశారు.పంట నష్టపోయిన రైతుకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## కేజీబీవీ, రెసిడెన్షియల్ స్కూళ్లను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 12 : ఎడపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ మైనార్టీ బాలికల విద్యాలయాన్ని, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్/జూనియర్ కళాశాలలను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం సందర్శించారు. పాఠశాలల పరిసరాలను, కిచెన్, స్టోర్ రూమ్, తరగతి గదులను పరిశీలించారు. కేజీబీవీ పరిసరాలు పిచ్చి మొక్కలతో నిండి అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే పరిసరాలను శుభ్రం చేయించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని అదేశించారు . సువిశాలమైన ఖాళీ స్థలం అందుబాటులో ఉన్నందున అన్ని వసతులతోకూడిన క్రీడా మైదానంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు . మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసి, మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, పాఠశాలల ప్రవేశ మార్గంలో ప్రధాన ద్వారం వద్ద అందరికీ కనిపించేలా మెనూ బోర్డును ప్రదర్శించాలని నిర్వాహకులను ఆదేశించారు. కేజీబీవీ లో బాలికల సంఖ్య తక్కువగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, ఇతర విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించే విషయమై సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడతానని అన్నారు. పాఠశాలలో కొనసాగుతున్న ప్రహరీ గోడ నిర్మాణం పనుల నాణ్యతను పరిశీలించారు. ఆర్.ఓ వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, జిల్లా వ్యాప్తంగా గల అన్ని కేజీబీవీలలో ఆర్.ఓ ప్లాంట్లు, సోలార్ హీటర్లు వినియోగంలోకి తెచ్చేందుకు మరమ్మత్తులు చేయించాలని అధికారులను ఆదేశించారు. రెసిడెన్షియల్ కళాశాల ఆవరణలో వరి ధాన్యం, ఇతర కూరగాయలను సాగు చేస్తుండడాన్ని గమనించిన కలెక్టర్ నిర్వాహకులను అభినందించారు. బాలికల ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం పదవ తరగతి క్లాస్ రూమ్ లను ను సందర్శించి, విద్యార్థినులకు ఆంగ్లం సబ్జెక్ట్ లో పాఠాలు బోధించారు. పలు ప్రశ్నలు వేస్తూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన బహుమతులను అందించారు. చక్కగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని విద్యార్థినులకు ప్రేరణ కల్పించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ దత్తాత్రి, ఎంఈఓ గాలప్ప, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ దీపిక, రెసిడెన్షియల్ స్కూల్ సహాయ ప్రిన్సిపాల్ సురేఖ తదితరులు ఉన్నారు.

## రెండు వేర్వేరు దొంగతనం కేసుల్లో నిందితులకు మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.దొంగతనాలకు పాల్పడే నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని, నేరాలకు పాల్పడిన వారికి శిక్ష పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపడుతున్నామని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, తెలిపారు.కనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ట్రాక్టర్ల బ్యాటరీల దొంగతనం, బైక్ దొంగతనం కేసుల్లో నిందితులకు నల్గొండలోని అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మూడేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు ఎస్పీ తెలిపారు.కనగల్ పోలీస్ స్టేషన్ క్రైం నంబర్ 118/2024 సెక్షన్ 303(2) కింద నిందితులు సముద్రాల కృష్ణ, షేక్ టిప్పు సుల్తాన్ కు సుల్తాన్ కు న్యాయస్థానం మూడేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 7 రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.అదేవిధంగా కనగల్ పోలీస్ స్టేషన్ క్రైం నంబర్ 115/2025, జజ .955/2025 కేసులో దీచీూ సెక్షన్ 305(ఎ) కింద నిందితుడు సముద్రాల కృష్ణకు మూడేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 7 రోజుల సాధారణ జైలు శిక్ష విధించబడింది. ఈ కేసులో మరో నిందితుడు షేక్ టిప్పు సుల్తాన్‌ను న్యాయస్థానం నిర్దోషిగా ప్రకటించింది.ఈ రెండు కేసుల్లో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి కనగల్ ఎస్ఐ పి. విష్ణుమూర్తి, ప్రస్తుత ఎస్ఐ కె. రాజీవ్ రెడ్డి, ఏపీపీ ఎన్. కృష్ణయ్య, హెచ్‌సీ పి. నరేందర్, పీసీలు వై. నాగేశ్, ఎన్. మల్లికార్జున్‌లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.నేరాల దర్యాప్తులో నాణ్యతను మరింత పెంచుతూ, నిందితులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా పనిచేయాలని ఎస్పీ శరత్ చంద్ర పవర్ సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ దొంగతనాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ, దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు కూడా తమ విలువైన వస్తువుల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## వృద్ధురాలు అదృశ్యం



లోకల్ గైడ్ మియాపూర్ : మతి స్థిమితం లేని వృద్ధురాలు అదృశ్యమైన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మక్తా మహబూబ్‌పేట్ లో నివసించే పి. యాదమ్మ (55) గత 15 రోజులుగా కనిపించకుండా ఎక్కడో వెళ్ళింది. ఆమెకు కొంత మానశికస్థితి సరిగా కఉండదనీ కుటుంబ సభ్యులు తెలిపారు. ఎవరికైనా ఈమె గురించి సమాచారం తెలిసినట్లయితే దయచేసి వెంటనే o91 89783 54896 సమాచారం అందించాలని కోరారు.

## పేకాట స్థావరంపై మెరుపు దాడులు.

### - నిందితుల నుంచి రూ.82,770 భారీ నగదు స్వాధీనం.

- టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా.

- కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన.



లోకల్ గైడ్/ తాండూర్: గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా మాట్లాడుతూ...జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు, తాండూర్ మండలం నారాయణపూర్ గ్రామ శివారులోపేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు, ఘటన స్థలానికి చేరుకొని 8 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అంతేకాకుండా వారి నుంచి రూ.82,770 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. స్వాధీనం చేసుకున్న నగదుతో పాటు అదుపులోకి తీసుకున్న వ్యక్తులను తదుపరి విచారణ మరియు చట్టపరమైన చర్యల నిమిత్తం కరణ్ కోట్ పోలీసులకు అప్పగించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిషేధించిన పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆసరా పెన్షన్ల పెంపు కోసం 14న కొడంగల్‌లో భారీ ధర్నా.

### - హామీలు అమలు చేయాలి.. లేకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమం: గిద్దె రాజేష్.



లోకల్ గైడ్/బంట్వారం:ఆసరా పెన్షన్లను పెంచడంతో పాటు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 14న కొడంగల్‌లో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ తెలిపారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు సహా సుమారు 10 వేల మంది తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వంపై ప్రజా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని గిద్దె రాజేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు, జిల్లా అధ్యక్షుడు పసుల చంద్రయ్య, జిల్లా ఇన్‌చార్జి పోతురాజు సుధీర్, కడియ నరేష్, ఊరడి హన్మంత్, లక్ష్మి, భాగ్యమ్మ, సుక్కయ్య, లక్ష్మయ్య, రాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



# ప్రజా ఉద్యమాల విప్లవ యోధుడు సీతారాం ఏచూరి

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర ఆధ్వర్యంలో ఘన నివాళిమార్క్సిజాన్ని భారతీయ పరిస్థితులకు అన్వయించి పోరాటాలకు దిశానిర్దేశం చేసిన మహానేత



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 12 : భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు మార్క్సిజాన్ని అన్వయిస్తూ అనేక ప్రజా ఉద్యమాలకు రూపకల్పన చేసిన నిజమైన విప్లవకారుడు సీతారాం ఏచూరి అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సీపీఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం నుంచి సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగిన సీతారాం ఏచూరి జీవితం నిరంతర అధ్యయనం, ప్రజా పోరాటం, సామాజిక న్యాయం కోసం అంకితమైన మహోన్నత ప్రస్థానమని కొనియాడారు. పేదలు, కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల హక్కుల కోసం ఆయన నిరంతరం పోరాడారని పేర్కొన్నారు. ప్రస్తుత దేశ రాజకీయ పరిస్థితుల్లో రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థలు, ప్రజల హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధానాలకు వ్యతిరేకంగా, మతోన్మాదం--నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచి విస్తృత పోరాటాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. సీతారాం ఏచూరి వంటి సిద్ధాంతవేత్త, ప్రజా ఉద్యమ నాయకుడు లేకపోవడం భారత ప్రజానీకానికి తీరని లోటని అన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం నిరంతర ప్రజా పోరాటాలను కొనసాగించడమే ఏచూరికి అందించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు తలారి దేవప్రకాష్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మక్కా సీతారాములు, ప్రజానాట్యమండలి నాయకులు కరకపల్లి రాయమల్లు, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆధర్ల వినయ్‌కుమార్, సీఐటీయూ నాయకులు ఆరెల్లి శ్రీరాములు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సంపత్, సైదులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# లార్డ్ ఉదయ్ నాగరాజు తెలంగాణకు గర్వకారణం



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,బ్రిటన్ పార్లమెంటులో హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా నియమితులైన లార్డ్ ఉదయ్ కుమార్ నాగరాజు తెలంగాణకు గర్వకారణమని మాజీ ఎంపీ బోయనపల్లి వినోద్ కుమార్ అన్నారు. హనుమకొండ రాంనగర్ లోని నిత్య బ్యాంకెట్ హాల్ నందు తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై వారికి మెమొశీటో అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా శనిగరం గ్రామానికి చెందిన లార్డ్ ఉదయ్ కుమార్ నాగరాజు కి వరంగల్ తో విడదీయరాని అనుభవం ఉందని, ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం హన్మకొండలోని నక్కలగుట్టలో జరిగిందనీ,అనంతరం హైదరాబాద్, ఢిల్లీ తదితర ప్రాంతాల్లో విద్యాభ్యాసం కొనసాగించి, రాంటెక్ ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ (కంప్యూటర్ సైన్స్) పూర్తి చేశారనీ,ఉన్నత విద్యను లండన్‌లోని ఆక్స్ఫర్డ్ బ్రూక్స్ యూనివర్సిటీలో అభ్యసించారనీ, కేవలం 47 సంవత్సరాల వయస్సులోనే, తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్, రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారిలో హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు నియమితులైన తొలి వ్యక్తిగా ఆయన సాధించిన ఘనత తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా తొ పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాంత ప్రజలకు గర్వకారణంఅన్నారు. తెలంగాణ నేల నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి, బ్రిటన్ పార్లమెంటులో విశిష్ట స్థానాన్ని అలంకరించిన లార్డ్ ఉదయ్ కుమార్ నాగరాజు ని సత్కరించడం ఎంతో గౌరవం అని,తెలంగాణ ప్రాంతానికి గర్వకారణం అన్నారు. ఉదయ్ ఏఐ లో నిష్ణాతులు, సాంకేతికత ద్వారా ప్రజలకు చేసిన సేవకు సరైన గుర్తింపు దక్కిందని,ఉదయ్ తెలంగాణ విద్యార్థులకు, ఉద్యోగులకు, ప్రజలకు ఏఐ సాంకేతికతను మరింత చేరువ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేశపతి శ్రీనివాస్, వద్దిరాజు వెంకటేశ్వర్లు, గణేష్, మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీష్ బాబు,మార్తినేని ధర్మారావు, నన్నపునేని నరేందర్, ధ్యాసం వినయ్ భాస్కర్, లింగంపల్లి కిషన్ రావు, వాసుదేవ రెడ్డి, ఏనుగుల రాకేష్ రెడ్డి, తో పాటు బంధువులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై రెండు నెలల పాటు అవగాహన కార్యక్రమం



నిజామాబాదు జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగష్టు 12: జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని ఎయిడ్స్ విభాగం ఆధ్వర్యంలో రెండు నెలల పాటు జరిగే అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భుజంగరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని కలిగి ఉండాలిఅని అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ గారి ఛాంబర్ లో ఎయిడ్స్ పై ఐఐఈసీ( తీవ్రతరమైన విజ్ఞాన సమాచారం- అవగాహన) కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ బి. రాజశ్రీ తో పాటు తమ ప్రమాదకర పరిస్థితిని తెలుసుకునే క్యూఆర్ కోడ్ పోస్టర్ ను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశానుసారం హెచ్ఐవి ఎయిడ్స్ నివారణలో భాగంగా... ఈ విస్తృత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఎటువంటి వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమం రెండు నెలల పాటు కొనసాగుతుందని అన్నారు. అలాగే డి ఎం హెచ్ వో డా.రాజశ్రీ మాట్లాడుతూ ఈ కార్యక్రమము రెండు నెలల పాటు జిల్లాలో కొనసాగుతుందని అన్నారు. ఇందులో భాగంగా 200 కళాశాలల, పాఠశాలల విద్యార్థులకు , అలాగే ఎంపిక చేసిన 200 గ్రామాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమం పై జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుంది. యువత అవగాహన కొరకు బైక్ ర్యాలీని కూడా ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డా. దేవి నాగేశ్వరి టిబి నియంత్రణ అధికారి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సికందర్ నాయక్ ,ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ వెంకన్న, డాక్టర్ సుప్రియ,హెల్త్ ఎడ్యుకేటర్ గన్ పూర్ వెంకటేష్ , డి పి ఎం సుధాకర్, సి పి వో మొహిజ్ అహమ్మద్ ,సి ఎస్ వో నవీన్, స్నేహ సొసైటీ సిద్దయ్య, డిపిఓ విశాల, హెచ్ఈఓ గోవర్ధన్, నాగరాజు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ,వివిధ స్వచ్ఛంద సంస్థలు స్నేహ సొసైటీ, వర్డు, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, వై ఆర్ జి నుండి సిబ్బంది పాల్గొన్నారు.

# వందేమాతరం స్ఫూర్తితో ఆమనగల్లులో ఘనంగా యువ సమ్మేళనం

దేశభక్తి, జాతీయ భావనతో యువత ముందుకు సాగాలి

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ సమాజ సేవలో భాగస్వాములు కావాలి




లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 12:వందేమాతరం 150 సంవత్సరాల స్ఫూర్తితో పాటు రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆమనగల్లు ఖండ ఆధ్వర్యంలో యువ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆమనగల్లులోని వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి యువత, విద్యార్థులు, స్వయంసేవకులు, పట్టణ ప్రజలు, భారతీయ జనతా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. వందేమాతరం స్ఫూర్తి ప్రతి భారతీయుడిలో దేశభక్తిని, జాతీయ భావనను మరింతగా పెంపొందిస్తుందని అన్నారు. దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువత క్రమశిక్షణ, సేవాభావం, ఐక్యత, దేశభక్తి వంటి విలువలను అలవర్చుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, జాతీయ విలువలను పరిరక్షిస్తూ సమాజ సేవలో యువత ముందుండాలని వక్తలు సూచించారు. యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడం, దేశం పట్ల గౌరవం, సేవా భావాన్ని బలోపేతం చేయడం ఇటువంటి యువ సమ్మేళనాల ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. వందేమాతరం 150 సంవత్సరాల స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలోకి తీసుకెళ్లడంతో పాటు, దేశాభివృద్ధిలో యువతను భాగస్వాములను చేయాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా "భారతమాతాకీ జై", "వందేమాతరం" నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమం దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఉత్సాహభరితంగా కొనసాగింది.



# సీజనల్ వ్యాధులపై అవగాహనకు షార్ట్‌ఫిల్మ్ ఆవిష్కరణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 12: ఈ వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన "మన ఆరోగ్యం - మన చేతుల్లోనే" అనే షార్ట్‌ఫిల్మ్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. రాజశ్రీ బుధవారం ఆవిష్కరించారు. గోవిందపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మానస ఆధ్వర్యంలో, ఉపాధ్యాయుడు కోకిల నాగరాజు రచించి, రూపొందించిన ఈ షార్ట్‌ఫిల్మ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రాజశ్రీ మాట్లాడుతూ.. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే సీజనల్ వ్యాధులు, వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించేందుకు ఈ షార్ట్‌ఫిల్మ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. షార్ట్‌ఫిల్మ్ ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందుతుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం షార్ట్‌ఫిల్మ్‌లో నటించిన విద్యార్థినులు, ఆశా కార్యకర్తలు, వైద్యాధికారి డాక్టర్ మానస, రచయిత, ఉపాధ్యాయుడు కోకిల నాగరాజు లను సన్మానించారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా గ్రంథపాలకుల దినోత్సవం



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం నాలెడ్జ్ మేనేజ్ మెంట్ సెంటర్ లో జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం బుధవారం ఎంతో ఘనంగా జరిగింది. దేశంలో గ్రంథాలయ శాస్త్ర పితామహుడైన డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని భారతదేశంలో ఆగస్టు 12న జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ చిత్ర పటానికి విశ్వ విద్యాలయ డీన్ ఆఫ్ పీ జీ స్టడీస్ డాక్టర్ కే బీ ఈశ్వరి,విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం.యాకాద్రి, విశ్వవిద్యాలయం గ్రంథ పాలకులు డాక్టర్ రవి కుమార్ లు పుష్పాంజలి ఘటించారు. దేశంలో గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధి కి అయన చేసిన సేవలని కొనియాడారు. విద్యార్థులు,అధ్యాపకుల జీవితాల్లో గ్రంథాలయాలు పోషించే కీలక పాత్ర పై వివరించారు. ఈ కార్యక్రమం లో జాయింట్ రిజిస్ట్రార్ శివాజీ,నాలెడ్జ్ మేనేజ్ మెంట్ సెంటర్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# 7గురి పై ఎస్సి ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు.నవాబుపేట ఎస్సై నరేందర్

లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 12జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేందర్ తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలు, కొల్లూరు గ్రామానికి చెందిన దొమ్మరి బాలయ్య తన వ్యవసాయ పొలంలో పంట వేసుకోవడానికి వెళుతుండగా, అదే గ్రామానికి చెందిన గోపాల్ గౌడ్ అతని కొడుకులు ప్రశాంత్ గౌడ్, నందీశ్వర్ గౌడ్, భార్య అనిత నలుగురు కలిసి దొమ్మరి బాలయ్యను తన వ్యవసాయ పొలంలో పంట వేసుకోవడానికి ట్రాక్టర్ తీసుకొని వెళుతున్న సమయంలో, అతనిని పోనివ్వకుండా నక్ష బాటను తవ్వి కంప చెట్లు వేసి పొలంలో పంట వేసుకోవడానికి ఇబ్బందులు పెడుతున్నారని, అడ్డగించి బూతు మాటలతో తిడుతున్నారని ఫిర్యాదు చేశాడని తెలిపారు. గత కొన్ని రోజులుగా ఎన్నో రకాలుగా పంటలకు ఆటంకం కలిగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. తన పొలం పనులకు జరిగే నష్టం పొలానికి పోకుండా దారి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ, బాలయ్యకు జరిగిన నష్టానికి, బెదిరింపులకు, దాడి చేయడానికి కుట్రలు సంబంధించి సమగ్ర వివరాలు సేకరించి సంబంధించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సీతారాం ఏచూరి చిరస్మరణీయులు.

జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సదస్సు




రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వాసులు కమ్యూనిస్టులేనని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం నాయకులు విక్రమ్ అన్నారు. సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజేంద్రనగర్ డివిజన్ కేంద్రంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సదస్సు కాటేదాన్ లోని సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు రామ్ మోహన్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు మాత్రమే అని అన్నారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం1946 నుంచి 1951 వరకు జరిగిందని అప్పటికి బిజెపి పార్టీ పుట్టలేదని అన్నారు భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని మూడువేల మంది ఎర్రజెండా నాయకులు అమరులై 4వేల గ్రామాలకు విముక్తి కలిగించాలని పది లక్షల ఎకరాల భూములు పేదలకు పంచారని అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో ఏమాత్రం సంబంధంలేని ఆర్ఎస్ఎస్ బిజెపి నాయకులు చరిత్రను వక్రీకరించి ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందువులు జరిపిన పోరాటంగా వక్రీకరిస్తున్నారని అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కులాలకు మతాలకు అతీతంగా షేక్ బందగి దొడ్డి కొమురయ్య చాకలి ఐలమ్మ పుచ్చలపల్లి సుందరయ్య లాంటి కమ్యూనిస్టు నాయకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్, మండల కమిటీ సభ్యులు. చుక్క మోహన్ .కాలె రాజు బచ్చులకూర స్వామి. బి వెంకటయ్య..సిపిఎం పార్టీల శంషాబాద్ మండల కన్వీనర్ మల్లేష్. మండల కమిటీ సభ్యులు వెంకటేష్. స్వప్న, పార్టీ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# మినీ టీ-వర్క్స్ కేంద్రం ఏర్పాటుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో తయారీ, ఆవిష్కరణలపై ఆసక్తి పెంపొందించాలి

మధిర పరిసరాల్లో 20 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి విద్యార్థులకు శిక్షణ అందించాలి

విద్యార్థులకు ఫీల్డ్ విజిట్లు, ప్రాక్టికల్ శిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

మినీ టీ-వర్క్స్ కేంద్రం ఏర్పాటుపై అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్






ఖమ్మం, ఆగస్టు -12: లోకల్ గైడ్:మధిరలో మినీ టీ-వర్క్స్ కేంద్ర ఏర్పాటుకు అవసరమైన అన్ని అంశాలను పరిశీలించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, టీ-వర్క్స్ సీఈఓ తనికెళ్ల జోగిందర్ లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మధిరలో మినీ టీ-వర్క్స్ కేంద్రం ఏర్పాటుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ టీ-హబ్ స్టార్టప్‌లకు ఇంక్యుబేటర్‌గా పనిచేస్తూ ఉత్పత్తి రూపకల్పన, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ వంటి అంశాల్లో సహకారం అందిస్తుందని, అదే విధంగా టీ-వర్క్స్ ఒక ఆలోచనను వాస్తవ ఉత్పత్తిగా మార్చేందుకు అవసరమైన తయారీ, సాంకేతిక సహకారం అందించే సంస్థగా పనిచేస్తుందని అన్నారు. విద్యార్థుల్లో తయారీ రంగంపై ఆసక్తిని పెంపొందించే కార్యక్రమాలను పక్కా ప్రణాళికతో అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు కేవలం తరగతి గదుల్లో శిక్షణ ఇవ్వకుండా, తయారీ యూనిట్లు, వర్క్‌షాప్‌లను సందర్శించేలా ఫీల్డ్ విజిట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. అవసరమైన పోర్టబుల్ టూల్స్, యంత్రాలను పాఠశాలలకు తీసుకెళ్లి వాటి వినియోగం, పనితీరును విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించాలని సూచించారు. మినీ టీ-వర్క్స్ కేంద్రం ఏర్పాటుకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను నోడల్ అధికారిగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మధిరలో టీ-వర్క్స్ కోసం గుర్తించిన స్థలానికి సమీపంలోని 20 ప్రభుత్వ పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే గుర్తించాలని సూచించారు. 8, 9వ తరగతి విద్యార్థులకు టీ-వర్క్స్ ఆధ్వర్యంలో శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ హాస్టళ్లలో విద్యార్థుల సాధారణ వసతి, విద్యా కార్యక్రమాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. హాస్టళ్లలో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఐటీఐ, డిప్లొమా, ఇంజినీరింగ్ విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో భాగంగా స్వయంగా ప్రాజెక్టులను రూపొందించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. ఇప్పటికే తయారైన ప్రాజెక్టులను కొనుగోలు చేసి సమర్పించే విధానానికి బదులుగా, విద్యార్థులు స్వయంగా ఆలోచించి ప్రాజెక్టులను రూపొందించేలా ప్రాక్టికల్ శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులకు ప్రాజెక్టు తయారీపై అవగాహన కల్పించేందుకు టీ-వర్క్స్ ఆధ్వర్యంలో అవసరమైన వర్క్‌షాప్‌లను నిర్వహించాలని సూచించారు. ఆలోచనను గుర్తించడం నుంచి ప్రాజెక్టు రూపకల్పన, తయారీ, పరీక్ష వరకు విద్యార్థులు స్వయంగా పాల్గొనేలా శిక్షణ అందించాలని కలెక్టర్ ఆదేశించారు. మినీ టీ-వర్క్స్ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన స్థలం, పాఠశాలల ఎంపిక, విద్యార్థుల భాగస్వామ్యం, సీఎస్ఆర్, పరిశ్రమల సహకారం, తదితర అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. కేంద్రం ఏర్పాటు అనంతరం కూడా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని అన్నారు. టీ-వర్క్స్ సీఈఓ తనికెళ్ల జోగిందర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టీ-వర్క్స్ కార్యకలాపాలు, లక్ష్యాలు, స్టార్టప్‌లు, విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ, తదితర అంశాలను వివరించారు. దేశవ్యాప్తంగా వివిధ స్టార్టప్‌లు టీ-వర్క్స్ సేవలను వినియోగించుకుంటున్నాయని తెలిపారు. ఇటీవల స్కైరూట్ సంస్థ చేపట్టిన రాకెట్ ప్రయోగంలో ఉపగ్రహానికి సంబంధించిన కొన్ని భాగాల తయారీలో టీ-వర్క్స్ సహకారం అందించిందని వివరించారు. టీ-వర్క్స్ తరహా సంస్థలను ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేసేందుకు సహకరిస్తున్నామని, నాగాలాండ్, కేరళ, తదితర ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలకు సహకారం అందించినట్లు తెలిపారు. మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ వరల్డ్ అనే లక్ష్యంతో టీ-వర్క్స్ పనిచేస్తోందని చెప్పారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, తయారీ నైపుణ్యాలను పెంపొందించేందుకు డ్రీమ్, స్టార్ట్, రైజ్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు టీ-వర్క్స్ సీఈఓ తెలిపారు. ఇందులో భాగంగా మైండ్‌సెట్ ఆఫ్ మేకర్ కార్యక్రమాలను నిర్వహిస్తూ పాఠశాల విద్యార్థులతో నిరంతరం పరస్పర చర్చలు చేపట్టి, వారిలో తయారీ రంగంపై ఆసక్తిని పెంపొందిస్తున్నా మని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని తొలుత మంథనిలో ప్రారంభించినట్లు వివరించారు. మధిరలో మినీ టీ-వర్క్స్ కేంద్రం ఏర్పాటుకు సుమారు 1,500 నుంచి 2,000 చదరపు అడుగుల స్థలం అవసరమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేసేందుకు జిల్లా విద్యాశాఖ సహకారం, కేంద్రానికి సమీపంలోని కనీసం 20 ప్రభుత్వ పాఠశాలలకు చేరువయ్యే అవకాశం అవసరమని చెప్పారు. జిల్లా యంత్రాంగం సహకారంతో పాటు సీఎస్ఆర్ సంస్థలు, పరిశ్రమల భాగస్వామ్యంతో కేంద్రాన్ని నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో టీ-వర్క్స్ మేనేజర్ డి.రాకేష్, టీ-వర్క్స్ ప్రతినిధులు జె. రేవంత్ నాయక్, జి. వంశీ, జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవి బాబు, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి, జిల్లా యువజన అధికారి సునీల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి/డీడీ సోషల్ వెల్ఫేర్ జి. జ్యోతి, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ఎం. ఫిరంగి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, సంబంధిత శాఖల అధికారులు, ఏటీసీ ప్రిన్సిపాల్ ఖమ్మం, ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్, మధిర మున్సిపల్ కమీషనర్, ఈడీఎం, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశానుసారం గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారం.

ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ జోగు లక్ష్మమ్మ వెంకటరమణ.



లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 12 జడ్చర్ల మండల పరిధిలోని చర్లపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా లో వోల్టేజ్ సమస్యతో సతమతమవుతున్న చెర్లపల్లి గ్రామ ప్రజల ఇబ్బందులను, సర్పంచ్ జోగు లక్ష్మమ్మ వెంకటరమణ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం తో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే 25 కేవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను గ్రామానికి మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామంలోని విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించవలసిందిగా విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో ఏఈ వీరన్న, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, లైన్మెన్ రాఘవేందర్ దగ్గరుండి 25 కెవి ట్రాన్స్ఫార్మర్లను బిగించడం జరిగింది. ఈ సందర్భంగా చర్లపల్లి సర్పంచ్ జోగు లక్ష్మమ్మ వెంకటరమణ, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోగు లక్ష్మమ్మ వెంకటరమణ, డిప్యూటీ సర్పంచ్ పావని అనిల్ కుమార్, వార్డు మెంబర్ తిరుపతి, వెంకటరమణ, శేఖర్, గోవర్ధన్, మరియు నందు కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై కమిషనర్ ఆకస్మిక తనిఖీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 12: పారిశుద్ధ్య నిర్వహణపై మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. న్యూ మీర్జాల్‌గూడ, వేణా పానీ నగర్, యాదవ్‌నగర్ ప్రాంతాల్లో బుధవారం పర్యటించిన ఆయన రహదారులు, చెత్త నిర్వహణ, ఆక్రమణలు, పచ్చదనం తదితర అంశాలను పరిశీలించారు. రోడ్లపై గుంతలను పూడ్చి బీటీ ప్యాచ్‌వర్క్ చేపట్టాలని, ఆక్రమణలు, అడ్డంకులను తొలగించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలతోపాటు పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని సూచించారు. శాట్ ఆటోల ద్వారా ఇంటింటికీ చెత్త సేకరణను మరింత పటిష్ఠం చేయాలన్నారు. మ్యాన్‌హోళ్ల ఎత్తు పెంపు, రహదారి అంచుల మెరుగుదల, ఖాళీ స్థలాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ ఆదేశించారు. ప్లాంటర్ బాక్సుల నిర్వహణను మెరుగుపరచాలని సూచించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించాలని స్పష్టం చేశారు.

## దేశ అభివృద్ధిలో యువతే కీలకం.
## - దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే

- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి యువత ముందుకు రావాలి.
- తిరంగా అభియాన్ కమిటి పిలుపు.
- మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ.




లోకల్ గైడ్/తాండూర్: దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని తిరంగా అభియాన్ కమిటీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. బుదవారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, పెద్దేముల్ మండల కేంద్రంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భారత్ మాతాకీ జై, వందేమాతరం అనే నినాదంతో ముందుకెళ్తూ దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పలువురు మాట్లాడుతూ.. యువత తమ శక్తి, సామర్థ్యాలను దేశ ప్రగతికి వినియోగించాలని సూచించారు. విద్య, సాంకేతికత, సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కాగా డ్రగ్స్ వద్దు--జీవితం ముద్దు" అనే నినాదంతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ గ్రామ ఉప సర్పంచ్ డివై ప్రసాద్, బిజెపి అధ్యక్షుడు వీరేశం, జై బీమ్ అధ్యక్షుడు బాలరాజ్, సందీప్, యాదయ్య గౌడ్, పరిపూర్ణ చారి, కిరణ్, అశోక్ ,మండలంలోని వివిధ గ్రామాల యువత, విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి.
## - తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్.

- కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం



లోకల్ గైడ్/తాండూర్:కట్ట మైసమ్మ కృపతో తాండూర్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వర్త్య విట్టల్ నాయక్ ఆకాంక్షించారు. బుధవారం అమావాస్య సందర్భంగా తాండూర్ ఆదర్శనగర్ (పాత కుంట) కట్ట మైసమ్మ ఆలయంలో ఆలంపల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విట్టల్ నాయక్ మాట్లాడుతూ... ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి, పాడిపంటలు వృద్ధి చెందాలని, అందుకు కట్ట మైసమ్మ అమ్మవారి కృపా కటాక్షాలు తాండూర్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని.. అమ్మవారి దీవెనలు మెండుగా ఉండాలని మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ కనకదుర్గమ్మ మహంకాళి అమ్మవారికి మహా నైవేద్యం

హైదరాబాద్ కలెక్టరేట్‌లో వైభవంగా బోనాల వేడుకలు.. పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

హైదరాబాద్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఘన ఏర్పాట్లు

పెద్ద సంఖ్యలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు.. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం



కుత్బుల్లాపూర్ ఆగస్టు 12 (లోకల్ గైడ్ ప్రతినిధి)లకిడీకాపూల్‌లోని కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ మహంకాళి అమ్మవారి సన్నిధిలో మహా నైవేద్యం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ ప్రియాంక అల స్వయంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా నైవేద్యం సమర్పించారు. ఆషాఢ మాస బోనాల పర్వదినాలను



పురస్కరించుకుని కలెక్టరేట్ ప్రాంగణంలోని అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధికారులు, ఉద్యోగులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సంప్రదాయబద్ధంగా అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి, ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అమ్మవారి కృపతో జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ.. శ్రీ కనకదుర్గమ్మ మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో హైదరాబాద్ జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంసుభిక్షంగాఉండాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. కలెక్టరేట్‌లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సమష్టిగా భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ ఐకమత్యంతో ఇటువంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ద్వారా సంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు పరస్పర సోదరభావాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చని తెలిపారు. హైదరాబాద్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో మహా నైవేద్యానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని పూలతో అలంకరించడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు. అధికారులు, ఉద్యోగులు కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తెలంగాణ తహసీల్దార్ల సంఘం, ట్రెజరీ అండ్ అకౌంట్స్ విభాగానికి చెందిన ట్రెజా యూనియన్, పాత వీఆర్వోల సంఘం, క్లాస్-4 ఉద్యోగుల సంఘం తదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. రెవెన్యూ శాఖకు చెందిన వివిధ స్థాయిల అధికారులు, సిబ్బంది కూడా పెద్ద సంఖ్యలో హాజరై మహా నైవేద్య కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉన్నతాధికారుల హాజరుకార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కదిరవన్ పళని, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ కె. నారాయణ, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జి. జితేందర్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలనా అధికారి జి. వెంకట్రామ్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే హైదరాబాద్ జిల్లా పరిధిలోని డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ శాఖకు చెందిన ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా నైవేద్యం సమర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. యూనియన్ కార్యవర్గం ప్రత్యేక చొరవమహా నైవేద్య కార్యక్రమం విజయవంతం కావడంలో హైదరాబాద్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు కీలకంగా వ్యవహరించారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ. రమేష్, జాయింట్ సెక్రటరీ బాల తులసీరామ్, ట్రెజరర్ కె. శివకుమార్, ఆర్గనైజర్ దశరథ్‌తో పాటు కార్యవర్గ సభ్యులు ,కమిటీ సభ్యులు రాకేష్, బాలకిషోర్, రుమలత్, విజయ్ కుమార్, ఎస్. దీపిక, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. మహా నైవేద్యం.. అనంతరం అన్నప్రసాద వితరణఅమ్మవారికి సమర్పించిన మహా నైవేద్యం కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అమ్మవారికి సమర్పించిన మహా నైవేద్యాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించిన అనంతరం అందరూ అన్నప్రసాదాన్ని తీసుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ.. కలెక్టరేట్ ప్రాంగణంలోని అమ్మవారి ఆలయంలో ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో బోనాలు, మహా నైవేద్య కార్యక్రమం చక్కగా నిర్వహించిన హైదరాబాద్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణకుఅభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఈ మహానైవేద్యకార్యక్రమంఆనవాయితీగాకొనసాగుతోందని తెలిపారు. ఉద్యోగులందరూ ఒకే కుటుంబంలా కలిసి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సంప్రదాయాలు, ఆధ్యాత్మికతకు ప్రతీకగా బోనాలుతెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందని నిర్వాహకులు రామకృష్ణ పేర్కొన్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించడంద్వారాప్రజలంతాసుఖశాంతులతో,ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కలెక్టరేట్‌లో పనిచేసే వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు సమష్టిగా పాల్గొనడంతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. అమ్మవారిఆలయంభక్తులతోకిక్కిరిసిపోయింది. పూజల అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని, ప్రసాదాలు స్వీకరించారు. ప్రజల సంక్షేమమే ఆకాంక్షఅమ్మవారి కృపాకటాక్షాలతో హైదరాబాద్ జిల్లా ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అధికారులు, ఉద్యోగులు, రామకృష్ణ ఆకాంక్షించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజల జీవితాల్లో ఆనందం, అభివృద్ధి వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. మొత్తంగా హైదరాబాద్ కలెక్టరేట్‌లో జరిగిన శ్రీ కనకదుర్గమ్మ మహంకాళి అమ్మవారి మహా నైవేద్య కార్యక్రమం భక్తి,సంప్రదాయం, ఉద్యోగుల సమష్టి భాగస్వామ్యానికి ప్రతీకగా నిలిచింది. వైభవంగా నిర్వహించిన పూజలు, మహా నైవేద్యం, అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణతో కార్యక్రమం ఆధ్యాత్మికశోభనుసంతరించుకుంది. ఈసందర్భంగానిర్వాహకులు హైదరాబాద జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ మహా నైవేద్య కార్యక్రమం అత్యంత వైభవితంగా జరపటానికి హాల్ డిపార్ట్మెంట్స్ ఆల్ యూనియన్ సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు మరింత పెరగాలి.

### విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం.

### క్షేత్రస్థాయి పర్యవేక్షణను నిరంతరం కొనసాగించాలి -- అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి



సంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ):జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని మరింత పెంచడంతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదలకు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ శ్రీమతి డాక్టర్ కిరణ్మయి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి, స్టేట్ టాస్ డైరెక్టర్ లింగయ్య ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు వివిధ విద్యా అంశాలపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాల విద్యాధికారులు (ఎం ఈ ఓ ), కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పీ లు, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా విద్యాశాఖ కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, పాఠశాలల పనితీరు, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాల మెరుగుదల, క్షేత్రస్థాయి పర్యవేక్షణ తదితర అంశాలపై అదనపు కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ప్రతి మండలంలోని పరిస్థితులను సంబంధిత ఎం ఈ ఓ లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత గొప్పదని పేర్కొన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతాయుతమైన పౌరసత్వ భావనను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు మరింత పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన విద్యార్థి పాఠశాలలో చేరేలా తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్య, మౌలిక వసతులు, వివిధ ప్రభుత్వ సదుపాయాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల నమోదు పెంపుతో పాటు వారు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడం, విద్యా ప్రమాణాలను పెంపొందించడం ప్రతి ఉపాధ్యాయుడి ప్రధాన బాధ్యతగా భావించాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాఠశాలల స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. స్టేట్ టాస్ డైరెక్టర్ శ్రీ లింగయ్య మాట్లాడుతూ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎం ఈ ఓ లు క్షేత్రస్థాయిలో పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించాలని సూచించారు. పాఠశాలల్లో వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిరంతరం కొనసాగినప్పుడే విద్యాశాఖ కార్యక్రమాల అమలులో ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల పనితీరును మెరుగుపరిచేందుకు ఎం ఈ ఓ లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పీ లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల నమోదు, హాజరు, అభ్యసన ఫలితాలు తదితర అంశాలపై నిరంతరం దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు సమావేశంలో సమీక్షించిన అంశాలు, శాఖాపరంగా చేపడుతున్న కార్యక్రమాలు, మండలాల వారీగా విద్యా పరిస్థితులను వివరించారు. అనంతరం అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పీ లకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు, అన్ని మండలాల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పీ లు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో మూడు జిల్లాలకు అన్యాయం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆందోళన

మంత్రి శ్రీధర్ బాబును కలిసి విజ్ఞప్తి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్,ఆగస్టు 12: తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవల విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్‌లో మేడ్చల్--మల్కాజిగిరి, యాదాద్రి--భువనగిరి, హైదరాబాద్ జిల్లాలకు ఖాళీలు కేటాయించకపోవడంపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అంశంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు జూలై 29న 7,112 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇందులో మేడ్చల్--మల్కాజిగిరి, యాదాద్రి--భువనగిరి, హైదరాబాద్ జిల్లాలను మినహాయించడంపై ఎమ్మెల్యే అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మూడు జిల్లాల్లో అర్హత కలిగిన నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో ఉన్నారని, పోలీస్ ఉద్యోగాల కోసం చాలాకాలంగా సన్నద్ధమవుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ నియామక ప్రక్రియలో ఆయా జిల్లాలను మినహాయించడం వల్ల స్థానిక యువతకు సమాన అవకాశాలు దక్కకుండా పోతాయని, వారిలో నిరాశ నెలకొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మేడ్చల్--మల్కాజిగిరి, యాదాద్రి--భువనగిరి, హైదరాబాద్ జిల్లాలకు ప్రస్తుత నియామకాల్లోనే ఖాళీలు చేర్చేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే ఈ మూడు జిల్లాలకు ప్రత్యేకంగా త్వరితగతిన మరో నోటిఫికేషన్ విడుదల చేయాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, మహేష్ గౌడ్, జెట్ట కిషోర్, ధర్మారెడ్డి శ్రవణ్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాండూర్‌లో 52.8 కిలోల గంజాయి పట్టివేత.
## - ముగ్గురు వ్యక్తుల అరెస్ట్, రిమాండ్ కు తరలింపు.

- నిందితుల నుంచి రూ.13.20 లక్షల విలువైన గంజాయి స్వాధీనం.
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ శాఖ అధికారులు.



లోకల్ గైడ్ /తాండూర్: ఒరిస్సా నుంచి ఎండు గంజాయి రవాణా చేస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు,తాండూర్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం రాత్రి తనిఖీలు నిర్వహించి నిందితులనుంచి 52.8 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వికారాబాద్ ఎక్సైజ్ డిఈపిఓ అధికారి శ్రీనివాస్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం తాండూర్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అంతేకాకుండావారి వద్ద నుంచి నాలుగు ట్రావెలింగ్ బ్యాగులు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టం చేశారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ. 13.20 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. ఒడిశాలోని గంజాం జిల్లా నుంచి గంజాయిని తాండూర్‌కు తరలించి విక్రయించేందుకు తీసుకువచ్చినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. సమాచారం ఉంటే 8712658754 నంబర్‌కు తెలియజేయాలని, సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు, డివిజన్ అధికారులు తదితరులు ఉన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## ఆలయ భూముల రక్షణకై నిరాహార దీక్ష
## సమస్య పరిష్కరించే వరకు దీక్ష విరమించేది లేదు

-- మహా రుద్ర సేన వ్యవస్థాపకులు కొండా చరణ్, ఆలయ కమిటీ



చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలంలోని సాయిబాబా గుడి పక్కన సర్వే నంబర్ 117లో ఉన్న శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయానికి సంబంధించిన ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ మహా రుద్ర సేన వ్యవస్థాపకులు కొండా చరణ్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా కొందరు వ్యక్తులు ఆలయ భూమిని ఆక్రమించి అక్రమంగా ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారని ఆరోపించారు. ఈ విషయంపై గత రెండేళ్లుగా రెవెన్యూ అధికారులకు, ప్రస్తుత తహసీల్దార్‌కు అనేకసార్లు వినతిపత్రాలు అందజేసినా ఇప్పటివరకు ఆక్రమణదారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. 50 సార్లకు పైగా వినతిపత్రాలు ఇచ్చినా నోటీసులు జారీ చేస్తామని, నివేదిక తయారు చేస్తామని చెప్పడం తప్ప సమస్యను పరిష్కరించలేదని ఆరోపించారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఆక్రమణదారులు అక్కడే నివాసం కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఆలయ భూములకు రక్షణ కల్పించడంలో రెవెన్యూ వ్యవస్థ విఫలమైందని మండిపడ్డారు. ఈ వైఖరి హిందూ సమాజ మనోభావాలను దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ భూముల పరిరక్షణ కోసం చేపట్టిన నిరాహార దీక్షకు మండల ప్రజలు, హిందూ సమాజం, వివిధ దేవాలయాల కమిటీలు మద్దతు ఇవ్వాలని కొండా చరణ్ కోరారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు దీక్షను విరమించేది లేదని స్పష్టం చేశారు. ఆలయ భూములను రక్షించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దీక్ష శిబిరానికి శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. అలాగే చర్ల మండల యువజన నాయకులు, ప్రముఖ న్యాయవాది పరిటాల సంతోష్, లోక్ రక్షక్ పార్టీ నాయకులు కొండా ప్రమోద్, మహిళా రక్షక్ సంఘ్ జిల్లా అధ్యక్షురాలు చిట్టిమల్ల సుజాత, మైనారిటీ రక్షక్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.కె. భాష తదితరులు మద్దతు తెలిపారు.

## దేశ భవిష్యత్ కు యువతే పునాది
## ఆర్ ఎస్ ఎస్ జిల్లా ప్రముఖ్ రాజశేఖర్




నారాయణ పేట ఆగస్టు 12 : దేశ భవిష్యత్ కు యు వత నే పునాది అని ఆర్ ఎస్ ఎస్ జిల్లా ప్రముఖ్ రాజశేఖర్ అన్నారు, బుధవారం మక్తల్ మున్సి పాలిటీ కేంద్రంలోని వెంకటే శ్వర పంక్షన్ హాల్ లో ఆర్ఎస్ఎస్ మక్తల్ ఖండ “యువ సమ్మేళనం నిర్వహించారు, ఈ సమ్మేళనానికి ముఖ్య వక్తగా పాల్గొన్న రాజశేఖర్ మాట్లాడుతూ భవ్య భారత నిర్మాణం లో యువత భాగ స్వామ్యం కావాలని పిలు పు నిచ్చారు,ఈ కార్యక్ర మానికి యువత, ప్రజలు అధిక్య సంఖ్యలో హాజర య్యారు, మక్తల్ ఖండ నుండి మొత్తం 80 గ్రామా లు ఉండగా 64 గ్రామాలవిద్యార్థులు,ఇతర యువకులు పెద్ద ఎత్తున హాజరైయ్యారు,అనంతరం బీజేపీ రాష్ట్ర నాయకులు బి కొండయ్య, ముఖ్య వక్త రాజశేఖర్ ను శాలువా తో సన్మానించారు,

## పేట లో ఎర్ర సత్యం కు ఘన నివాళి



నారాయణపేట ఆగస్టు 12:దివంగత మాజీ ఎమ్మెల్యే ముదిరాజ్ జాతి రత్నం ఎర్ర సత్యం కు నారాయణ పేటలో ఆయన చిత్ర పటా నికి బుధవారం వర్ధంతి సందర్భంగా ముదిరాజ్ సంఘంనాయకులు,అభిమానులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడు తూ ఎర్ర సత్యం బడుగు బలహీన వర్గ ప్రజలకు అందించిన సేవాలు చిర స్మరణీయమని చిన్న పెద్ద బేధం లేకుండా పేదలకోసం ఓ నాయాకుడిగా కాకుండా ఓ సేవకునిలా రేయింబ వళ్ళు ఎనలేని సేవాలు అందించిన మహోన్నత నాయకుడని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కాకర్ల భీమయ్య జిల్లా మత్యస్య కారుల సంఘం చేర్మెన్ కాంత్ కుమార్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్య క్షులు సరాఫ్ నాగరాజ్ అన్నారు. అనంతరం కాకర్ల భీమయ్య ముదిరాజ్ ఆధ్వ ర్యంలో పేదలకు పండ్లు పంపిణి చేశారు ఈకార్య క్రమంలోముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య మార్కెట్ వైస్ చెర్మన్ కొనంగేరి హన్మంతు కౌన్స్ లర్ ఆపిరెడ్డి పల్లి రాము, మాజీ డిసిసిబి చేర్మెన్ చింత వెంకటయ్య, బిజెపి పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్, కాంగ్రెస్ అధి కార ప్రతి నిధి సంతోష్ కుమార్ ,టిడిపి నాయకు లు ఓం ప్రకాష్ ముదిరాజ్ ఆర్టిఎ మెంబర్ పోషల్ రాజేష్, సంజీవ్ ప్రకాష్ వెంకట్రాములు,పాండు, అశోక్ ,మారుతి, సిరి తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి డీఎస్పీ లింగయ్య




నారాయణపేట ఆగస్టు 12:నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టిసారించాలని నారాయణపేట డీఎస్పీ. ఎన్.లింగయ్య పోలీసు అధికారులకు సూచించారు.నారాయణపేటి మక్తల్, కోస్గి సర్కిల్ పరిధిలోని పోలీసులకు డీఎస్పీ కార్యా లయంలో నేర సమీక్షా సమావేశాన్ని డీఎస్పీ నల్లపు లింగయ్య నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లాలో నేరాల నియం త్రణపై ప్రత్యేక దృష్టి సారిం చాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించాలని అధికా రులకు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై సమగ్రంగా సమీక్ష నిర్వ హించిన డీఎస్పీ, గ్రేవ్ మరియు నాన్-గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిపై సీఐ లు, ఎస్సైలను అడిగి తెలు సుకున్నారు. దర్యాప్తు సమయంలో అనుసరిం చాల్సిన విధానాలు, సేకరిం చాల్సిన ఆధారాలు, కేసు దర్యాప్తులో పాటించాల్సిన ప్రామాణిక విధానాల గురిం చి అధికారులకు వివరంగా మార్గనిర్దేశనం చేశారు.ప్రతి కేసులో నాణ్యమైన దర్యా ప్తు ఉండాలని, ముందస్తు కార్యాచరణ ప్రణాళిక ప్రకారం కేసులను ఛేదించా లని సూచించారు. కేసుల్లో శిక్షల శాతం పెంచేందుకు పటిష్టమైన సాక్ష్యాధారాలు సేకరించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. కేసు నమోదు నుండి చార్జ్‌షీట్ దాఖలు వరకు ప్రతి దశను కూలంకషంగా పరిశీలించి పారదర్శకతతో దర్యాప్తు జరపాలని ఆదే శించారు.అక్రమ ఇసుక రవాణా,గంజాయి, గుట్కా, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దాడులు నిర్వహించి వాటి ని పూర్తిగా నిర్మూలించేం దుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఫోక్సో, ఎస్సీ/ఎస్టీ చట్టం కింద నమోదయ్యే కేసులు, ఇతర గ్రేవ్ కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి 60 రోజుల్లో పు చార్జ్‌షీట్ దాఖలు చేయాలని స్పష్టం చేశారు.ప్రతి పోలీసు అధికారి స్టేష న్ నిర్వహణతో పాటు పూర్తి స్థాయి దర్యాప్తు నైపు ణ్యాలు కలిగి ఉండాలని, కేసుల వివరాలను ప్రతిరో జు ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీ కరించాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులను ప్రత్యేక దృష్టితో పరిశీలించి త్వరితగతిన ఛేదించాలని ఆదేశించారు.సైబర్ నేరా లు, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియో గం వల్ల కలిగే దుష్పరిణా మాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్య క్రమాలను మరింత విస్తృతంగానిర్వహించాలని సూచించారు. మన గ్రామం, మన పోలీసు కార్యక్రమం లో పోలీసు వాల్ ఏర్పాటు చేయని గ్రామాలలో త్వరగా ఏర్పాటు చేయాల ని తెలిపారు. రాబోయే గణే ష్ పండుగ సందర్భంగా ముందస్తు చర్యలు తీసుకో వాలని తెలిపారు.ఈ సమా వేశంలో సీఐలు రామ్లాల్, సైదులు ఎస్ఐ లు అశోక్ బాబు, రాజు, నవీద్, రమేష్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యత కోసమే కాంగ్రెస్ సద్భావన యాత్ర.
## డిసీసీ అధ్యక్షులు కె. ప్రశాంత్ రెడ్డి.



నారాయణపేట ఆగస్టు 12:మత సామరస్యం, సామాజిక ఐక్యతే రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర లక్ష్యమని నారాయ ణపేట డిసీసీ అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నా రు.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి బస్సు యాత్ర కర్ణాట క రాష్ట్రం రాయచూర్ నుంచి కృష్ణా బ్రిడ్జి మీదుగా తెలంగాణలోకి ప్రవేశించిన సందర్భంగా బుధవారం ఉదయం పది గంటలకు నారాయణపేట జిల్లా కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వ ర్యంలో కృష్ణ బ్రిడ్జి టై రోడ్ వద్ద ఘన స్వాగతం పలి కారు. అనంతరం మాగనూ రు,మక్తల్, ఉట్కూర్ మీదు గా నారాయణపేట జిల్లా కేంద్రంనికి చేరుకుంది. అంబెడ్కర్, చిట్టెం.నర్సిరెడ్డి విగ్రహాలకు పూల మాలల తో నివాళులు అర్పించిన అనంతరం అక్కడి నుంచి జులాపూర్ బార్డర్ వరకు యాత్ర కొనసాగింది.ఈ సందర్భంగా డీసీసీ అధ్య క్షులు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూరాజీవ్ గాంధీ దేశంలో మత సామ రస్యం, జాతీయ సమైక్యత, సామాజిక న్యాయం, సౌభ్రా తృత్వం కోసం కృషి చేసిన మహా నాయకుడు న్నారు.వారి శయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ సద్భావన జ్యోతి బస్సు యాత్ర ప్రధాన లక్ష్యంమ ని,మతం, కులం,ప్రాంతం పేరుతో ప్రజల మధ్య విభే దాలు సృష్టించే ప్రయత్నాల ను తిప్పికొట్టి,ప్రతి ఒక్కరూ సోదరభావంతో కలిసి జీవించాలనే సందేశాన్ని ఈ యాత్ర ద్వారా ప్రజలకు తెలియచేస్తున్నామన్నారు.దేశ అభివృద్ధికి శాంతి, సామరస్యం,ఐక్యత ఎంతో అవసరం.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల హక్కు లు,రాజ్యాంగ విలువలు, లౌకికవాదం, సామాజిక సమానత్వం కోసం నిలబ డుతుందన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీ ఆధునిక భారతదేశ స్వప్నా న్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ సద్భావన జ్యోతి యాత్ర కన్వీనర్ దోరై వేలు స్వామి,యాత్ర ప్రధాన కార్యదర్శి సుజేంద్ర శెట్టి,మార్కెట్ చైర్మన్ శివా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. సలీం,అధికార ప్రతినిధి సంతోష్, మండల,పట్టణ అధ్యక్షులు కోట్ల. రవీందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, అనంద్,కౌన్సిలర్ రవితేజ, ఆర్టివో బోర్డ్ డైరెక్టర్ పోషల్ రాజేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల. మధుసూదన్ రెడ్డి, సీని యర్ నాయకులు ఎండి గౌస్,మనోహర్ గౌడ్, జొన్నల జయంత్ రెడ్డి, బోయశరణప్ప,యండి.ఖాజా,బాల్ రెడ్డి,మహిమూద్ ఖురేషి,పల్ల అనిల్,మాజీద్, రవికుమార్ గౌడ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు విస్తృత
## అవగాహన కల్పించాలి: డీఎంహెచ్‌వో ధనరాజ్



సిద్దిపేట, ఆగస్టు 13(లోకల్ గైడ్): నారాయణరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సీహెచ్. ధనరాజ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలోని వివిధ రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించి, వాటిని సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం రాఘవాపూర్ సబ్‌సెంటర్‌ను సందర్శించిన డీఎంహెచ్‌వో అక్కడ నిర్వహిస్తున్న సార్వత్రిక టీకాల కార్యక్రమం (ఖ్యూా) సెషన్‌ను పరిశీలించారు. టీకాల కార్యక్రమాన్ని నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్‌వైజర్ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో మాట్లాడిన డీఎంహెచ్‌వో కాలానుగుణ వ్యాధుల నివారణ, నియంత్రణపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు.కాలానుగుణ వ్యాధుల వ్యాప్తిని అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని డా. ధనరాజ్ అన్నారు. ఆరోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేస్తూ ప్రజలకు నిరంతరం ఆరోగ్య సందేశాలను చేరవేయాలని సూచించారు.

## చర్ల మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి
## జిల్లా కలెక్టర్ అంకిత్‌కు పీ డీ ఎస్ యూ - పీవైఎల్ వినతి పత్రం



చర్ల : లోకల్ గైడ్ :ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్‌కు వినతిపత్రం సమర్పించారు. చర్ల మండల పర్యటనకు వచ్చిన కలెక్టర్‌ను కలిసి విద్యార్థుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా పీవైఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ.. చర్ల మండలంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో అనేక మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ విద్య కోసం భద్రాచలం, కొత్తగూడెం, ఖమ్మం వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చర్లలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పలుమార్లు మంత్రులు, కలెక్టర్ల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక చొరవ తీసుకుని చర్ల మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు పై చదువులు కొనసాగించేలా ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ అంకిత్ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొంది ముయ్యన్న, సంతపూర్ సురేష్, ప్రసాద్, శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములకు హద్దులు
## ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి: కలెక్టర్ హైమావతి



సిద్దిపేట, ఆగస్టు 12(లోకల్ గైడ్): ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తహసీల్దార్లను ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలకు సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించి, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.బుధవారం రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 265లో ఉన్న 6 ఎకరాలు, రాయపోల్ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 729లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ స్థలాలను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్‌తో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రభుత్వ భూముల రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో భూముల పరిస్థితిని నిర్ధారించాలని తెలిపారు. ప్రభుత్వ భూమి ఎంత ఉంది, ఎంత మేర ఆక్రమణకు గురైందనే పూర్తి సమాచారాన్ని సేకరించాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ భూములకు పకడ్బందీగా సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ వేయాలని సూచించారు. ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా వ్యవహరించాలని తహసీల్దార్లను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు, అలాగే తహసీల్దార్, పోలీస్ తదితర ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించి త్వరలో నిర్మాణాలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ చంద్రకళ, తహసీల్దార్ కృష్ణమోహన్, సర్వే, రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన హోంగార్డుకు ఘన సన్మానం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.నల్గొండ జిల్లా పోలీస్ శాఖ హోమ్ గార్డ్స్ విభాగంలో 19 సంవత్సరాల పాటు అంకితభావంతో, క్రమశిక్షణతో సేవలందించి, దేవరకొండ సబ్‌జైలులో విధులు నిర్వహిస్తూ నేడు పదవీ విరమణ పొందిన హోమ్ గార్డ్ పోలుదాసు మహాలక్ష్మిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో 19 సంవత్సరాల పాటు అంకితభావంతో, క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేస్తున్న పోలుదాసు మహాలక్ష్మికి అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో ఆమె కనబరిచిన క్రమశిక్షణ, అంకితభావం, సేవా నిబద్ధత అభినందనీయమని పేర్కొన్నారు.హోమ్ గార్డ్‌గా విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు అందించిన సేవలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, ఆరోగ్యంగా, ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. శాఖ తరఫున ఆమెకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. కళ్యాణ్ రాజ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ వెలుగులు

8,977 కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్లు.. అర్హత ఉన్న కేంద్రాలన్నింటికీ 100 శాతం విద్యుదీకరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్,ఆగస్టు 12: మహిళలు, చిన్నారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల విద్యుదీకరణను తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ౖ+ూౖణజూ) పూర్తి చేసింది. సంస్థ పరిధిలో విద్యుత్ సౌకర్యం లేని 9,234 అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించగా.. 257 కేంద్రాలు అవసరం లేనివి, విలీనమైనవి, ఉనికిలో లేనివి లేదా గుర్తించలేనివిగా తేలాయి. మిగిలిన 8,977 అర్హత కలిగిన కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసి 100 శాతం విద్యుదీకరణ సాధించినట్లు సంస్థ వెల్లడించింది.డీఏ--జీజీయూఏ పథకం కింద చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రెండు దశల్లో పూర్తి చేశారు. తొలి దశలో గుర్తించిన 7,297 కేంద్రాల్లో 7,073 కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి జూలైలో పనులు పూర్తి చేశారు. రెండో దశలో 1,937 కేంద్రాల్లో 1,904 కేంద్రాలకు కనెక్షన్లు అందించి ఈ నెల 10న పనులు ముగించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో, మహిళా--శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మార్గదర్శకత్వంలో కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు.కేంద్రాల నిర్వహణ మెరుగవుతుందిఅంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి రావడంతో చిన్నారులకు మెరుగైన అభ్యసన వాతావరణం, గర్భిణులు, బాలింతలకు అందించే సేవల్లో సౌలభ్యం కలగనుందని ౖ+ూౖణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ తెలిపారు. విద్యుత్ సౌకర్యం వల్ల కేంద్రాల్లో మౌలిక వసతులు, ఆరోగ్య--పోషకాహార సేవలు, సిబ్బంది పనితీరు మెరుగుపడతాయని పేర్కొన్నారు.నిర్దేశిత గడువులో విద్యుదీకరణ పూర్తి చేసేందుకు కృషి చేసిన చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు, ఏఈలు, లైన్ సిబ్బంది, ఇతర ఉద్యోగులను సీఎండీ అభినందించారు. మహిళలు, చిన్నారుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు నాణ్యమైన విద్యుత్ మౌలిక వసతులతో ౖ+ూౖణజూ నిరంతరం సహకరిస్తుందని ఆయన తెలిపారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## విద్యార్థులతో కలిసి అసంపూర్తి భవనం వద్ద యువత నిరసన

తేగడ హైస్కూల్‌లో అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్



చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల పరిధిలోని తేగడ ప్రభుత్వ హైస్కూల్‌లో అసంపూర్తిగా నిలిచిపోయిన అదనపు తరగతి గదుల భవనం వద్ద బుధవారం విద్యార్థులతో కలిసి స్థానిక యువత నిరసన చేపట్టింది. తరగతి గదుల కొరత కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే భవన నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు 2020--21 ఆర్థిక సంవత్సరంలో ఎఫ్ఎఫ్‌సీ నిధుల నుంచి రూ.16 లక్షలు మంజూరు చేసి అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని ప్రారంభించినప్పటికీ, భవనం పైన విద్యుత్ లైన్ ఉండటంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయని గ్రామస్తులు తెలిపారు. నిర్మాణానికి ముందు స్థలాన్ని, విద్యుత్ లైన్ల పరిస్థితిని సరిగా పరిశీలించకుండా పనులు ప్రారంభించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపించారు. పాఠశాల ఆవరణలో తగినంత స్థలం ఉన్నప్పటికీ సరైన ప్రణాళిక లేకపోవడంతో ప్రజాధనం వృథా అవుతోందని యువత ఆవేదన వ్యక్తం చేసింది. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా యువ నాయకుడు పెద్దిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యువ న్యాయవాది పరిటాల సంతోష్ మాట్లాడుతూ అసంపూర్తిగా నిలిచిపోయిన భవనంపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థులతో పాటు శ్రీను, రాజు, పెద్దిరెడ్డి, నిరంజన్, నవీన్, పరిటాల సంతోష్, మద్ది లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షీ టీమ్స్ అవగాహన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 12: మహిళలు, బాలల భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మల్కాజిగిరి షీ టీమ్స్ ఆధ్వర్యంలో మౌలాలి జెడ్పీహెచ్ఎస్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, బాలలపై నేరాలు, సైబర్ నేరాలు, లోన్ యాప్‌ల మోసాలు, యాంటీ ర్యాగింగ్, బాల్య వివాహాలు, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, టి-సేఫ్ తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112, వాట్సాప్ ద్వారా 8712662111 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ మృతి

### వైద్యుల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి

### బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి: చంటి ప్రభు



లోకల్ గైడ్/ సంగారెడ్డి:సంగారెడ్డి జిల్లా, చౌటకూర్ మండలం బద్రిగూడెం గ్రామానికి చెందిన గర్భిణీ అనిత సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరిన అనంతరం మృతి చెందడం తీవ్ర విషాదకరమని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చంటి ప్రభు డిమాండ్ చేశారు. అనిత మూడు రోజుల క్రితం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చేరినట్లు, అయితే ఆసుపత్రిలో ఉన్న సమయంలో తగిన వైద్య సేవలు అందలేదని కుటుంబ సభ్యులు, బద్రిగూడెం గ్రామ యువకులు మరియు గ్రామస్తులు ఆరోపించారు. ఈ విషయాన్ని వారు చంటి ప్రభు గారి దృష్టికి తీసుకురావడంతో, సమాచారం అందిన వెంటనే ఆయన సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా డ్యూటీ వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది వ్యవహరించిన తీరుపై బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలిసి ఘటనకు సంబంధించిన విషయాలను వివరించి, బాధిత కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సూపరింటెండెంట్ నుంచి తగిన స్పందన రాకపోవడంతో ఆసుపత్రి వెలుపల గ్రామస్తులు, యువకులు మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ అసెంబ్లీ లీగల్ సెల్ కన్వీనర్ కలాలి వినోద్ కుమార్ గౌడ్, బచ్చుకూడం ప్రవీణ్, మాణిక్యంతో పాటు చౌటకూర్ మండలానికి చెందిన యువకులు, బద్రిగూడెం గ్రామస్తులు మరియు పలువురు బీజేపీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ఘటనపై స్పందిస్తూ చంటి ప్రభు మాట్లాడుతూ, వైద్య నిర్లక్ష్యం జరిగిందనే ఆరోపణలపై ప్రభుత్వం వెంటనే నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి తగిన పరిహారం మరియు న్యాయం అందించాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో, ఆందోల్ నియోజకవర్గానికి చెందిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారి సొంత నియోజకవర్గంలోని ఒక దళిత మహిళ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన ఘటనపై ప్రభుత్వం మరియు మంత్రి వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని చంటి ప్రభు అన్నారు. తన సొంత నియోజకవర్గంలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటే, రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల్లో సామాన్య ప్రజలకు అందుతున్న వైద్య సేవల పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రభుత్వం ఆలోచించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు మెరుగుపరచడంలో ప్రభుత్వం విఫలమైతే, పేద మరియు మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహించి వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రాజీనామా చేయాలని చంటి ప్రభు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## పేటలో లయన్స్ క్లబ్ 'అన్నదానం'




నారాయణపేట, ఆగస్టు 12 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నారా యణపేట పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తా లో 43 వ రోజు బాటసా రులకు లయన్స్ క్లబ్ అధ్య క్షులు రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కొనసాగిం ది..ఈ సంద ర్భంగా పట్ట ణానికి వివిధ పనుల కోసం వచ్చిన వారికి,పేదలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలి పారు. ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజల నుంచి విశే ష స్పందన లభించింద న్నారు..ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ మోహన్ కుమార్ కోనా, సభ్యులు లయన్ కన్నా జగదీష్ ,సచిన్ మంగళగి పాల్గొని కార్య క్రమాన్ని విజయ వంతం చేశారు.

## సామాజిక బాధ్యత కలిగిన యువతగా ఎదగాలి... సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్



నారాయణపేట ఆగస్టు 12:యువత సామాజిక బాధ్యత కలిగిన వారిగా ఎదగాలని దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అన్నారు.నారాయణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు, నారాయణపేటలోని ద్వారకా హై స్కూల్ లో బుధవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం, విలువైన మాన వ ప్రాణాలను కాపాడేందు కు అవయవాలను దానం చేయడం యొక్క ప్రాము ఖ్యతపై అవగాహన కార్య క్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి విం ధ్య నాయక్ ముఖ్య అతి థిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం ఆగస్టు 12న అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుం టుందన్నారు. సమాజంలో మార్పు తెచ్చే శక్తి కేవలం యువతకే సాధ్యం అని, క్రమశిక్షణ, చదువు, ప్రభు త్వ చట్టాల మీద అవగాహ న ఉండాలి అని తెలిపారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరం గా ఉండాలని కోరారు. రాజ్యాంగ లోని ప్రధాన హక్కులు, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వ ర్యంలో అమలవుతున్న ఉచిత న్యాయ సహాయ పథకాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి యువత కు నేరుగా న్యాయపరమైన అవగాహన కల్పించడానికి న్యాయ సేవా సంస్థలను స్థానిక స్వపరిపాలన సంస్థ లు, పాఠశాలలు, కమ్యూని టీ కేంద్రాలతో, ప్రాథమిక హక్కులు, విధులు కీలకమై న బాలల రక్షణ చట్రాల గురించి యువతకు అవగా హన కల్పించడంపై జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రధానంగా దృష్టి సారిస్తుంది అన్నారు. యువతకు వారి సొంత స్థానిక సమాజాలలో చట్ట పరమైన అవగాహన రాయ బారులుగా శిక్షణ ఇవ్వడం ద్వారా వారిని శక్తివంతం చేస్తుంది, తద్వారా పారద ర్శకత,చురుకైన వివాద పరిష్కార సంస్కృతిని ప్రోత్సహిస్తుందనీ తెలి పారు. పోక్సో చట్టం, 2012 పై లక్షిత సమావేశాలను నిర్వహిస్తుంది , భద్రతా భావనలు, చట్టపరమైన రక్షణ,ఫిర్యాదు చేసే విధా నాలపై అవగాహన ఇచ్చా రు. పోక్సో చట్టం మన యువతకు ఒక రక్షణ కవ చం. కానీ చట్టాలు మాత్రమే నేరాలను ఆపలేవు. వేధిం పులకు వ్యతిరేకంగా గళం విప్పేలా మన పిల్లలకు మనం బోధించాలన్నారు. ప్రతి విద్యార్థి సురక్షితంగా, తమ మాట వింటున్నారని, తమకు రక్షణ ఉందని భావించే సమాజాన్ని మనం నిర్మించాలి ఉపాధ్యాయు లనుఆదేశించారు.అనంతరం జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ కె. జయచంద్ర మోహన్ మాట్లాడుతూ అవయవ కణజాల దాతల యొక్క తీవ్రమైన అవసరం గురించి అవగాహన కల్పిం చారు. అవయవదానం యొక్క ప్రాముఖ్యత గురిం చి వివరించారు."చదువుతో పాటు మానవత్వం కూడా చాలా ముఖ్యం. ఒక వ్యక్తి మరణానంతరం అవయ వదానం చేస్తే 8 మందికి కొత్త జీవితాన్ని ఇచ్చిన వారవుతారన్నారు. చని పోయిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడే గొప్ప అవకాశం ఇది" అని విద్యార్థులకు వివరించారు. అవయవదానంపై ఉన్న మూఢనమ్మకాలను వదిలి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఇతరు లు జీవించడానికి సహా యం చేస్తూ మీరు జీవిం చండి. "రెండవ జీవితాన్ని ఇవ్వడం మీ చేతుల్లోనే ఉంది." ఆదేవిందగా మీ తల్లితండులకు తెలియ జేయాలకి అని ఆజ్ఞాపిం చారు. విద్యార్థులకు ఎలాం టి అనుమానాస్పద కార్య కలాపాలు కనిపిస్తే ప్రతి విద్యార్థితో ఉండవలసిన హెల్ప్‌లైన్ నంబర్లు: 1098 - చైల్డ్ హెల్ప్‌లైన్ (24x7), 181 - మహిళా హెల్ప్‌లైన్, 15100 - ఉచిత న్యాయ సహాయం, 112 - అత్యవ సర సేవ టోల్-ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు ఆదేవిందగా మీ తల్లితండులకు తెలియజే యాలకి అని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్,సీనియర్ అడ్వొకేట్ నందునమాజీ, అలేఖ్య, ప్రిన్సిపల్, రవీందర్ గౌడ్, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నవీన్ కుటుంబానికి కోటి పరిహారం ఇవ్వాలి

అక్రమ వేటగాళ్లపై ఉక్కుపాదం.. అటవీ సిబ్బందికి ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి

ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన నాయకుడు అజ్మీరా వీరన్న డిమాండ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) :లోకల్ గైడ్, ఆగష్టు 12 : విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అధికారి బానోత్ నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన నాయకుడు అజ్మీరా వీరన్న డిమాండ్ చేశారు. నవీన్ కుటుంబానికి కనీసం రూ.కోటి నష్టపరిహారం ప్రకటించడంతో పాటు, ఆయన భార్యకు అర్హత మేరకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. నవీన్ పిల్లలకు రాష్ట్రస్థాయిలో కార్పొరేట్ ప్రమాణాలతో ఉచిత విద్య అందించాలని, కుటుంబానికి జిల్లా కేంద్రంలో విలువైన స్థలాన్ని కేటాయించి, ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ, పునరావాస సదుపాయాలను తక్షణమే కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వన్యప్రాణుల అక్రమ వేటను అడ్డుకునే క్రమంలో అటవీ సిబ్బంది ప్రాణాలను పణంగా పెడుతున్నారని వీరన్న ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో అటవీ సిబ్బంది ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అటవీ సిబ్బంది భద్రతకు శాశ్వత రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అటవీ సిబ్బందికి ప్రత్యేక భద్రతా ప్రోటోకాల్‌ముఖ్యంగా రాత్రివేళ అటవీ ప్రాంతాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక భద్రతా ప్రోటోకాల్ అమలు చేయాలని వీరన్న కోరారు. రక్షణ పరికరాలు, సమాచార వ్యవస్థలు, అవసరమైన బలగాల సహకారం అందించడంతో పాటు ప్రమాదకర ప్రాంతాల్లో ఒంటరిగా విధులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ సిబ్బందికి ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ ఉచ్చులతో వేటకు అడ్డుకట్ట వేయాలివిద్యుత్ తీగలు అమర్చి వన్యప్రాణులను వేటాడుతున్న అక్రమ వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వీరన్న డిమాండ్ చేశారు. వన్యప్రాణి సంరక్షణ చట్టాలను ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేసి, అక్రమ విద్యుత్ ఉచ్చులు, వేట సామగ్రి, ప్రమాదకర పద్ధతులు వినియోగించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైన చోట చట్టపరమైన నిబంధనల మేరకు నిందితుల ఆస్తుల స్వాధీనం వంటి చర్యలు కూడా తీసుకోవాలని కోరారు. వన్యప్రాణులను కాపాడాల్సిన అటవీ అధికారులు, సిబ్బందే ప్రాణాలు కోల్పోతుంటే ప్రభుత్వం ప్రేక్షక పాత్రలో ఉండకూడదని వీరన్న అన్నారు. ఒక నవీన్‌ను కోల్పోయిన తర్వాత మరో కుటుంబం కన్నీరు పెట్టుకునే పరిస్థితి రాకుండా ప్రభుత్వం తక్షణమే విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నవీన్ కుటుంబానికి న్యాయం చేయడం కేవలం పరిహారం చెల్లించడంతో పూర్తికాదని, అటవీ సిబ్బంది భద్రతకు శాశ్వత రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని వీరన్న పేర్కొన్నారు. నవీన్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు, అటవీ సిబ్బంది భద్రతపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు ప్రకటించే వరకు గిరిజన సమాజం నిశ్శబ్దంగా ఉండదని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు, వన్యప్రాణుల అక్రమ వేటకు అడ్డుకట్ట వేసేలా చట్టాలను కఠినంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో

### విద్యనభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలి.

### విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి .



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 12: వనపర్తి పట్టణంలోని బండార్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠశాల యూనిఫార్మ్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన అదనపు కలెక్టర్, విద్యార్థుల విద్యాభ్యాసం, పాఠశాల హాజరు, క్రమశిక్షణ తదితర అంశాలపై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ, పాఠశాలకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా హాజరై ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజన వంటశాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భోజనం తయారు చేసే సమయంలో పరిశుభ్రత, హైజీన్‌తో పాటు నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. వంటశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, సి.ఎం.ఓ ప్రతాప్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి మద్దిలేటి , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య, వార్డ్ కౌన్సిలర్ శిరీష రమేష్ గౌడ్ , ఉపాధ్యాయులు ఎల్ చెన్నమ్మ, పి నరసింహారావు, శుద్ధిష్ట, సుజాత మద్దిలేటి, ధరణి, విద్యార్థులు, తల్లిదండ్రులు వార్డు ప్రజలు స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

ఎస్పీ, అడిషనల్ ఎస్పీలతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్



లోకల్ గైడ్ /సంగారెడ్డి:సంగారెడ్డి జిల్లాలో ఈ నెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగ సభకు పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సీఎం పర్యటన నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి కలెక్టర్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. సీఎం పర్యటన రూట్ మ్యాప్, భద్రతా ఏర్పాట్లు, హెలిప్యాడ్, సభా వేదిక, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుంచి సీఎం ప్రయాణించే మార్గం, సభా వేదిక, ప్రజల రాకపోకలు, వాహనాల పార్కింగ్, రహదారులు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.స్థానిక అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పటిష్టమైన భద్రతా ప్రణాళికను అమలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, సీఎం రూట్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ప్రాంతాల్లో భద్రతా చర్యలను సమన్వయంతో చేపట్టాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డితో కలిసి ప్రతిపాదిత హెలిప్యాడ్, సభా వేదిక, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, రాకపోకల మార్గాలు, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు మెమొరాండం




చర్ల : లోకల్ గైడ్ :ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( యూ ఎస్ పీ సీ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండల తహసీల్దార్‌కు మెమొరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీ ఎస్ యూ టీ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి. మురళీమోహన్, ఏటీఎఫ్ నాయకుడు పి. నాగేశ్వరరావు, టీ ఎస్ యూ టీ ఎఫ్ నాయకులు వి. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిర్ణయం మేరకు ఈ నెల 7న పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపామని, 12, 13 తేదీల్లో మండల కేంద్రాల్లో తహసీల్దార్లకు మెమొరాండాలు అందజేస్తున్నామని తెలిపారు. ఆగష్టు 19న జిల్లా కేంద్రాల్లో ధర్నా, 29న రాష్ట్ర కేంద్రంలో ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిస్తామని, అందుకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఉద్యోగుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 22 నెలల పీఆర్సీని అమలు చేయకుండా జాప్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 37 నెలలు గడిచినా పీఆర్సీ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. వెంటనే పీఆర్సీ నివేదికను తీసుకొచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయడంతో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఈహెచ్ఎస్ అమలులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగులు తమ సమస్యల కోసం పోరాటం చేస్తే ప్రజా సంక్షేమం గుర్తుకు వస్తుందని, ఉపాధ్యాయులు ఉద్యమిస్తే విద్యార్థుల చదువులు గుర్తుకు వస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలన్నీ విద్యారంగం, విద్యార్థుల సమస్యలేనని స్పష్టం చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, జెన్‌జీ యువత ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 27 వేల పాఠశాలలను 4 వేలకు తగ్గిస్తామని ప్రకటించడం వల్ల గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులు 20 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని, వారికి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ నాయకులు పి. నాగేశ్వరరావుతో పాటు టీ ఎస్ యూ టీ ఎఫ్ నాయకులు వి. బాలకృష్ణ, వసంత, పి. రాధ, టి. జలంధర్, సావిత్రి, యడమరాజు, హిమగిరి, ఎస్. బాలకృష్ణ, బి. సర్వేశ్వరరావు, ప్రదీప్, చిట్టిబాబు, రామారావు, పంతులు, జయప్రకాష్, రవి, స్వర్ణలత, ప్రవల్లిక, అమ్మాజి, సమ్మక్క, సావిత్రి, సుజాత, వరలక్ష్మి, కృష్ణయ్య, వీర్రాజు, తాటి నరసింహారావు, జయలక్ష్మి, లక్ష్మీదేవి, పద్మావతి, హరిబాబు, రవికిషోర్ తదితరులు పాల్గొన్నారు. టాప్రా నాయకులు పి. నరసింహారావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.

## యువతే దేశానికి వెన్నెముక..

### చట్టంపై అవగాహనతో మంచి పౌరులుగా ఎదగాలి




సిద్దిపేట, ఆగస్టు 12(లోకల్ గైడ్): తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ మరియు సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్ శ్రీ జి. సుదర్శన్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేటలోని మెరిడియన్ కళాశాల లో అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీ ఎం. రవికుమార్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత దేశానికి వెన్నెముక అని, తమలోని ప్రతిభ, ధైర్యం, క్రమశిక్షణను సద్వినియోగం చేసుకుంటే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు మంచి విలువలు, చట్టాలపై అవగాహన, సమాజం పట్ల బాధ్యతను పెంపొందించుకోవాలని సూచించారు. "మంచి పౌరులుగా ఎదగడం మనందరి బాధ్యత" అని పేర్కొంటూ యువత కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్ రెడ్డి, అడ్వకేట్ ఎన్. నవీన్ కుమార్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ సభ ఏర్పాట్ల పై అధికారులు, ముఖ్య నాయకులతో సమావేశమైన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి



లోకల్ గైడ్/ సంగారెడ్డి :ఈ నెల 15 న సంగారెడ్డి లో సిఎం రేవంత్ రెడ్డి సభ నేపథ్యం లో సంగారెడ్డి పట్టణం లోని ఐబీ గెస్ట్ హౌజ్ లో పోలీస్ అధికారులు, ముఖ్య నాయకులతో జగ్గారెడ్డి, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమావేశం అయ్యారు. సీఎం సభ కు జనసమీకరణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సీఎం ఐఐటీ లోని హెలిప్యాడ్ నుండి బయలుదేరి నేరుగా ఐబీ చౌరస్తా వద్దకు చేరుకుంటారని అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ ల విగ్రహాలను ఆవిష్కరిస్తారు అని తెలిపారు. అనంతరం సీఎం మాట్లాడేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి జిల్లా నుండి వచ్చే లబ్ధిదారులు, కాంగ్రెసు నాయకులు కార్యకర్తల వాహనాల కోసం గంజి మైదాన్, మెడికల్ కాలేజీ లో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే లు, మంత్రుల వాహనాల ను డీఈవో కార్యాలయం లో పార్కింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఒక్క సంగారెడ్డి నియోజకవర్గం నుండి నలభై నుండి యాభై వేలమంది ని సభ కు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు. అధికారులు ఇరవై వేల మంది లబ్ధిదారులను తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. నారాయణ్ ఖేడ్ నుండి ఐదువేలు , ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఇతర ప్రాంతాల నుండి కలుపుకుని మొత్తం లక్షమందిని సభ కు తరలించేలా ప్లాన్ చేస్తున్నట్లు జగ్గారెడ్డి, సంజీవ రెడ్డిలు తెలిపారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులురఘు గౌడ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో దంపతుల ఆత్మహత్య



నిజామాబాద్? జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 12: ఓ యువ దంపతులు తమ విలువైన జీవితాన్ని చలించారు. ఆర్థిక ఇబ్బందులతో ఆ దంపతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ ఘటన నిజామాబాదు నగరంలోని నాల్గో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది.కాగా పోస్ట్ మార్టం అనంతరం బుధవారం అంత్యక్రియలు జరిగాయి. నాల్గో టౌన్? ఎస్?హెచ్?వో తెలిపిన వివరాల ప్రకారం.. ఠాణా పరిధిలో నివాసముండే శేషాల నరేష్, మేఘన దంపతులను కొన్ని నెలలుగా ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నాయి. నరేష్? విద్యుత్?శాఖలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మానసిక ఒత్తిడిలో ఉండడంతో నరేష్ కొన్నాళ్లుగా చికిత్స తీసుకుంటున్నాడు. అయితే అప్పులు పెరిగిపోవడం.. వాటిని తీర్చే మార్గం లేకపోవడంతో మనస్తాపానికి గురై మంగళవారం ఇంట్లోనే మేఘన పురుగుల మందు తాగగా, నరేష్ ఉరి వేసుకున్నాడని ఎస్ హెచ్ వో తెలిపారు. సమాచారం తెలుసుకున్న స్థానికులు వెంటనే వారిద్దరిని ఆస్పత్రికి తరలించగా అప్పటికే వారు మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనకు సంబంధించి పోలీసులకు నరేష్? ఇంట్లో సూసైడ్? నోట్? సైతం లభించింది. ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, డిప్రెషన్ కారణంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు వారు అందులో పేర్కొన్నారు. భార్యాభర్తల మధ్య ఎలాంటి విబేధాలు లేవని ఆర్థిక ఇబ్బందులు మానసిక సమస్యలే వీరి ఆత్మహత్యలకు కారణమని వారి కుటుంబ సభ్యులు బున్ని మోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కబ్జాల కోరల్లో కుంటలు.. చెరువులు..వాగులు.. వంకలు!

### కనుమరుగవుతున్న చారిత్రక ప్రభుత్వ ఆస్తులు.. రక్షణ ఎక్కడ?

### కబ్జాదారుల చెర నుంచి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని కాపాడాలి: ప్రజల డిమాండ్

ప్రత్యేక కథనం : సీనియర్ జర్నలిస్టు -కందుకూరి యాదగిరి -- 9640282050



లోకల్ గైడ్.:తెలంగాణలో ఒకప్పుడు గ్రామీణ జీవనానికి ఆధారంగా నిలిచిన కుంటలు, చెరువులు, వాగులు, వంకలు నేడు క్రమంగా కనుమరుగవుతున్నాయనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది. తరతరాలుగా ప్రజల అవసరాలను తీర్చిన ఈ జలవనరులు కబ్జాల కోరల్లో చిక్కుకుంటే భవిష్యత్ తరాలకు నీటి వనరులు, ప్రకృతి సంపద మాత్రమే కాకుండా ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రభుత్వ ఆస్తులు కూడా దూరమయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతులే కబ్జాదారులైతే చారిత్రక చెరువుల రూపమే మారిపోతుందా?ఎవరో బడాబాబులు భూకబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇతర ప్రాంతాలకు సంబంధించిన వారు తమది కానీ ప్రాంతాలకు వచ్చి కబ్జాలు చేశారంటే పెద్ద ఎత్తున విమర్శలు వస్తాయి. కానీ తమ పొలం పక్కనే



ఉన్న చెరువును తాము కబ్జా చేసుకుంటే ఎవరూ పట్టించుకోరు అన్న ఆలోచనలతో రైతులే ప్రభుత్వ ఆస్తులను దోచేసుకుంటున్నారు.వాటి రూపాలను మారుస్తున్నారు.గ్రామాలు, పట్టణాల పరిధిలో ఉన్న అనేక చెరువులు, కుంటలు, వాగులు, వంకలకు గతంలో స్పష్టమైన హద్దులు, వినియోగ వివరాలు ఉండేవి. పరిధి దాటుతున్న రైతులుకాలక్రమేణా వాటి పరిధిలోకి అక్రమ నిర్మాణాలు, మట్టి నింపడం, హద్దుల మార్పులు, ఆక్రమణలు చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ వ్యవహారం ఎక్కువగా రైతుల ద్వారా కొనసాగుతోంది. రైతులు తమ పొలాల పరిధి దాటి పక్కనే ఉన్న ప్రభుత్వ భూములు లేదా నీటి వనరులకు సంబంధించిన భూములను ఆక్రమించుకొని వాటిని వ్యవసాయ భూములుగా మార్చుకొని తమ భూములు కలుపుకుంటున్నారు.వీళ్లైతే వేరే చోట నుండి మట్టి తీసుకొని వచ్చి కుంట స్థితిని కనిపిస్తున్న దాన్ని ఎవరికి అనుమానం రాకుండా మట్టి నింపి తమ పొలాల్లో కలిపేసుకుంటున్నారు.వర్షం వచ్చినప్పుడు నిండినంత నిండింది ఎండిన దాన్ని సాగు చేసుకుంటాము అనుకొని మెల్లమెల్లగా చెరువులను కుంటలను వాగులను వంకలను గుట్టలను స్వాధీనం చేసుకుంటున్నారు.చెరువులు కుంటల రూపం మారిపోతే తిరిగి యథాస్థితికి తీసుకురాలేముఒకసారి జలవనరు ఆక్రమణకు గురైతే దానిని తిరిగి పూర్వస్థితికి తీసుకురావడం అత్యంత కష్టంగా మారుతుంది. అంతేకాకుండా వర్షపు నీరు వెళ్లే సహజ మార్గాలు మూసుకుపోవడంతో భవిష్యత్‌లో పట్టణాలు, గ్రామాల్లో వరదలు, నీటి నిల్వలు, పర్యావరణ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.కుంట, చెరువు, వాగు, వంక వ్యక్తిగత ఆస్తి కాదు.అవి ప్రజల ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించిన సహజ వనరులు. ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న జలవనరులు, వాటి పరిధిలోని భూములను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది.అందువల్ల ఎవరెంతటి ప్రభావశీలులైనా, రాజకీయంగా ఎంత పలుకుబడి ఉన్నా, ఆర్థికంగా ఎంత బలంగా ఉన్నా ప్రభుత్వ ఆస్తుల విషయంలో చట్టం తన పని తాను చేసుకోపోవాలి అని ప్రజలు కోరుతున్నారుచర్యలు అందరి పైన ఉండాలి...?అయితే కేవలం కబ్జాదారులపై చర్యలు తీసుకోవడం మాత్రమే సరిపోదు.అక్రమ,ఆక్రమణలకు పాల్పడే వారికి ధైర్యం చెప్పేవారు,వెనుక నుంచి సహకరించేవారు, అధికారులను ప్రభావితం చేసేవారు,అక్రమాలకు అండగా నిలిచేవారు,సైతం బాధ్యత వహించాల్సిందే..?ప్రజల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన వారే అక్రమాలకు సహకరిస్తే ప్రభుత్వ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం పోతుంది. కబ్జాదారులు తమ కులం వారిని తమ వర్గం వారని బాగా లంచాలు ఆలోచన చేసి వారితో చేతులు కలపకుండా ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు చిత్తశుద్ధితో తమ బాధ్యతలను నిర్వర్తించాలి.సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ఎటువంటి లంచాలకు మరగకుండా ఇటువంటి కబ్జాలకు పాల్పడే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటే ఇంకోసారి ఎవరు కబ్జాలకు ఆలోచన చేయకుండా భయంతో ఉంటారని ప్రజలు అంటున్నారు

# ఎస్.ఐ.ఆర్. ప్రక్రియలో తదుపరి దశకు సన్నద్ధం కావాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా.. అక్టోబర్ 19న తుది జాబితా**

**నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత ధృవపత్రాలను సమర్పించాలి**

**ఎస్ఐఆర్‌పై కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ మీడియా సమావేశం ఏర్పాటు**

ఖమ్మం, ఆగస్టు -12: లోకల్ గైడ్:స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఖమ్మం జిల్లాలో తొలి దశను విజయవంతంగా పూర్తి చేశామని, ఎస్ఐఆర్ ప్రక్రియలో సహకరించిన ప్రజలు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎస్.ఐ.ఆర్. తదుపరి దశకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై మీడియాతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్, అనామలీస్, ఫారాలు తిరిగి సమర్పించని ఓటర్ల వివరాలు, తదుపరి చేపట్టాల్సిన ప్రక్రియ, క్లెయిమ్స్, అభ్యంతరాలు, అవసరమైన ధృవపత్రాల సమర్పణ, తదితర అంశాలను కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను రెండు పర్యాయాలు పొడిగించిందని తెలిపారు. ప్రస్తుతం



తొలి దశ ప్రక్రియ పూర్తయిందని, తదుపరి దశకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని చెప్పారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరిస్తామని, ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. అక్టోబర్ 19న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు.10 లక్షల 85 వేల 927 ఎన్యూమరేషన్ ఫారాలు డిజిటలైజేషన్ఖమ్మం జిల్లాలో మొత్తం 10,85,927 ఎన్యూమరేషన్ ఫారాలు (87.31 శాతం) మేర డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. సేకరించిన ఫారాల్లో 43,131 మంది మ్యాపింగ్ చేయబడలేదని, వీరికి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. నోటీసులు అందుకున్న వారు ఎన్నికల సంఘం సూచించిన 11 రకాల ధృవపత్రాల్లో నిబంధనలకు అనుగుణంగా తగిన ధృవపత్రాన్ని సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన ధృవపత్రాలు అందుబాటులో లేని వారు దరఖాస్తు చేసుకోవాలని, వారికి అవసరమైన ధృవ పత్రాలను వీలైనంత త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎస్.ఐ.ఆర్. డేటాలో 1,32,736 అనామలీస్ గుర్తింపు జిల్లాలో 1,32,736 అనామలీస్ గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇది మొత్తం ఫారాల్లో 10.67 శాతం అని చెప్పారు. పేర్ల స్పెల్లింగ్‌లో తేడాలు, తల్లిదండ్రులు--పిల్లల మధ్య వయస్సు వ్యత్యాసం 15 సంవత్సరాల కంటే తక్కువగా ఉండటం తదితర కారణాలతో అనామలీస్ గుర్తించినట్లు తెలిపారు. వీటిని కేవలం డేటాలోని లోపాలుగా పరిగణించకుండా, క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి వాస్తవాలను నిర్ధారించిన అనంతరం అవసరమైన సవరణలు చేపడతామని తెలిపారు.1,57,854 మంది ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించలేదుజిల్లాలో 1,57,854 మంది ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి సమర్పించలేదని కలెక్టర్ తెలిపారు. వీరిపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించామని చెప్పారు. క్షేత్రస్థాయి విచారణలో 33,380 మంది మరణించిన ఓటర్లు, 11,004 మంది డబుల్ ఓటర్లు, సుమారు 1,01,000 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన ఓటర్లు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు.మరో సుమారు 11 వేల మంది వివిధ కారణాల వల్ల ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించలేకపోయారని చెప్పారు. క్షేత్ర స్థాయిలో సేకరించిన వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, ముసాయిదా ఓటరు జాబితా రూపకల్పన లో తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు.ఫారం సమర్పించని అర్హులైన ఓటర్లకు మరో అవకాశంఎన్యూమరేషన్ ఫారం సమర్పించని అర్హులైన ఓటర్లకు ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు మరో అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఇతర ప్రాంతంలో తనకు ఓటు హక్కు లేదని ప్రకటిస్తూ అవసరమైన డిక్లరేషన్‌తో పాటు సంబంధిత వివరాలు, ధృవపత్రాలను సమర్పించవచ్చని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని



కోరారు.అదేవిధంగా కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే అర్హులైన పౌరులు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పుట్టిన తేదీకి అనుగుణంగా ఎన్నికల సంఘం సూచించిన ధృవపత్రాలను సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు.నోటీసులు అందుకున్న వారు ఆధారాలను సమర్పించాలిఎన్యూమరేషన్ ఫారంలో ఓటరు గత ఎస్ఐఆర్ ఓటరు జాబితా వివరాలు అందుబాటులో లేకపోవడం లేదా డేటాబేస్‌లో ఉన్న వివరాలతో సరిపోలక పోవడం వంటి సందర్భాల్లో సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ( నోటీసులు జారీ చేస్తారని కలెక్టర్ తెలిపారు.నోటీసులు అందుకున్న ఓటర్లు తమ పుట్టిన తేదీ, పుట్టిన ప్రదేశాన్ని నిర్ధారించే ఆధారాలను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. ఈఆర్ఓ సంబంధిత ఆధారాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.జనన తేదీ ఆధారంగా ధృవపత్రాల సమర్పణభారతదేశంలో 1987జులై 1కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన పత్రాలు నిర్ధారించే ధృవ పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని సమర్పించాల్సి ఉంటుందని, ꠲1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లిదండ్రులలో ఎవరిదైనా ఒకరి ధృవ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని, 2004 డిసెంబర్ 2 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లిదండ్రులిద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం సూచించిన 11 రకాల ధృవ పత్రాలలో నిబంధనలకు అనుగుణంగా ఏదైనా ఒకదాన్ని సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు.క్లెయిమ్స్, అభ్యంతరాలపై విచారణ అనంతరం నిర్ణయంఎన్యూమరేషన్ వివరాలపై వచ్చే క్లెయిమ్స్, అభ్యంతరాలను ఈఆర్‌ఓలు నోటీసులు జారీ చేసి, సంబంధిత ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు.ఈఆర్‌ఓలు తీసుకున్న నిర్ణయంపై నిబంధనల ప్రకారం అక్టోబర్ 15 వరకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రజలు తమకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎస్ఐఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా సహకరించాలిఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో ఎలాంటి అపోహలు లేకుండా వాస్తవ సమాచారాన్ని విస్తృతంగా చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, మరణించిన, శాశ్వతంగా తరలివెళ్లిన, డబుల్ నమోదైన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించేలా ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం పాత్రికేయులు ఎస్ఐఆర్ ప్రక్రియ, ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్, అనామలీస్, ఓటర్ల వివరాల పరిశీలన, ధృవపత్రాల సమర్పణ, క్లెయిమ్స్, అభ్యంతరాలు, తదితర అంశాలపై అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమాధానాలు ఇచ్చారు.ఈ మీడియా సమావేశంలో కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

# ఎల్ నినో ప్రభావంతో పొంచి ఉన్న వర్షాభావ పరిస్థితులు..

----- ఉమ్మడి పాలమూరు రైతులు నష్టపోకుండా ఆరుతడి పంటలు సాగు చేయాలి.

--- అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు..

ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల గురించి అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు చెప్పాలి..

-- పశు సంవర్ధక, క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి..




వనపర్తి **లోకల్ గైడ్** ప్రతినిధి ఆగస్ట్ 12 : ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అర్థం చేసుకొని నష్టపోకుండా ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు ఎంత నీరు వస్తున్నాయని, ఎంత వదులుతున్నామనే విషయాలని ఎప్పటికప్పుడు రైతులకు, ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు. బుధవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన కలెక్టరేట్ లోని సమావేశ





మందిరంలో నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశంలో రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు సాగు నీరు అందించేందుకు గల అవకాశాలపై ఉమ్మడి జిల్లాల శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్లు, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించారు. ఎల్ నినో కారణంగా కరువు పరిస్థితులు, ఉమ్మడి జిల్లా పరిధిలోని జూరాల, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, ఆర్డీఎస్, కే ఎల్ ఐ, బీమా తదితర ప్రాజెక్టుల్లో ప్రస్తుత నీటిమట్టం రాబోయే రోజుల్లో సాగు, తాగు అవసరాలకు సంబంధించి నీటి నిల్వలపై నీటిపారుదల శాఖ, వ్యవసాయ అధికారులతో కలిసి మంత్రులు చర్చించారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో రైతులకు సాగునీటి విడుదలకు సంబంధించిన సాధ్యసాధ్యాల పైన కూడా చర్చించి పలు సూచనలు చేశారు. నీటిపారుదల శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం ఎగువన ఉన్న ప్రాంతాల్లో వర్షాలు కురిసిన నేపథ్యంలో అక్కడి నుంచి వరద రావడం వల్ల ప్రస్తుతానికి మన వద్ద ఉన్న ప్రాజెక్టులు నింపుకోవడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎగువ ప్రాంతాల నుంచి అనగా ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల జరిగితేనే మనం రైతులకు నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని వివరించారు. అక్కడి నుంచి నీటి ప్రవాహం రాకపోతే సాగు కోసం నీరు విడుదల చేయడానికి అవకాశం ఉండదని తెలిపారు. ప్రస్తుతానికి ఆయా ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల ఆపివేయడం జరిగిందని తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎల్ నినో కారణంగా వర్షాలు లేక కరువు పరిస్థితులు ఏర్పడిన విషయం వాస్తవం అని తెలిపారు. అదృష్టవశాత్తు కర్ణాటకలో కురిసిన కొద్దిపాటి వర్షాల వల్ల అక్కడ నుంచి జూరాలకు వరద వచ్చిందని తెలిపారు. కానీ , వర్షాకాలం పంటలు పండాలంటే డిసెంబర్ వరకు నీరు ఉండాలనీ, అప్పటివరకు నీరు ఇవ్వాలంటే వర్షాలు కురవడం తప్పనిసరి అని, వర్షాలు కురువకపోతే ఇబ్బందికరమైన



పరిస్థితులు వస్తాయని ఆయన వివరించారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారు ఆరుతడి పంటలు వేసుకునేలా ప్రోత్సాహం కల్పించాలన్నారు. నీటికి సంబంధించి ప్రస్తుతం ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో వరి పంటకు పోకుండా వారికి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఎగువ ప్రాంతాల నుంచి నీటి ప్రవాహం వచ్చినప్పుడు రైతులకు తగినంత సాగునీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని, ఒకవేళ ఇన్ ఫ్లో తగ్గిపోతే ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో రైతులకు నీళ్లు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా రైతులకు ఆరుతడి పంటలు వేసుకునే విధంగా పూర్తిస్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, అవగాహన కల్పించాలని ఆదేశించారు. జూరాల ప్రాజెక్టు సామర్థ్యం 9టీఎంసీలు కాగా, గతంలో రీజెనరేటెడ్ నీటి సౌకర్యం ఏ విధంగా ఉండేది, ఇప్పుడు ఏ విధంగా ఉందనే విషయాన్ని ఆరా తీసి దానిపై పూర్తి డేటాను వీలైనంత త్వరగా సమర్పించాలని ఆదేశించారు. రైతులకు మినుము, వేరుశనగ, ఆయిల్ పామ్ పంటలపై పూర్తి స్థాయిలో ప్రచారం కల్పించి, అవగాహన కల్పించాలన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు ఎంత నీరు వస్తున్నాయి, ఎంత వదులుతున్నామనే విషయాలని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. అధికారులు జవాబుదారీతనంతో ప్రజలకు అన్ని వివరాలను, వాస్తవాలను తెలియజేయాలని సూచించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొనడం కరువు పరిస్థితులు ఉన్న నేపథ్యంలో రైతులకు మనం ఏమి ఇవ్వగలము అదే చెప్పాలని వివరించారు.



### ----వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ...

మాట్లాడుతూ కే ఎల్ ఐ ద్వారా శ్రీశైలం నీటిని వనపర్తి పరిధిలో రైతులకు సాగునీరు ఇవ్వడానికి ఉన్న సాధ్యాసాధ్యాలపై నీటిపారుదల శాఖ అధికారులతో చర్చించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా నార్లాపూర్, ఏదుల, వట్టెం రిజర్వాయర్లను నింపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు కొంత సహకరించి రైతులకు నీటిని విడుదల చేస్తే ఇప్పటికే వరి వేసుకున్న వాళ్ళు బయటపడేందుకు అవకాశం ఉంటుందని సూచించారు. అదేవిధంగా కొత్తకోట మండల పరిధిలో ఉన్న శంకర సముద్రాన్ని కూడా నింపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.



### ---- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి..

మాట్లాడుతూ జూరాల, నెట్టెంపాడు ప్రాజెక్టుల నుంచి రైతులకు ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో వారానికి మూడు రోజులు నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే కొద్ది రోజులపాటు వానాకాలం సీజన్ పంటల కోసం జూరాల కుడి ప్రధాన కాలువ ద్వారా ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిని పాటించి రైతులకు నీళ్లు ఇవ్వాలని సూచించారు.

### ----- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి...

మాట్లాడుతూ చాలామంది రైతులు ఇప్పటికే బోర్లను ఆధారంగా చేసుకొని వరి పంటకు ముందుకు వెళ్లారని ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీటిని విడుదల చేయడం ద్వారా కనీసం బోర్లు రీఛార్జ్ అవ్వడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఎల్ నినో కమిటీ సిఫారసు చేసిన పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కూరగాయల సాగు ఆరుతడి పంటల సాగు పై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ప్రాజెక్టుల్లో రిపేరుకు గురైన మోటర్లను అధికారులు బాధ్యతగా వాటిని బాగు చేయించే ఏర్పాటు చేయాలని, తద్వారా కోయిల్ సాగర్ కు నీటి విడుదలకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇక కొత్తకోట మండలం కానాయపల్లి ఆర్ అండ్ ఆర్ సమస్యను పరిష్కరిస్తే 12 గ్రామాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు అవకాశం ఉంటుందని దీనిపై కేబినెట్లో చర్చించాలని జిల్లా మంత్రులకు కోరారు.

### ---- అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ..

మాట్లాడుతూ రైతులకు నీటి విడుదలపై స్పష్టమైన సమాచారం తెలియజేయాలని సూచించారు. రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పిస్తూనే, ఒకవేళ ఇప్పటికే వరి పంట ఎవరైనా వేసుకుంటే వారు నష్టపోకుండా ఎంత వీలైతే అంత నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు



### --- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.

మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కాలువల్లోకి ఒకసారి సాగునీటిని విడుదల చేసిన వెంటనే రైతులు వరి నాట్లు వేసే అవకాశం ఉందని, అయితే భవిష్యత్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. నీటి లభ్యతపై వాస్తవ పరిస్థితులను రైతులకు ముందుగానే తెలియజేయాలని, ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల్లో నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకుని పంటల ప్రణాళికను రూపొందించుకునేలా రైతులను చైతన్యపరచాలని తెలిపారు. ముఖ్యంగా అధిక నీటి అవసరం ఉన్న వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త, నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక, గద్వాల జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ హిమంత కేశవ్ పాటిల్, ఉమ్మడి జిల్లా వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖల ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\